ఈనాడు అమరావతి

ఆదివారం 31 డిసెంబరు 2017 | 24 పేజీలు



నిన్న ఫిరంగిపురం నేడు మైలవరం

గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో ఆటో ప్రమాదంలో నలుగురు విద్యార్థినులు మృతిచెందిన సంఘటన మరవకముందే కృష్ణా జిల్లా మైలవరంలో శనివారం అలాంటి రోడ్డు ప్రమాదమే జరిగింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా. మరో 9 మందికి గాయాలయ్యాయి.

వివరాలు.. 4లో

ఈనాడు క్లాసిఫైడ్స్ 14 TO 18 పేజీలలో

బాలిక చనిపోయింది... బతికింది...చనిపోయింది

ఏమిటది..20లో



నాగార్జున విశ్వవిద్యాలయంలో గడచిన నాలుగు రోజులుగా జరిగిన ఐఈఏ సమావేశాలు శనివారంతో ముగిశాయి.

2లో



నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో రైతుల శిక్షణకు ఏర్పాట్లు...

– ప్రధాన సంచికలో

పుస్తక పండగొచ్చింది

ఈనాడు– విజయవాడ



విజయవాడలో ఏటా జనవరి నెలలో రెండు పండగలు ఉంటాయి. ఒకటి సంక్రాంతి అయితే.. అంతకంటే ముందొచ్చే మొదటి పండగ విజయవాడ పుస్తక మహోత్సవం. గత 28 ఏళ్లుగా నిర్విరామంగా ఏర్పాటు చేస్తున్న పుస్తక మహోత్సవంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి ప్రచురణకర్తలు, నిర్వాహకులు పాల్గొంటున్నారు. ఈసారి 29వ విజయవాడ పుస్తక మహోత్సవం(వీబీఎఫ్)లో 300 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఏటా మాదిరిగానే ఈసారి కూడా నగరంలోని స్వరాజ్య మైదానం(పీడబ్ల్యూడీ గ్రౌండ్స్)లో ప్రదర్శన కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 1న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారు. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పుస్తక మహోత్సవంపై సదస్సు జరుగుతుంది. దీనిలో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు. గత ఏడాది 389 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈసారి.. గేటుకు ఎదురుగా ఉన్న ఇరుకైన ప్రాంతంలో స్టాళ్లను ఏర్పాటు చేయకుండా విశాలంగా ఉంచారు. వచ్చే సందర్శకులు సులభంగా అన్ని స్టాళ్లకూ వెళ్లాలనే ఉద్దేశంతో ఈసారి 300 స్టాళ్లకు కుదించారు. ఒకే రకమైన పుస్తకాలను విక్రయించే దుకాణాలను ఈసారి తగ్గించేశారు. పబ్లిషర్స్‌కు ప్రధానంగా **(మిగతా 23లో)**



చర్చలకు వేదికైన ఆడిటోరియం

ఆచార్య నాగార్జున వర్సిటీలో నాలుగురోజుల పాటు జరిగిన భారత ఆర్థిక సంఘ సమావేశాలు ఘనంగా ముగిశాయి. ఇవి వందో సమావేశాలు కావడంతో ప్రత్యేకత సంతరించుకున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్తలు, వివిధ రాష్ట్రాల నుంచి ఆచార్యులు, విద్యార్థులు హాజరయ్యారు. వివిధ అంశాలపై జరిగిన అర్థవంతమైన చర్చల్లో అందరూ పాల్గొని ఆర్థిక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఇందులో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు ఎంతోనేర్చుకున్నామన్న సంతృప్తితో వర్సిటీని వదలి బయలుదేరారు. సమావేశాలకు హాజరైన విద్యార్థులందరూ తమ పరిశోధనా పత్రాలను శనివారం సమర్పించారు. అంతకుముందు మూడురోజులూ దేశ, విదేశాలకు చెందిన ఆర్థిక వేత్తలు వివిధ రంగాల్లో రావాల్సిన మార్పుల గురించి చేసిన ప్రసంగాలకు విద్యార్థులు ముగ్ధులయ్యారు.



జాతి మెచ్చేలా.. ఖ్యాతి నిలిచేలా...

ముగిసిన ఐఈఏ సదస్సు ❖ పలుచర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు

అతిథ్యం అదరహో

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే

ఈ ఏడాది వరసగా మూడు జాతీయ స్థాయి క్రీడలను ఘనంగా నిర్వహించిన ఏఎన్‌యూ.. ఐఈఏ సమావేశాలను సైతం ఘనంగా ముగించింది. ఇందుకు ముందస్తుగా చేసిన కరసత్తు దోహదం చేసింది. ఉపకులపతి ఆచార్య రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులు పెమ్మసాని నరసింహారావు విభాగాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి, వాటి పనితీరుపై రోజు వారీగా సమీక్షలు నిర్వహించారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వమూ ప్రత్యే దృష్టి సారించింది. సమావేశాలను ఘనంగా నిర్వహించేందుకు రూ.5.35 కోట్లను విడుదల చేసింది. భోజనాలు, వసతి, రవాణా, రిజిస్ట్రేషన్ కమిటీలు వాటి వాటి విధులు చక్కగా నిర్వర్తించారు. సమావేశాలను అన్ని విశ్వవిద్యాలయాలు ప్రత్యక్షంగా తిలకించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతినిధుల కోసం ఓ మొబైల్ యాప్‌ను రూపొందించారు. ఆతిథ్యంపై హాజరైన ప్రతినిధులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.



భోజనం చేస్తున్న ప్రతినిధులు

ఆర్థికవేత్తల నోట.. చంద్రబాబు మాట

దూరదృష్టి ఉన్న సీఎంగా కితాబు

ఈనాడు-అమరావతి, డిజిటల్ గుంటూరు

నాలుగు రోజుల నుంచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కేంద్రంగా జరుగుతున్న జాతీయ ఆర్థిక సంఘం(ఐఈఏ) సమావేశాలకు దేశ, విదేశాల నుంచి ఎంతో మంది ఆర్థికవేత్తలు, ఈ రంగం ప్రముఖులు తరలివచ్చారు. బంగ్లాదేశ్‌కు చెందిన నోబెల్‌బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్, ప్రపంచ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కౌశిక్‌బసు, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా, ఆర్బీఐ మాజీ గవర్నర్ డాక్టర్ సి. రంగరాజన్ తదితర ముఖ్యులతో పాటు అనేక మంది ప్రముఖలు తమ ప్రసంగాల్లో ఏపీ అభివృద్ధిని ప్రస్తావిస్తూ ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ కలిగిన నాయకుడిగా కొనియాడటం కనిపించింది. శనివారం ముగింపు సమావేశాల్లో కీలకోపన్యాసం చేసిన ప్రముఖ ఆర్థికవేత్త మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ అభివృద్ధి, ఏపీ విజనరీ సీఎం చంద్రబాబునాయుడు గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. తొలి రోజు సమావేశంలో ప్రపంచ బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు కౌశిక్ బసు సైతం తన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, దేశ, రాష్ట్ర ఆర్థిక విధానాలపై తరచుగా నాతో చర్చిస్తూ



సమావేశాలకు హాజరైన ప్రతినిధులు

ఉండేవారని అనుభవాలను వివరించారు. నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ సైతం ఏపీ ముఖ్యమంత్రికి ఆర్థిక వ్యవస్థపై మంచి పట్టు ఉందని ప్రస్తావించారు. ఆర్బీఐ మాజీ గవర్నర్ డాక్టర్ సి.రంగరాజన్ కూడా చంద్రబాబు దార్శనికతపై మాట్లాడారు. ఐఈఏ ఛైర్మన్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ సుఖదేవ్ థొరాట్ సైతం డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు, వారికి బ్యాంకుల ద్వారా రుణాల పంపిణీ, గ్రామీణాభివృద్ధి వంటి కార్యక్రమాలను దేశంలోనే తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చిన దార్శనిక సీఎం చంద్రబాబు అంటూ ఏకంగా విలేకరుల సమావేశంలోనే అన్నారు.



జ్ఞాపకం.. పదిలం: మహిళా ప్రతినిధుల సెల్ఫీ



మాంటెక్ సింగ్ అహ్లూవాలియాతో సెల్ఫీ దిగడానికి వచ్చిన చిన్నారి

అహ్లూవాలియా మెచ్చిన విజయవాడ

దిల్లీ కన్నా బాగుందంటూ కితాబు

ఈనాడు-గుంటూరు : ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మాంటెక్ సింగ్ అహ్లూవాలియాను విజయవాడ ఆకర్షించింది. దేశ రాజధాని దిల్లీ కన్నా విజయవాడ బాగుందని కితాబునిచ్చారు. రహదారుల్లో ఎక్కడా చెత్తాచెదారం కనిపించలేదని అభినందించారు. మంచి ఆహ్లాద వాతావరణం ఉందని వ్యాఖ్యానించారు. నాలుగు రోజుల పాటు జరుగుతున్న ఐఈఏ సమావేశాల్లో పాల్గొనేందుకు అహ్లూవాలియా శుక్రవారం విజయవాడ వచ్చిన ఆయన శనివారం కూడా నగరంలోనే ఉండి సమావేశాలకు హాజరయ్యారు.

ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

భారత ఆర్థిక సంఘ సమావేశాలు చాలా చక్కగా నిర్వహించారు. మా పరిశోధనా పత్రాలకు ఇవి ఎంతగానో ఉపకరిస్తాయి. దేశ, విదేశాల్లోని పలువురు ప్రముఖ ఆర్థిక వేత్తలను కలుసుకోగలిగాం. వారి అనుభవాలను జోడించి ఆర్థిక వ్యవస్థలో రావాల్సిన మార్పుల గురించి విశ్లేషణాత్మక ప్రసంగాలను ఇచ్చారు. ఆర్థిక వేత్తలు మహ్మద్ యూనస్, కౌసిక్ బసు గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థ, వ్యవసాయరంగం, ద్రవ్య విధానం, ద్రవ్యోల్బణం తదితర ఆర్థిక అంశాలను చాలా లోతుగా పరిశోధించి మాతో పంచుకున్నారు. ఈ సమావేశాలకు రావడం మాకు చాలా ఆనందంగా ఉంది. తప్పనిసరిగా భవిష్యత్తులో జరిగే సమావేశాలకూ హాజరవ్వాలనుకుంటున్నాం.

– మీరాజలం, వసీం అక్రం, సాజెద్ హుస్సేన్, మిర్‌హసన్, ఉత్తరప్రదేశ్



దిశానిర్దేశం చేశాయి

భారత ఆర్థిక సంఘ సమావేశాల్లో చర్చించిన, ప్రదర్శించిన పలు అంశాలు దేశ ఆర్థిక ప్రగతికి దిశానిర్దేశనం చేసేందుకు ఉపకరిస్తాయి. జీఎస్టీ, నోట్ల రద్దు, బినామీ, తదితర విప్లవాత్మకమైన నిర్ణయాల వల్ల భారత ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకున్న మార్పులు, లోపాలను చాలా చక్కగా విశదీకరించారు. ద్రవ్య విధానం, ద్రవ్యోల్బణం తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలు, బ్యాంకింగ్ వ్యవస్థపై ఆర్థిక వేత్తలు స్పష్టంగా వివరించారు.

– నితీశ్, అజిత్ కుమార్

ఉపయుక్తంగా ఉన్నాయి



సమావేశాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. భారతదేశంలో 'వాతావరణ మార్పుల్లో వ్యవసాయం' అనే పత్రాన్ని సమర్పించేందుకు ఇక్కడికి వచ్చాను. ప్రధానంగా వ్యవసాయ రంగంలో రావాల్సిన ప్రధాన మార్పులను వివరించిన ఆర్థిక వేత్త రంగరాజన్ ప్రసంగం నన్నెంతగానో ఆకట్టుకుంది. ఆయన వివరించిన పలు అంశాలను నా పరిశోధనలకు ఎంతగానో ఉపకరిస్తాయి. షేర్ మార్కెట్లు, నిరుద్యోగం, తయారీ రంగం, ఇలా వివిధ అంశాల్లో ఆర్థిక వేత్తలు చేసిన ప్రసంగాలు, చేసిన పరిశోధనలు భారత ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వర్సిటీలో నాలుగు రోజులు ఇచ్చిన ఆతిథ్యం నచ్చింది.

– సంజయ్ కాశీనాథ్, మహారాష్ట్ర

రెండోసారి వచ్చాను



ఇంతకు ముందు భారత ఆర్థిక సంఘ సమావేశాల్లో పాల్గొన్నాను. ఇక్కడ వివిధ దేశాలకు చెందిన ఆర్థిక వేత్తలు చెప్పే విషయాలు ఆర్థిక రంగంలో పరిశోధన చేసేవారికి ఎంతగానో ఉపకరిస్తాయి. అధ్యాపకురాలిగా పనిచేస్తున్న నాకు ఈ సమావేశాల్లో పాల్గొనడం ద్వారా తెలుసుకున్న విషయాలను నా విద్యార్థులకు బోధిస్తున్నాను. ప్రస్తుతం జీఎస్టీ, పెద్దనోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థపై, వృద్ధిరేటు సాధించడంలో ఏ విధమైన ప్రభావం చూపిందో ఆర్థిక వేత్తలు చాలా చక్కగా వివరించారు. పుస్తకాలను చదవడం కంటే అధ్యాపకులతో పాటు, విద్యార్థులకు కూడా ఇలాంటి సమావేశాలకు హాజరైతేనే ఆర్థికరంగంలోని మార్పులు తెలుసుకోగల్గుతారు.

– జ్యోతి కుమారి, బీహార్

స్వరరాగ ప్రవాహం

రేపటి నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశ సంగీత చరిత్రలో నవీన శకానికి నాంది పలికిన వాగ్గేయకారుడు త్యాగరాజు ఆరాధనోత్సవాలను నగరానికి చెందిన 'సంగీత సన్మండలి' రెండు దశాబ్దాలకు పైగా నిర్వహిస్తోంది. సోమవారం నుంచి దుర్గాపురంలోని ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాలలోని గోకరాజు లైలాగంగరాజు కళావేదికపై త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రారంభంకానున్నాయి.




ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న కళాకారులు (పాతచిత్రాలు)

నగరంలోని ఇతర కళాకారులు, పెద్దల సహకారంతో 'సంగీత సన్మండలి' స్థాపించి సంగీత దిగ్గజాలు పెమ్మరాజు సూర్యారావు, కె.వి.రెడ్డి అధ్యక్ష, కార్యదర్శులుగా ఈ సంస్థ 1995 నుంచి విజయవాడలో ఆరాధనోత్సవాలు నిర్వహించటం ప్రారంభించింది. స్థానిక కళాకారులతో పాటు అమెరికా, మలేషియా దేశంలో నివసించే కళాకారులు సహా హైదరాబాదు, రాజమండ్రి, విశాఖపట్నం, దిల్లీ, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి కళాకారులు ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా హాజరవుతుంటారు. ఈ ఏడాది కూడా అమెరికాలో నివసించే వడ్లమాని రామమోహన్, మధుసూదన్, ఆస్ట్రేలియాకు చెందిన శక్తి రవి తరుణ్, రవి బాలాజీ తదితరులు ఆరాధనోత్సవాలకు హాజరవుతున్నారు. ఆరాధనోత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులను ఉరేగిస్తూ, కళాకారులు ఉంఛవృత్తి, సంకీర్తనాగానం నిర్వహిస్తారు. ఈ ఏడాది జనవరి 6న నగరసంకీర్తన, ఊరేగింపు నిర్వహించనున్నారు.

ఆకట్టుకోనున్న పంచరత్నకృతుల గోష్ఠిగానం : ఆరాధనోత్సవాల్లో త్యాగరాజ పంచరత్నకృతుల గోష్ఠీగానం అందర్నీ ఆకట్టుకోనుంది. వందల సంఖ్యలో కళాకారులు ఒకే వేదిక నుంచి ఒకేసారి త్యాగరాజ పంచరత్నకృతులు గానం చేస్తారు. అత్యంత మనోహరంగా ఉండే ఈ కార్యక్రమాన్ని ఏటా ఆకాశవాణి విజయవాడ, హైదరాబాదు, కడప, విశాఖపట్నం కేంద్రాలు ప్రత్యక్షప్రసారం చేస్తాయి. ఈ ఏడాది జనవరి 7 తేదీ ఉదయం గం.8లకు గోష్ఠీగానం ప్రారంభమవుతుంది.

ఈ ఏడాది కార్యక్రమాలు : సోమవారం సాయంత్రం గం. 5.30లకు ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాలలోని గోకరాజు లైలాగంగరాజు కళావేదికపై టి.ప్రకాష్, టి.బాలమురళీకృష్ణ చేసే నాదస్వర కచేరీతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గుంటూరుకు చెందిన త్యాగరాజ సంఘం కార్యదర్శి, త్యాగరాజ సాహిత్య పరిశోధకులు నేతి విశ్వేశ్వరరావు ప్రత్యేక అతిథిగా హాజరవుతున్నారు. సాహితీవేత్త ధూళిపాళ రామకృష్ణ ప్రధానోపన్యాసం చేస్తారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో కచేరీలు జరుగుతాయి. ఏడో తేదీ రాత్రి గం.9లకు జరిగే ఆంజనేయ ఉత్సవంతో ఆరాధనోత్సవాలు ముగుస్తాయి.



ఆరాధనోత్సవాల కరదీపికను విడుదల చేస్తున్న జైదుర్గాభవానీ డోలు, బ్యాండ్ కళాకారుల సంఘం నాయకులు

1న నాదస్వర కళాకారుల ఊరేగింపు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: శ్రీసద్గురు త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాల్లో భాగంగా జనవరి 1న వందలాది మంది నాద స్వర, డోలు, బ్యాండ్ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు రాళ్లపాటి సీతారాములు తెలిపారు. చిట్టినగర్‌లోని శ్రీనగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవార్ల కళ్యాణ మండపంలో జై దుర్గాభవానీ నాద స్వర, డోలు, బ్యాండు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీసద్గురు త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలకు సంబంధించిన కరదీపికను శనివారం సంఘ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ జనవరి 1వ తేదీ సాయంత్రం 4 గంటలకు చిట్టినగర్ అమ్మవారి ఆలయం నుంచి త్యాగరాజస్వామి చిత్రపటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాదస్వర, డోలు, బ్యాండు కళాకారుల ప్రదర్శన ప్రారంభమవుతుందని అన్నారు. సాయంత్రం కళాకారుడు నర్సీపురం రామజోగులు ఆధ్వర్యంలో నాదస్వర కచేరీ ఉంటుందని చెప్పారు. రాత్రి 10 గంటలకు శ్రీకంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంసులు డాక్టర్ వి. సత్యనారాయణ నాదస్వర కచేరీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కూర్మపు రుక్మాంగధరరావు, కొండేటి రాంబాబు, తోటపల్లి బాలాజీ, ఎ. శ్రీనివాస్, యు. అచ్యుతరావు పాల్గొన్నారు.

నియోజకవర్గాల పునర్విభజనపై సానుకూలత: కళా వెంకట్రావు

ఈనాడు, అమరావతి: నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం నుంచి సానుకూల సంకేతాలు అందుతున్నాయని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి కళా వెంకట్రావు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో శనివారం శ్రీకాకుళం, కడప జిల్లాకు చెందిన నేతలు పలువురు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కళా వెంకట్రావు మాట్లాడుతూ "నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందా? లేదా? అన్న దానిపై కొందరికి అనుమానాలు ఉన్నాయి. కానీ..నూటికి నూరు శాతం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనివల్ల 50 నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉంది. పార్టీలోకి వచ్చే వారిని కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని" పేర్కొన్నారు. సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, ఇతరులు పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి వైకాపా నేత నరేంద్రయాదవ్, 2014 పలాస కాంగ్రెస్ అభ్యర్థి, మత్స్యకార నేత వంకా నాగేశ్వరరావు, కడప జిల్లా నేతలు తెదేపాలో చేరిన వారిలో ఉన్నారు.

జనవరి 6న మాచర్లలో మాదిగల సంకల్ప రాష్ట్ర సదస్సు

గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జనవరి 6న గుంటూరు జిల్లా మాచర్లలో మాదిగల సంకల్ప రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ఒక హోటల్‌లో కార్యక్రమ గోడపత్రికను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వర్గీకరణపై ఇక తాత్సారం చేయకుండా తాడోపేడో తేల్చుకునేందుకు మాదిగలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు, బోయలు, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ శాసనసభలో తీర్మానించిన ప్రభుత్వం మాదిగల పట్ల వివక్ష చూపడం అన్యాయమన్నారు. ఇతరులకు ఇస్తున్న మాదిరిగా మాదిగలకు కూడా రెండు వేల పింఛను, నిరుపేద దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని కోరారు. తెలంగాణలో వర్గీకరణ విషయంలో స్పష్టత ఉందని ఏపీలోనూ తమ వైఖరిని తెలియజేయాలన్నారు. ఆంధ్ర, తెలంగాణ ఎమ్మార్పీఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 7న నాగార్జునసాగర్‌లో సామాజిక, రాజకీయ శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 23న అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు, జిల్లా అధ్యక్షుడు నల్లూరి శేఖర్‌బాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీరాం దేవమణి, విక్టోరియా, పేటేటి రాజా, ఆండ్రియన్, ప్రవీణ్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికను విడుదల చేస్తున్న ఎంఎస్‌రాజు, సువర్ణరాజు తదితరులు

పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలవాలి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: పదో తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పదోతరగతి ఫలితాలపై జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైతన్యవంతమైన, ఎంతో మంది విద్యావేత్తలకు జన్మనిచ్చిన జిల్లాలో గతేడాది ఫలితాల్లో 9వ స్థానం రావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విద్యాసంవత్సరంలో ఎ గ్రేడ్ లో ఉన్నవారికి 10కి10, బీ గ్రేడ్‌లో ఉన్న వారికి అత్యధిక మార్కులు, సీ గ్రేడ్‌లో ఉన్నవారందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. తల్లిదండ్రులతో కూడా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. గతేడాది నూరుశాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎంవీ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ తరగతులు నిర్వహించాలని కోరారు. తనిఖీలకు వెళ్లిన డీవైఈవోలు కూడా ఆయా పాఠ్యాంశాల పై విద్యార్థులను ప్రశ్నించినప్పుడు ఎంత మంది సమాధానం చెబుతున్నారు.. చెప్పలేని వారు ఎంత మంది ఉన్నారని నమోదు చేసుకోవాలన్నారు. ఉపవిద్యాశాఖాధికారులు కొండా రవికుమార్(విజయవాడ), కమలకుమారి(గుడివాడ), నాగిరెడ్డి(మచిలీపట్నం), దుర్గాప్రసాద్(వీఎంసీ), ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.




ప్రసంగిస్తున్న జడ్పీఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, హాజరైన ప్రధానోపాధ్యాయులు

మృత్యువులోనూ వీడని రక్తసంబంధం

■ ఆటోని ఢీకొట్టిన కారు ■ నలుగురు దుర్మరణం ■ పలువురికి గాయాలు

మైలవరం, న్యూస్‌టుడే

ఆ ఇల్లాలికి మార్కెట్‌కు వెళ్లాలన్నా భర్త తోడు కావాలి.. ఏదైనా కొనాలన్నా భర్త పక్కనే ఉండాలి. విధి ముందు గానే ప్రమాదాన్ని పసిగట్టిందేమో కానీ.. చర్చిలో ప్రార్థ నకు భర్త ముందుగానే బయలుదేరి వెళ్లగా, భార్య బంధు వులతో కలిసి వెనుక ఆటోలో బయలుదేరింది. ఆటోలో ఎక్కి వస్తున్నానని భర్తకు ఫోన్ చేసి కూడా చెప్పింది. నిమిషాల వ్యవధిలోనే మృత్యువు ఆమెను వెంటాడింది. అందరూ కలిసి ప్రార్థన చేయడానికి సిద్ధమవుతున్న భర్తకు, భార్యతో పాటు రక్తసంబంధీకులు మరణించారన్న వార్త పిడుగుపాటులా మారింది. హుటాహుటిన మైల వరం ప్రభుత్వాస్పత్రికి చేరుకున్న ఆయన మృతదేహాలను చూస్తూ విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టిం చింది. అతణ్ని నిలువరించడం ఎవరి తరం కాలేదు. 'తోడు లేకుండా ఎక్కడికీ వెళ్లని దానివి, ఎలా వెళ్లిపోయా వంటూ..' రోదిస్తున్న అతడిని చూసి అక్కడున్న వారంతా కన్నీటి పర్యంతమయ్యారు. శనివారం మధ్యాహ్నం మైల వరం విద్యుత్తు ఉపకేంద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో భార్యను కోల్పోయిన భర్త సగ్గురి రాజు రోదనలు మిన్నంటాయి.



కారులో ప్రయాణించిన వారి నుంచి వివరాలు సేకరిస్తున్న నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ, ఎస్సై



క్షతగాత్రులను అంబులెన్స్‌కు ఎక్కిస్తున్న పోలీసులు, సిబ్బంది

బస్ కండక్టర్‌గా పనిచేస్తూ...

మండలంలోని పుల్లూరుకు చెందిన రాజు దాదాపు 20 ఏళ్లుగా ఆర్టీసీలో బస్ కండక్టర్‌గా పని చేస్తున్నారు. భార్య లత, ఇద్దరు పిల్లలతో కలిసి మైలవరంలో స్థిరపడి సొంత ఇల్లు నిర్మించుకున్నారు. ప్రతి వారం తమ స్వగ్రామమైన పుల్లూరులో నిర్మించిన సెవెంత్‌డే చర్చిలో కుటుంబ సభ్యు లంతా కలిసి ప్రార్థనలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇటీవల క్రిస్మస్ వేడుకలను కూడా అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం కూడా పెద్ద ఎత్తున ప్రార్థనలు చేయడానికి ఏర్పాట్లు చేసుకు న్నారు. రాజు కుటుంబంతో పాటు, అతని వద్దే ఉండే మతి స్థిమితం సరిగా లేని భార్య సోదరి నాగమణి, పిన్ని మందా రూతమ్మ, పిన్ని కూతురు మేరీ, ఇతర బంధువు లంతా కలిసి రాజు బావ మరిది నాగేశ్వరరావు ఆటోలో పుల్లూరు బయలుదేరారు. అంతా కలిసి సరదాగా మాట్లా డుకుంటూ వెళ్తున్న సమయంలో విద్యుత్ ఉపకేంద్రం వద్ద వంకరలు తిరుగుతూ వేగంగా వస్తున్న కారు కనిపిం చింది. ప్రమాదాన్ని శంకించిన నాగేశ్వరరావు అప్రమత్త మయ్యే లోగా కారు వచ్చి ఆటోను గట్టిగా ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జయ్యింది. లత, నాగమణి, మేరీ అక్కడి క్కడే మరణించారు. నాగేశ్వరరావును చికిత్స నిమిత్తం విజయవాడ తీసుకెళ్లగా.. అక్కడ మృతి చెందాడు. మృత దేహాలను మైలవరం ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతంలో విషాదం అలముకుంది. రాజు బావ మరిది నాగేశ్వరరావు తనకున్న కొద్దిపాటి వ్యవసాయం చేసుకుంటూనే ఆటో నడిపి జీవనం సాగిస్తున్నారు. తన సోదరి కుటుంబాన్ని మైలవరం నుంచి పుల్లూరు ప్రార్థనలకు తరచూ తీసుకె ళ్తుంటారు. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మరో సోదరి నాగమణి మానసికంగా వికలాంగురాలు కావడంతో ఆమె కూడా అతనితోనే మైలవరంలో ఉంటోంది. ప్రమా దంలో మరణించిన మందా మేరీ (17) మైలవరంలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఆమె రాజుకు పిన్ని కూతురు కాగా, తల్లి రూతమ్మతో కలిసి ప్రార్థనకు బయలుదేరి మృత్యువాత పడింది. రూతమ్మ తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం విజయవా డలో చికిత్స పొందుతోంది. కుమార్తె మరణించిన సంగతి ఆమెకు తెలియనీయలేదు. అందరూ రక్తసంబంధీకులు కావడం విశేషం. ప్రమాద విషయం తెలుసుకుని పుల్లూరు, మైలవరం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. ఆయా గ్రామాల్లో విషాదం నెలకొంది. పుల్లూరుకు చెందిన ఏఎంసీ మాజీ ఛైర్మన్ వజ్రాల కుమా ర్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు రాము, పుల్లూరు సర్పంచి రాములు, సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి తదిత రులు క్షతగాత్రులను, బాధితులను పరామర్శించారు.



గాయపడిన సతీష్, రాహుల్, రూతమ్మ, యశస్విని



గుండెలవిసేలా విలపిస్తున్న లత భర్త రాజు, బంధువులు

డీఎస్పీ ఆరా..

నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు వచ్చి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కారులో ప్రయాణించి గాయపడిన వారిని వివరాలు అడిగారు. తామంతా తమ బంధువును బెంగళూరు బస్సు ఎక్కించడానికి ఖమ్మం జిల్లా పాల్వంచ నుంచి విజయవాడ కారులో బయలుదేరి నట్లు తెలిపారు. కుక్క అడ్డు రావడంతో తప్పించే ప్రయ త్నంలో ప్రమాదం జరిగిందని వారు పోలీసులకు వివరిం చారు. కారులో ఏడుగురు ప్రయాణిస్తుండగా... వారిలో ముగ్గురికి గాయాలయ్యాయి. వారికి మైలవరంలో ప్రాథ మిక చికిత్స చేసి విజయవాడ తరలించారు.

పోలీసులు సాయం

క్షతగాత్రులను మైలవరం ఆస్పత్రి నుంచి విజయవాడకు తరలించే క్రమంలో ఆస్పత్రి సిబ్బందికి సీఐ రామ చంద్రరావు, ఎస్సై రామకృష్ణ, పోలీసు సిబ్బంది సహకరించారు. పలువురు క్షతగాత్రులను స్ట్రెచర్, చేతులపై తీసు కుని అంబులెన్స్‌లో ఎక్కించారు. సంఘ టనా స్థలం నుంచి మృతదేహాలు, క్షత గాత్రులను తరలించడానికి ఆటో డ్రైవర్లు సహకరించారు.

పబ్‌లు, రెస్టారెంట్లలో అగ్నిమాపక శాఖ అధికారుల తనిఖీలు

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే: ముంబయిలోని ఓ పబ్‌లో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రంలోని పబ్‌లు, రెస్టారెంట్, బార్లలో అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనల ప్రకారం లేని వారిపై చర్యలు తీసుకుంటున్నామని రీజనల్ అగ్నిమాపక అధికారి జి.శ్రీనివాసులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో అగ్ని నిరోధక చర్యలపై పరిశీలించేందుకు అధికారులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ బెంజిసర్కిల్ సమీపంలోని ట్రెండ్‌సెట్ మాల్‌లో ఉన్న పబ్‌ను జి.శ్రీనివాసులు, జిల్లా అగ్నిమాపక అధికారి డి. నిరంజన్‌రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి టి.శ్రీని వాస్, ఆటోనగర్ అగ్నిమాపక కేంద్రం అధికారి కె.శ్రీనివా సరావు శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. పంపులు అపరిశుభ్రంగా ఉన్నాయని, వాటిని శుభ్రం చేయించాలని, డిటెక్టర్లు బాగా ఎత్తులో ఉన్నాయని, వాటిని కిందకు దించాలని పబ్ నిర్వాహకులకు సూచించారు. తనిఖీల అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ విజయవాడలో రెండు పబ్‌లు, 24 రెస్టా రెంట్ కమ్ బారుల్లో డిసెంబర్ 31న నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నా యని, ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యే అవ కాశం ఉన్నందున.. అక్కడ అగ్నినిరోధక ఏర్పాట్లపై తొమ్మిది బృందాలతో తనిఖీలు చేయిస్తున్నామన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి వారికి సూచనలు చేస్తున్నామని, భద్రతా ప్రమాణాలు పాటించని పక్షంలో పబ్‌లను నడపకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెట్లు, బయటకు వెళ్లే మార్గాల్లో అడ్డుగా ఉన్న వస్తువులన్నింటినీ తొలగించాలని, ప్రాంగణంలో పొగ బయటకు వెళ్లే విధంగా ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, తెరిచి ఉండే కిటి కీలు ఉండాలని పేర్కొన్నారు. 18 ఏళ్ల లోపు వారికి పబ్ ల్లోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. నిర్వాహకులు అన ధికారికంగా మండే పదార్థాలను వేడుకలు జరుగుతున్న ప్రదేశంలో ఉంచవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థి తుల్లో, అగ్నిప్రమాదం సంభవించినప్పుడు 0866-2578877 నెంబరుకు ఫోన్ చేయాలని కోరారు.



తనిఖీలు చేస్తున్న అధికారులు

బ్రాయిలర్ ధరలు (కిలో జీ రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 91 రిటైల్ ధర - 106, చికెన్ విత్ స్కిన్ - 148, చికెన్ స్కిన్‌లెస్ - 175 అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.56 పైసలు. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

కాల్స్ మళ్లిస్తున్న ముఠా అరెస్టు

భారీగా సిమ్‌లు, సాంకేతిక పరికరాల స్వాధీనం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: విదే శాల నుంచి వస్తున్న ఫోన్ కాల్స్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విని యోగించి కాల్‌రూటింగ్ ద్వారా లోకల్ కాల్స్‌గా మార్చి ప్రభుత్వ ఆదా యానికి గండి కొడు తున్న తొమ్మిది మంది సభ్యుల ముఠాను విజ యవాడ పోలీసులు శని వారం అరెస్టు చేశారు. వీరు తమ వద్ద ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో కాల్స్ ఎక్కడ నుంచి వస్తున్నాయో తెలియ కుండా చేయటమే కాకుండా ఒకే ఐడీతో పలు సిమ్‌లను సంస్థల పేరిట తీసుకుని ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. వీరిని అరెస్టు చేసి 3 ల్యాప్‌టాప్‌లు, 10 రూటర్లు, 2 మాని టర్లు, 6 సిమ్‌రూటర్లు, 3 బ్యాటరీలు, 9 సీపీయూలు, హార్డ్ డిస్క్‌లు, వెలిముద్రల యంత్రాలు, 25 ఫోన్లు, 615 సిమ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ కాంతిరాణాటాటా వెల్లడించారు. శనివారం సాయంత్రం విజయవాడ సూర్యారావుపేటలోని డీసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నింది తుల వివరాలను ఆయన వెల్లడించారు. విజయవాడ వెల్లంకి రామమోహనరావు వీధికి చెందిన ముసునూరి హరికృష్ణ (43) కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈయన నగరంలోని రామవరప్పాడుకు చెందిన చెరుకూరి శ్రీకర్ (36), గుంటూరు జిల్లా ఉండవల్లికి చెందిన కంచర్ల చిరంజీవి (37)తో కలిసి వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్ ద్వారా అంతర్జాతీయ కాల్స్‌ను మళ్లించేవారు. ఇందుకోసం రూటర్లు, సిమ్ రూటర్లు వినియోగించేవారు. వీరు విదేశాలకు చెందిన యాక్సెస్ టెల్, నెట్ 2 ఫోన్ కంపెనీల నుంచి ఆన్‌లైన్‌లో వస్తున్న కాల్స్‌ను సిమ్‌రూటర్ల ద్వారా లోకల్ కాల్స్‌గా మార్చే వారు. జమ్ము కాశ్మీర్‌లోని ఒక సైనిక అధికారి తనకు వచ్చిన కాల్‌పై అనుమానం రావటంతో ఆరా తీశారు. ఆ కాల్ విజయవాడ నుంచి వస్తున్నట్లు గుర్తించి ఫిర్యాదు చేయటంతో మొత్తం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. వీరి వద్ద చిన్న సైజు టెలిఫోన్ ఎక్స్ఛేంజిని తలపించేలా ఉన్న ఉపకరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిని విచారించగా వీరికి సిమ్‌కార్డులు విక్రయించిన పసుమర్తి శ్రీను (29), తుపాకుల నాగరాజు (27), అడ్డా శివరామకృష్ణ(24), కత్రావత్ లవనాయక్ (19), ఉయ్యూల అనిల్‌కుమార్ (20), గిన్ని సాయికుమార్ (19)లను అరెస్టు చేశారు. వీరు రోజుకు 7వేల నిమిషాల కాల్స్‌ను మళ్లించేవారని తద్వారా నెలకు రూ.2.1లక్షలు సంపా దించేవారని తెలిపారు. ఈ కాల్స్ ఎవరు చేస్తున్నారో గుర్తిం చటం కూడా కష్టమని డీసీపీ కాంతిరాణాటాటా వెల్లడించారు. వీరిపై ఐపీసీ 420, 468, 471, 120(బి), సెక్షన్ 20, 25 ఇండి యన్ టెలిగ్రాఫిక్ యాక్ట్, సెక్షన్ 3, 6 ఇండియన్ వైర్‌లెస్‌యాక్ట్, 66డి ఐటీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశారు. ఈ సమా వేశంలో ఏసీపీ శ్రీనివాస్, సూర్యారావుపేట సీఐ వినయ్‌మో హన్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ కాంతిరాణాటాటా చిత్రంలో ఏసీపీ శ్రీనివాస్, సీఐ వినయ్‌మోహన్



స్వాతంత్య్ర సమరయోధుడు ఉడుముల రామారావు కన్నుమూత

నెహ్రూనగర్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: దేశంపై అభిమానం, భక్తితో జాతీయ పతాకాన్ని ఎక్కడకు వెళ్లినా తన వెంట పెట్టుకుని తిరుగుతూ, అందరికీ స్ఫూర్తిగా నిలిచిన విజయవాడకు చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు ఉడుముల రామారావు (99) శనివారం కన్నుమూశారు. రెండు నెలలుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. 18వ డివిజన్ నెహ్రూనగర్‌లోని ఆయన పెద్ద కుమారుడు ఉడుముల బుజ్జి నివాసంలో రామారావు భౌతికకాయాన్ని ఉంచారు. ఆదివారం ఉదయం 12 గంటలకు సున్నపుబట్టీల సెంటర్‌లోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో రామారావు పాల్గొన్నారు. పేదలకు ఇళ్ల పట్టాల సాధన కోసం పోరాటాలు చేశారు.

పలు సంఘాల కాలమానినిల ఆవిష్కరణ

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం, కొల్లు రవీంద్ర యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిలను రాష్ట్ర క్రీడలు, న్యాయ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం బృందావన కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. తాడేపల్లి తెదేపా నాయకులు సైకం సురేష్, మురళీధర్, బాలాజీ, భరత్, అగ్నికులక్షత్రియ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొనమాల మల్లేశ్వరరావు, కార్యదర్శి సైకం రత్నప్రసాద్, సంయుక్త కార్యదర్శి నాగిడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ సైకం సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, మల్లేశ్వరరావు, రత్నప్రసాద్

వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘం ..

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: జిల్లా వాణిజ్య పన్నులశాఖ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గుణదలలోని జాయింట్ కమిషనర్ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు జయపాల్, కార్యదర్శి డి.రవీంద్రబాబు, ఉపాధ్యక్షులు బి.బుచ్చిబాబు, టి.వి.రామారావు, ఎల్వీ రమణ, మోహన్‌దాస్, జయ రాజేశ్వరరావు, సుశీల.టి., ఎ.రవి, ఒ.ఎస్.రాజేష్, సభ్యులు పాల్గొన్నారు.

టీఎన్ఎస్వీ ఆధ్వర్యంలో..

కృష్ణలంక, న్యూస్‌టుడే: జిల్లా తెలుగు సాంకేతిక నిపుణుల విభాగం(టీఎస్ఎన్వీ) అధ్యక్షుడు కొంగర శ్రీకాంత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జలవనరుల శాఖ కార్యాలయం, జిల్లా తెదేపా కార్యాలయాల్లో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, జిల్లా తెదేపా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి గన్నే ప్రసాద్, కోట వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలకు ఉపకారవేతనాలు, ఉచిత శిక్షణ

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: పదోతరగతి ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ(హైదరాబాద్), ముస్లిం అభివృద్ధి కమిటీ సహకారంతో ఐఐటీ, నీట్‌కు ఉచిత శిక్షణ, ఉపకార వేతనాలకు జనవరి 14న లబ్బీపేటలోని దర్స్‌ఫా ఇస్లామీ హైస్కూలులో అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు ఎండీఎస్ అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తులు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శనివారం పరీక్షకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. అబ్దుల్ రహీం, మన్సూర్ అహ్మద్, ముఖ్తార్ ఆలీ, షరీఫ్, వలీ, సుభాని, మన్ను తదితరులు పాల్గొన్నారు.

సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నిషేధాజ్ఞలు

సూర్యారావుపేట (విజయవాడ): శాంతిభద్రతలకు విఘాతం లేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ అతిథి గృహం రోడ్డు, రైతుబజారురోడ్డు, గోపాలరెడ్డిరోడ్డు, నక్కల రోడ్డు, డోర్నకల్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ డి.గౌతంసవాంగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1 నుంచి డిసెంబరు 14 వరకు మొత్తం 45 రోజుల పాటు ఈ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్న సమయంలో పైన తెలిపిన ప్రదేశాలకు 250 మీటర్ల పరిధిలో అయిదుగురు అంతకు మించి జనం గుమికూడరాదని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

Best Dine In Vijayawada

ADVT. SPL. FEATURE

కొత్త ఏడాదికి నోరూరించే రుచులు..

రెస్టారెంట్లలో ప్రత్యేక రాయితీలు

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని, నగరంలోని రెస్టారెంట్లన్నీ కొత్త శోభను సంతరించుకుంటున్నాయి. విద్యుత్తు దీప కాంతులతో, వివిధ రకాల అలంకరణలతో ముస్తాబయ్యాయి. నోరూరించే విభిన్న రకాల వంటకాలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్నాయి. ప్రజలకు, భోజన ప్రియులకు కమ్మనైన విందును ఆరగిస్తూ.. వేడుకలు జరుపుకునేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. వినోద కార్యక్రమాలతో పాటు పసందైన వంటకాలను సిద్ధం చేస్తున్నారు. శాఖాహారం.. మాంసాహారం ప్రియులకు వేర్వేరుగా విభిన్న రకాల రుచులను రుచి చూపించేందుకు రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయి. మన దేశంలోని ప్రసిద్ధి చెందిన వంటకాలతో పాటు.. విదేశీ వంటలను కూడా తయారు చేస్తున్నారు. ప్రత్యేకంగా నిపుణులైన వంట వారిని కూడా పిలిపిస్తున్నారు. డిసెంబరు 31వ తేదీ రాత్రి, జనవరి ఒకటో తేదీన రెండు రోజుల్లోను ప్రత్యేకమైన వంటకాలను సిద్ధం చేస్తున్నారు. యువజన సంఘాలు, స్నేహితులు, వివిధ సంఘాల సభ్యులు రెస్టారెంట్లలో వేడుకలను జరుపుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. సాధారణ రోజుల్లో చదువు, ఉద్యోగం, వ్యాపారం పేరిట కుటుంబంలోని సభ్యులంతా తమ, తమ పనుల్లో తీరిక లేకుండా గడుపుతుండడంతో, నూతన సంవత్సరం రోజైనా కుటుంబ సమేతంగా కలిసి బయటకు వెళ్లి రెస్టారెంట్లలో కొత్త రుచులను ఆస్వాదించేందుకు పలువురు మక్కువ చూపిస్తున్నారు. సామాన్యులు, మధ్యతరగతి వారికి రెస్టారెంట్లు అందుబాటులో ఉంటూ.. పెద్ద హోటల్స్‌కు తీసిపోని విధంగా వంటలు, సేవలు అందిస్తున్నాయి. ఈ సందర్భంగా వివిధ రకాల ఆఫర్లను కూడా ప్రకటిస్తున్నాయి. హోమ్ డెలివరీ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. కొన్ని చోట్ల కాంబో, మరికొన్ని చోట్ల జంబో ప్యాక్ ఇలా విభిన్న రకాలు ఆఫర్లతో ప్రజలను నూతన సంవత్సర వేడుకలకు స్వాగతం పలుకుతున్నాయి.

గన్నవరంలో సినిమాలు

శ్రీవెంకటేశ్వర - **ఎంసీఏ**
శాంతి - **హలో**
జంక్షన్‌లో
కృష్ణా - **2 కంట్రీస్**
కె.యస్. టాకీస్ - **ఒక్క క్షణం**

గ్యాస్ సమాచారం

గన్నవరం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 30న నమోదు చేసుకున్న వారికి 31న సరఫరా చేస్తారు. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకునే వారు 96660 23456కు ఫోన్ చేయాలి.

గన్నవరం

1న శ్రీచక్రార్చన

గన్నవరం, న్యూస్‌టుడే : పుష్యమి పౌర్ణమిని పురస్కరించుకుని జనవరి 1వ తేదీ సోమవారం కేసరపల్లిలో భువనేశ్వరి పీఠంలో శ్రీచక్రనామార్చన నిర్వహించనున్నట్లు పీఠాధిపతి సత్యానంద భారతి స్వామి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. సోమవారం ఉదయం 7 గంటల నుంచి ప్రత్యేక పూజ ఉంటుందన్నారు. భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

గన్నవరం.. ఫలితాలు మిశ్రమం

అభివృద్ధి పనులు పరుగులు ☛ కీలక అంశాలు ఇంకా ప్రతిపాదనల్లోనే
పెరిగిన రాజకీయ పోటీ ☛ 2017 అవలోకనం

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : కొన్ని గంటల్లో చరిత్ర పుటల్లోకి మరో సంవత్సరం ముగిసిన అధ్యాయంగా చేరిపోతుంది. రేపటి నుంచి కొత్త ఏడాది ప్రారంభం కాబోతుంది. ఈ నేపథ్యంలో గన్నవరం నియోజకవర్గంలో 2017 సంవత్సరం ఎలాంటి ముద్ర వేసిందనేది ఓ సారి అవలోకనం చేసుకుందాం. అభివృద్ధి పరంగా చూస్తే ఈ ఏడాది నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన, సౌకర్యాల పెంపు చెప్పుకోదగ్గ స్థాయిలోనే జరిగాయి. ప్రధానంగా రహదారుల విస్తరణ, నిర్మాణం నిరంతర ప్రక్రియగా సాగుతోంది. వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియలన్నీ సాఫీగా జరిగిపోవడం, దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం లభించేలా కార్యాచరణ మొదలవ్వడం, విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా రావడం సానుకూలంగా ఉంది. ఇదే క్రమంలో రహదారులు నెత్తురోడటం, కీలకమైన డెల్టా చక్కెర కర్మాగారం శాశ్వతంగా మూతపడటం చేదుని మిగిల్చింది.



మూతపడిన చక్కెర కర్మాగారం

చేదు గుళిక

హనుమాన్‌జంక్షన్ సమీపంలోని చక్కెర కర్మాగారం మూతపడటం అందరికీ చేదు గుళికగా మారింది. సహకార వ్యవస్థలో దశాబ్దంన్నర, ప్రైవేటు యాజమాన్యం కింద 17 సంవత్సరాల పాటు కొనసాగిన ఈ కర్మాగారం అయిదు నియోజకవర్గాల్లో వేలమంది రైతులకు, వందల మంది కార్మికులకు ఆదరవుగా నిలిచింది. నష్టాల నేపథ్యంలో దీనిని శాశ్వతంగా మూసివేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించడంతో అశనిపాతంగా మారింది. ఈ నిర్ణయంపై సర్వత్రా నిరసన వ్యక్తమైంది. అధికార పక్షంతో సహా అన్ని రాజకీయ పార్టీలు దీనిని కొనసాగింపజేసేందుకు తమవంతు ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. అధికార పార్టీకి దీని వల్ల నియోజకవర్గంలో ఒకింత ఇబ్బందికర వాతావరణం నెలకొంది.

రక్తం చిందిన రహదారులు

16వ జాతీయ రహదారి నియోజకవర్గం మీదుగా సుమారు 50 కి.మీ మేర వ్యాపించి ఉంది. నిరంతర రద్దీగా ఉండే ఈ రహదారి 2017లో ప్రమాదాలతో నెత్తురోడింది. చివరి మూడు నెలల కాలంలో గన్నవరం నుంచి రామవరప్పాడు మధ్య రోజుకో ప్రమాదమన్నట్లుగా దుర్ఘటనలు చోటు చేసుకున్నాయి. వీటిల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనదార్లే ఉన్నారు. వందకు పైబడి సంఖ్యలో క్షతగాత్రులు, 50కు పైగా మృతులు ఉండటం బాధాకర అంశంగా మారింది.



రోడ్డు ప్రమాద ఘటన (పాత చిత్రం)

దిగ్గజ సంస్థల రాక

దశాబ్ద కాలం నుంచి కళాకాంతుల్లేని కేసరపల్లి ఐటీ పార్కుకు కొత్త కళ వచ్చింది. వివిధ ఐటీ సంస్థలు ఇక్కడ తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. ఇక్కడకు సమీపంలోనే ప్రఖ్యాత హెచ్‌సీఎల్ సంస్థ తమ బీపీవో నెలకొల్పేందుకు వీలుగా అవసరమైన కార్యాచరణ ప్రారంభించింది. మల్లవల్లి పారిశ్రామికవాడలో బాడీ బిల్డింగ్ యూనిట్ నెలకొల్పేందుకు అశోక్ లేల్యాండ్ సంస్థ ఆసక్తి కనబర్చడంతో ప్రభుత్వం 75 ఎకరాలు కేటాయించింది. నాలుగు రాష్ట్రాలకు సేవలందించే జాతీయ విపత్తుల స్పందన దళం(ఎన్డీఆర్ఎఫ్) గన్నవరం మండలం కొండపావులూరులోనే ఏర్పాటు కాబోతుంది. కేంద్ర హోం మంత్రి రాజనాథ్‌సింగ్ దీనికి స్వయంగా శంకుస్థాపన చేశారు.

అభివృద్ధికి ఊపు

నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంతో సహా పలు అనుసంధాన రహదారుల విస్తరణ 2017లోనే సాకారమైంది. జాతీయ ఉపాధి హామీ భాగస్వామ్యంతో రూ. 60 కోట్ల నిధులతో అంతర్గత రహదారులను సిమెంట్ రహదారులుగా అభివృద్ధి చేసే ప్రక్రియ ఈ ఏడాది బాగా వేగవంతమైంది. గన్నవరంలో కేంద్రీకృత దీపాల వ్యవస్థ, రైతుబజారు, ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రం, తేలప్రోలులో భూగర్భ మురుగు కాల్వ వ్యవస్థ నిర్మాణానికి నిధుల మంజూరు, రామవరప్పాడు, బుడమేరు వంతెనల నిర్మాణానికి నిధుల కేటాయింపు ప్రత్యేకంగా చెప్పుకునే అంశాలుగా నిలిచాం.



గ్రామాల్లో జోరుగా సిమెంటు రోడ్లు

రాజకీయ మార్పులు

తెదేపా తరపున ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న వల్లభనేని వంశీ 2017లో సగం సమయం పూర్తిగా గ్రామాల్లో తిరగడానికే కేటాయించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తెల్సుకుంటూ, అవసరమైతే సొంత నిధులు వెచ్చిస్తూ, రాజకీయంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. విజయ డెయిరీ డైరెక్టర్లుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, రైతు నాయకుడు చలసాని ఆంజనేయులులో ఒకరు విజయ డెయిరీ ఛైర్మన్‌గా ఎంపికవుతారని గట్టిగా ప్రచారం జరిగింది. కానీ వారికి అవకాశం లభించకపోవడం నిరాశ మిగిల్చింది. వైకాపాకు ఆరంభం నుంచి నాయకత్వం వహిస్తున్న దుట్టా రామచంద్రరావు అనూహ్యంగా తాను ఎన్నికల బరిలోంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో పెనమలూరు నియోజకవర్గానికి చెందిన యార్లగడ్డ వెంకట్రావుకు అధిష్ఠాన బాధ్యతలు అప్పగించింది. ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగిన ఆయన విస్తృతంగా పర్యటిస్తూ, పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేందుకు ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గానికే చెందిన సుంకర పద్మశ్రీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. సమస్యలపై స్పందించడంలోనూ, పోరాటంలోనూ ముందు నిలబడే ఈమె, పార్టీ ఉనికిని కొంతమేర చాటుతూ వస్తున్నారు.

శాసనసభలోనూ గుర్తింపు

పట్టిసీమ నుంచి పోలవరం కుడికాల్వ ద్వారా వస్తున్న గోదావరి నీటిని నియోజకవర్గంలోని వివిధ మెట్ట గ్రామాల్లోని చెరువులకు మళ్లించేందుకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, గత మూడేళ్లుగా సొంత ఖర్చుతో మోటార్లు ఏర్పాటు చేశారు. నాలుగు మండలాల్లోని మెట్ట గ్రామాలకు నీటి ఎద్దడి లేకుండా పోయింది. నవంబర్ నెలలో పోలవరం, పట్టిసీమలపై శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రామవరప్పాడు వంతెన నిర్మాణంపై ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలోనే గట్టిగా అడగటంతోనే దస్త్రం ముందుకు కదిలింది.



గోదావరి నీటితో కళకళలాడుతున్న చెరువు

కొలిక్కి రాని సమస్యలు

16వ జాతీయ రహదారి విస్తరణ, హనుమాన్‌జంక్షన్ బైపాస్ నిర్మాణం 2017లో దాదాపుగా ఓ కొలిక్కి వస్తాయని స్థానికులు భావించారు. కానీ గుత్తేదారు పనులు ప్రారంభించి చేతులెత్తేయడంతో ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. హనుమాన్‌జంక్షన్, గన్నవరం, రామవరప్పాడు వంటి కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య నిత్య నరకంగా మారింది. హనుమాన్‌జంక్షన్ రైతుబజారుని అందుబాటులోకి తెచ్చే వ్యవహారంలో ఏమాత్రం పురోగతి కన్పించలేదు. నాయకులు, అధికారుల హామీలన్నీ ఈ విషయంలో ప్రకటనలకే పరిమితమయ్యాయి. బ్రహ్మయ్యలింగం చెరువుని రిజర్వాయర్‌గా మార్చే ప్రక్రియ ఇంకా మందకొడిగానే సాగుతుంది. బాపులపాడు, గన్నవరం మండలాల్లోని పైలెట్ ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురాలేకపోయారు. వేలేరు రైలు పైవంతెనను 2017లోనే ప్రారంభిస్తారని అనుకున్నా, నాలుగేళ్ల నుంచి నేటికీ పనులు జరుగుతూనే ఉండటంతో సాధ్యం కాలేదు.



జంక్షన్‌లో బైపాస్ అందుబాటులోకి రాకపోవడంతో రద్దీ

విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలి



గెలుపొందిన విద్యార్థినులతో ఉపాధ్యాయుల బృందం

రామవరప్పాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుండే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జడ్పీటీసీ సభ్యురాలు కందిమళ్ళ అంజని కుమారి అన్నారు. గురువారం సింగ్‌నగర్‌లోని ఎంకే బేగ్ పాఠశాలలో గర్ల్స్ డివిజనల్ చెస్, కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో రామవరప్పాడు జడ్పీ పాఠశాలకు చెందిన కబడ్డీ బాలికల జట్టు సారథి తనూజ ప్రతిభకనబరిచి జట్టును ప్రథమ స్థానంలో నిలిపింది. ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ ఆమెను అభినందించారు. అంజనీ కుమారి మాట్లాడుతూ.. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారు క్రమశిక్షణలో ముందుండి ప్రశంసలు అందుకుంటారన్నారు. తెదేపా సీనియర్ నాయకులు కె.ఆంజనేయులు మాట్లాడుతూ.. డి.మౌనిక, ఢిల్లీశ్వరి, నీరజాక్షి, మణి, సంధ్య, మౌనిక, హేమలత, చెస్ విజేత కె.మేఘన లకు క్రీడా దుస్తులు, బూట్లు అందజేస్తారన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రిస్మస్‌కు ఇంటికి వచ్చిన పదో తరగతి బాలుడు తిరిగి పాఠశాల వసతి గృహానికి వెళుతూ అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెన్నేరు గ్రామ శివారు కోమటిగుంటకు చెందిన బి. రవితేజ.. గన్నవరం మండలం మాదలవారిగూడెంలోని బాలుర వసతి గృహంలో ఉండి పదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 24న రవితేజ తల్లి రాధ క్రిస్మస్ సెలవుకు ఇంటికి తీసుకువచ్చి 27న అతనొక్కడినే తిరిగి పాఠశాలకు పంపింది. మధ్యాహ్నం సమయంలో రవితేజ క్షేమంగా చేరాడో లేదోనని వసతి గృహానికి ఫోనుచేసి విచారించగా.. రాలేదని సమాచారం ఇచ్చారు. దీంతో అతని కోసం స్నేహితులను, బంధువులను వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డెల్టా షుగర్స్ కర్మాగారం పనిచేయాలి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : డెల్టాసుగర్స్ కర్మాగారం తిరిగి తెరచి ఉత్పత్తి ప్రారంభించాలనేది కాంగ్రెస్ విధానమని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి చెప్పారు. పోలవరం ప్రాజెక్టు వరకు కాంగ్రెస్ తలపెట్టిన పాదయాత్ర కార్యక్రమానికి సంబంధించిన సన్నాహకాలు పరిశీలించేందుకు శనివారం రాజమహేంద్రవరం వెళుతూ హనుమాన్‌జంక్షన్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులో మాట్లాడారు. రైతులు, కార్మికుల అభ్యున్నతి లక్ష్యంగా కర్మాగారం నడిపుతారనే కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేసిన సంగతి గుర్తుచేశారు. కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ధనేకుల మురళి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, జిల్లా నాయకులు చలమలశెట్టి రమేష్, వేగిరెడ్డి బాలాజీ, వల్లభనేని త్రివేది, తవ్వా మూర్తి, కేతినీడి జైనేంద్ర కుమార్, తోట రాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

గన్నవరం

అవిశ్వాస తీర్మానంపై హైకోర్టు స్టే

నున్న(విజయవాడ గ్రామీణ): నున్న ఉప సర్పంచి బొంతు శ్రీనివాసరెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు పలువురు వార్డు సభ్యులు సంతకాలు చేసి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన సంగతి తెలిసిందే. దీనిపై జనవరి 2న అవిశ్వాసతీర్మానం పెట్టాల్సి ఉంది. ఇంతలో ఉప సర్పంచి బొంతు శ్రీనివాసరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా ధర్మాసనం స్టే ఇచ్చింది. ఆ కాపీలను నున్న కార్యదర్శి కోట సురేష్‌బాబు, సర్పంజ క్రిరె విజయకుమార్‌కు ఆయన శనివారం అందించారు.

డెకాథ్లాన్ ప్రారంభం



జ్యోతి వెలిగిస్తున్న మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే వంశీ

ఎనికేపాడులో అంతర్జాతీయ క్రీడా పరికరాల విక్రయ కేంద్రం డెకాథ్లాన్ స్టోర్‌ను శనివారం క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే వంశీ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. స్టోరూం మేనేజర్ సౌరవ్, కమ్యూనికేషన్ మేనేజర్ వెంకటేష్, ఎనికేపాడు గ్రామ తెదేపా అధ్యక్షుడు కోనేరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం)

అపరాల సాగులో సస్యరక్షణే కీలకం

ఆరుగొలను, కానుమోలు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : అపరాలు సాగులో సస్యరక్షణ అత్యంత కీలకమని, పైరు లేత దశలో ఉండగానే రైతులు దృష్టి పెట్టాలని శాస్త్రవేత్త డాక్టర్ వసంతభాను సూచించారు. మండలంలోని ఆరుగొలను, కానుమోలు, తదితర గ్రామాల్లో శనివారం మినుము, పెసర పొలాలను ఆమె పరిశీలించారు. ఎలాంటి తెగుళ్లు వచ్చే అవకాశముంది, వాటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది రైతులకు అవగాహన కల్పించారు. చలి తీవ్రత వల్ల పైరు ఎదుగుదల ఆశించిన విధంగా లేదని, 19:19:19 ఎరువుని ఎకరాకు కిలో చొప్పున పిచికారీ చేస్తే ఫలితముంటుందన్నారు. మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, ఆరుగొలను సహకార సంఘం అధ్యక్షుడు తుమ్మల బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం.. ఎవరి సొత్తు కాదు

నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : రాష్ట్రం.. ముఖ్యమంత్రి లేదా మంత్రుల జాగీరు కాదు.. అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. రచ్చబండ-పల్లెనిద్ర కార్యక్రమం ముగింపు సందర్భంగా నున్నలో శనివారం రాత్రి వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఎమ్మెల్యే కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబుకు, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్‌కు చాలా తేడా ఉందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న జగన్‌కు అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలోని 170 స్థానాల్లో వైకాపా గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని జోస్యం చెప్పారు. గన్నవరం నియోజకవర్గాన్ని వైకాపా కైవసం చేసుకుంటుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అనంతరం నూతనంగా వైకాపా పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎన్నికైన దుట్టా రామచంద్రరావును సన్మానించారు. కార్యక్రమంలో దేవగిరి ఓంకార్ రెడ్డి, యార్కారెడ్డి నాగిరెడ్డి, తగరం కిరణ్‌బాబు, బొమ్మిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వేదికపై కూర్చున్న రాధా, నాని, వెంకట్రావు తదితరులు



హాజరైన ప్రజలు, ప్రజాప్రతినిధులు

రైతు రథంతో మేలు



రైతుకు ట్రాక్టరు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీ

గన్నవరం, న్యూస్‌టుడే : రైతు రథం పథకం కింద రాయితీతో మంజూరైన ట్రాక్టరును శనివారం ఉంగుటూరు మండలం నాగవరప్పాడు గ్రామానికి చెందిన చిన్ని రామదాసుకు అందజేశారు. అలాగే బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన అక్కినేని ధర్మరాజుకు, పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన కొల్లి విజయకుమార్‌కు కూడా ట్రాక్టరులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయాన్ని వృద్ధి చేయాలని ఎమ్మెల్యే వంశీ హితవుపలికారు. శనివారం గన్నవరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ పట్రా కవిత, ఉప సర్పంచి జాస్తి శ్రీధర్, సహకార సంఘం అధ్యక్షుడు కాసన్నేని రంగబాబు, తెదేపా నాయకులు కంభంపాటి సుభాష్‌చంద్రబోసు, కలాం, చిల్లా జ్ఞానేంద్రనాయుడు, గొన్నూరు సీమయ్య, మెండెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం: తిప్పనగుంట గ్రామానికి చెందిన మూల్పూరు రాజేంద్రకు మరో ట్రాక్టరు అందజేశారు. తెదేపా నాయకులు మూల్పూరి ప్రభుకాంత్, మొవ్వా రాజారావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం అందజేత

గన్నవరం, న్యూస్‌టుడే : చక్కెర వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ సాయం చేశారు. గన్నవరం గ్రామానికి చెందిన అంగిరేకుల వెంకట నరసమ్మ మధుమేహవ్యాధితో బాధపడుతోంది. చికిత్స కోసం ఎమ్మెల్యే రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. గొంది పరంధామయ్య, ఉప సర్పంచి జాస్తి శ్రీధర్, తెదేపా పట్టణ అధ్యక్షుడు పాలడుగు నాని, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కలాం, ఏఎంసీ డైరెక్టరు చిమటా శ్రీనివాసరావు, తెలుగురైతు మండల అధ్యక్షుడు కంభంపాటి సుభాష్ చంద్రబోసు, సహకార సంఘం అధ్యక్షుడు రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

★ మండలంలోని చనుపల్లివారిగూడెం గ్రామానికి చెందిన గజగంటి శ్రీనుకు రూ.లక్ష, గోగినేని సీతారావమ్మకు రూ.1.08 లక్షల సీఎం సహాయనిధి మంజూరైంది. సంబంధిత పత్రాలను ఎంపీపీ పట్రా కవిత, తెదేపా మండల అధ్యక్షుడు సురేష్ శుక్రవారం అందజేశారు. తెలుగుయువత మండల అధ్యక్షులు ఆంజనేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

* గన్నవరం శివారు మర్లపాలెం గ్రామానికి చెందిన షేక్ జరీనా ఇటీవల మృతిచెందింది. చంద్రన్నబీమా నుంచి రూ.2 లక్షల పరిహారం మంజూరైంది. సంబంధిత నగదును తెదేపా నాయకులు శనివారం అందజేశారు. నీటి సంఘం అధ్యక్షుడు మేడసాని రామకృష్ణ, పాలడుగు నాని, సహకార సంఘం అధ్యక్షుడు రంగబాబు, ఉపాధ్యక్షుడు మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి జన్మభూమి గ్రామ సభలు

గన్నవరం, న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు మండలంలోని పలు గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వై. ఇందిరాప్రియదర్శిని ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 1న మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఉంటుందన్నారు. 2వ తేదీ బుద్ధవరం, పురుషోత్తపట్నం, 3న అల్లాపురం, అజ్జంపూడి, బూతిమిల్లిపాడు, 4న వీరపనేనిగూడెం, కొత్తగూడెం, 5న గొల్లనపల్లి, చిక్కవరం, బాహుబలేంద్రునిగూడెం, 6న కేసరపల్లి, జక్కులనెక్కలం, 7న సావరగూడెం, ముస్తాబాద, 8న కొండపావులూరు, గోపవరపుగూడెం, 9న సూరంపల్లి, మాదలవారిగూడెం, 10న చిన్నఅవుటపల్లి, తెంపల్లి, 11న గన్నవరం గ్రామాల్లో సభలు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హితవుపలికారు.


సభలకు ఏర్పాట్లు

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : జనవరి రెండు నుంచి మండలంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కేశవరెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించామన్నారు. రెండో తేదీ ఉదయం తన ఆధ్వర్యంలోని అధికారుల బృందం ఉదయం 9 గంటలకు మల్లవల్లిలో, మధ్యాహ్నం 2 గంటలకు రేమల్లెలో, తహసీల్దార్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలోని మరో బృందం ఉదయం 9 గంటలకు మడిచర్లలో, మధ్యాహ్నం కొత్తపల్లిలో గ్రామసభలు నిర్వహిస్తారు. ప్రజల సమస్యలపై అర్జీల స్వీకరణ, కొత్త పథకాలకు సంబంధించిన జాబితాను విడుదల చేస్తుందన్నారు. రోజుకు నాలుగు గ్రామాల చొప్పున జనవరి 11 వరకు గ్రామసభలు కొనసాగుతాయని వివరించారు.

ప్రతిభ

2017 క్రీడలు

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్ (స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనల్లో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనల్లో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్




భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

30 మే



ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.

6 సెప్టెంబరు



ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

5 అక్టోబరు



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడిస్ అబాబాలో చర్చలు జరిపారు.

Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.


7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో

Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/ were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం.

తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.



డ్రా తీస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

కళాంజలి డ్రా విజేతకు..
రూ. 3.75 లక్షల బంగారు నెక్లెస్

కళాంజలి షోరూమ్‌లలో కొనుగోళ్లు చేసిన వినియోగదారులకు వారం వారం 'మా బంగారు కళాంజలి' పేరుతో లక్కీ డ్రా తీస్తున్నారు. డిసెంబరు 23 నుంచి 29 మధ్యలో కొనుగోలు చేసిన వారి కూపన్లను శనివారం రాత్రి విశాఖ ఆర్కే బీచ్‌లో 'విశాఖ ఉత్సవ్' వేదికపై రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు డ్రా తీశారు. సుధీర్ (కూపన్ నెంబరు 002085) అనే వినియోగదారుడు రూ. 3.75 లక్షల విలువైన బంగారు నెక్లెస్ గెలుచుకున్నారు. **- ఈనాడు, విశాఖపట్నం**

మార్కెట్లోకి నూజివీడు మామిడి!

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : మామిడి పూతలు లేక రైతులు దిక్కులు చూస్తున్నారు. ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సకాలంలో సూచనలు అందించడం లేదని వాపోతున్నారు.



మామిడి కాయలను కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు

డిసెంబరు నెల ముగుస్తున్నా.. పూత లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో కొందరి తోటల్లో పూతలు కాలానుగుణంగా పూసి కాయలు కాచాయి. మార్కెట్‌లోకి ఓ వ్యాపారి రసాలను తీసుకొచ్చి శనివారం పురపాలక సంఘం సమీపంలో విక్రయించారు. ఒక్కో కాయను రూ. 50కు అమ్మకాలు సాగించారు. పలువురు ఆసక్తిగా కొనుగోళ్లు చేశారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి

గన్నవరం, న్యూస్‌టుడే : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె ప్రసంగించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల చదువు కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యబోధన సాగుతోందన్నారు. ఇక్కడ చదివిన వారంతా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నట్లు చెప్పారు. ప్రదర్శనలు చూస్తే విద్యార్థుల్లో మేధస్సు తెలుస్తోందన్నారు. ఇలాంటి నైపుణ్యం, ఆసక్తిగల వారిని ప్రోత్సహించాలని చెప్పారు. తద్వార భావి శాస్త్రవేత్తలు అవుతారని అన్నారు. ఇలాంటివి మరిన్ని ప్రదర్శనలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, డీఈవో రాజ్యలక్ష్మి, డీవైఈవో రవిసాగర్, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ, ఎంపీపీ పట్రా కవిత, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ అబ్దుల్ కలాం, సర్పంచి నీలం ప్రవీణ్‌కుమార్, ఎంఈవో బి.జి.మార్గరేట్ తదితరులు పాల్గొన్నారు. ఉదయం డీవైఈవో ఈ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన 165 ప్రయోగాలను ప్రదర్శించారు. గెలుపొందిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు.



ప్రదర్శనలు తిలకిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ అనూరాధ

బ్యాటింగ్ భళా.. బౌలర్ల హవా

* ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు
* పోటాపోటీగా స్ప్రైట్ ఈసీసీ కప్-2017 మ్యాచ్‌లు

కానూరు, న్యూస్‌టుడే

నారాయణ విద్యా సంస్థల సహకారంతో విజయవాడ నగరంలోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం ఒక మ్యాచ్ వాక్ ఓవర్ కాగా మిగిలిన మూడు మ్యాచ్‌లు ఏకపక్షంగా సాగాయి. క్రీడాకారులు బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ చక్కని ప్రతిభ చాటారు. సీనియర్స్ విభాగంలో రాజీవ్‌గాంధీ ట్రిపుల్ ఐటీ, ఎన్ఆర్ఐ జట్ల నడుమ మ్యాచ్ జరగాల్సిన ఉండగా రాజీవ్ గాంధీ జట్టు రాకపోవడంతో అంపైర్లు వాక్ ఓవర్ కింద ఎన్ఆర్ఐ జట్టును విజేతగా ప్రకటించారు.



విజయం సాధించిన నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ జట్టు

'నిమ్రా' సునాయాస విజయం



ఖాజా

సీనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంటు జట్టు.. కాకతీయ డిగ్రీ కళాశాల జట్టుపై 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. టాస్ గెలిచి కాకతీయ జట్టు మొదట బ్యాటింగ్ ఎంపిక చేసుకొని నిర్ణీత 10 ఓవర్లలో 40 పరుగులు చేసి ఆలౌట్ అయింది. నిమ్రా బౌలర్లు మొదటి నుంచి కాకతీయ బ్యాట్స్‌మెన్లను పరుగులు చేయకుండా నిలువరించారు. నిమ్రా బౌలర్లు ఎండీ ఖాజా, కరీముల్లా చెరో రెండు వికెట్లు తీశారు. కాకతీయ జట్టులో పవన్ 9 పరుగులు, భార్గవ్ 7 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నిమ్రా జట్టు 4.1 ఓవర్లలో 43 పరుగులు చేసి సునాయాసంగా విజయం సాధించింది. ఆ జట్టులో విజయ్ 15 బంతుల్లో 3 ఫోర్లతో 21 పరుగులు, ఖాజా 10 బంతుల్లో 3 ఫోర్లతో 17 పరుగులు చేసి జట్టు విజయానికి దోహదపడ్డారు. ఖాజాకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.

గమనిక : 1.1.2018 నుంచి జరిగే మ్యాచ్‌లు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతాయి. క్రీడాకారులు నిర్దేశించిన సమయానికి రావాలి. వచ్చేవారు తప్పనిసరిగా పదో తరగతి అసలు మార్కుల జాబితాలు, గుర్తింపు కార్డులు తీసుకు రావాలి.

21 పరుగుల తేడాతో పీబీ సిద్ధార్థ జట్టు గెలుపు



సురేష్

సీనియర్స్ విభాగంలో జరిగిన మరో మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ జట్టు.. పీవీపీఎస్ఐటీ జట్టుపై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి పీబీ సిద్ధార్థ జట్టు బ్యాటింగ్ ఎంపిక చేసుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 79 పరుగులు చేసింది. సురేష్ 27 బంతుల్లో 33 పరుగులు, దినేష్ 23 బంతుల్లో 3 ఫోర్లతో 27 పరుగులు చేశారు. పీవీపీ బౌలర్లు కార్తీక్, మహేష్ చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పీవీపీ జట్టు 10 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసి పరాజయం పాలయింది. ఆ జట్టులో ఫయాజ్ 26 బంతుల్లో 3 ఫోర్లతో 32 పరుగులు, గౌతమ్ 11 బంతుల్లో 13 పరుగులు చేశారు. పీబీ బౌలర్లలో పరుశురామ్, మురళీ చెరో రెండు వికెట్లు తీశారు. 33 పరుగులు చేసిన సురేష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రకటించారు.



విజయానందంలో రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టు

రాణించిన రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టు



సాయి వరుణ్

జూనియర్స్ విభాగంలో జరిగిన మరో మ్యాచ్‌లో రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టు.. పొట్టి శ్రీరాములు పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన ట్రిపుల్ ఐటీ జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన పొట్టి శ్రీరాములు పాలిటెక్నిక్ జట్టు 9.1 ఓవర్లలో 37 పరుగులకే ఆలౌట్ అయింది. ట్రిపుల్ ఐటీ బౌలర్లు సాయివరుణ్ 3 వికెట్లు, సాయిప్రసాదు 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీ జట్టు 4.4 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 39 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ జట్టులో జీవన్ 12 బంతుల్లో రెండు ఫోర్లతో 24 పరుగులు, కిరణ్ 15 బంతుల్లో 8 పరుగులు చేశారు. 3 వికెట్లు తీసిన సాయి వరుణ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నారు.



సత్తాచాటిన పీబీ సిద్ధార్థ జట్టు

నేటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం

* కాకతీయ జూనియర్ కళాశాల × శ్రీగాయత్రి జూనియర్ కళాశాల
* ప్రభుత పాలిటెక్నిక్ కళాశాల × మిక్ పాలిటెక్నిక్ కళాశాల

సీనియర్స్ విభాగం

* ఆంధ్ర లయోల × వీఆర్ సిద్ధార్థ కళాశాల
* ఉషారామా × ఆంధ్ర లయోల కళాశాల

రేపటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం

* ఆంధ్ర లయోల × పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల
* కేబీఎన్ జూనియర్ కళాశాల × శ్రీవిద్యా ఆర్ట్స్ అండ్ సైన్సస్ జూనియర్ కళాశాల

సీనియర్స్ విభాగం

* ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల × పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల జట్టు
* ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల × నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్

ఓటమి.. విజయానికి తొలి మెట్టు

జిల్లా జూనియర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఓటమి విజయానికి తొలి మెట్టని ఇంటర్ బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి సి.శివసత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్ జూనియర్ కళాశాలల బాలబాలికల అథ్లెటిక్స్ పోటీల ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి చెందినంత మాత్రాన నిరుత్సాహ పడాల్సిన పనిలేదని, నిరంతర సాధనతో విజయం సాధించవచ్చన్నారు. వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ పర్వతనేని ప్రభాస్ మాట్లాడుతూ అకుంఠిత దీక్ష, క్రమశిక్షణ, నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించవచ్చన్నారు. అంతర్జాతీయ అథ్లెట్, జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, జాతీయ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించిన సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలకు చెందిన డి.జ్యోతికశ్రీని, శాయ్ కోచ్ డీఎన్‌వీవినాయక్‌ప్రసాద్‌ను అతిథులు సత్కరించారు. పీబీసిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, కళాశాల డైరెక్టర్ మండవ సాంబశివరావు, జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సీహెచ్‌శేషుబాబు, కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు ఎం.సంజీవరెడ్డి పర్యవేక్షించారు.



జ్యోతికశ్రీని సన్మానించి, జ్ఞాపిక అందజేస్తున్న శివ సత్యనారాయణరెడ్డి, పి.ప్రభాస్, ఎం.సాంబశివరావు, కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, తదితరులు

తొలి రోజు ఫలితాలు

బాలుర విభాగం: 100 మీటర్ల పరుగులో బి.తేజ (పీబీ సిద్ధార్థ కళాశాల), ఎస్‌కేరియాజ్ (డాక్టర్ జాకీర్ హుస్సేన్), టి.దుర్గా గణేష్ (పీబీ సిద్ధార్థ), 400 మీటర్ల పరుగులో పి.యశ్వంత్ కల్యాణ్‌కుమార్ (పీబీసిద్ధార్థ), బి.నవీన్‌బాబు (డాక్టర్ జాకీర్ హుస్సేన్), ఐ.శశికుమార్ (ఏజీ అండ్ ఎస్‌జీ కళాశాల, ఉయ్యూరు), 800 మీటర్ల పరుగులో ఐ.శశికుమార్ (ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ), పి.యశ్వంత్ కల్యాణ్ కుమార్ (పీబీసిద్ధార్థ), వి.తేజారామ్ (పీబీసిద్ధార్థ), లాంగ్ జంప్‌లో ఎన్.బోసుబాబు (డాక్టర్ జాకీర్ హుస్సేన్), టి.లక్ష్మణరాజు (ఎస్వీఎల్ క్రాంతి, అవనిగడ్డ), బి.హేమంత్ (మడోన్న బధిరుల కళాశాల), షాట్‌పుట్‌లో వి.లోకేష్ (ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల), పి.పవన్‌కుమార్ (డీఏఆర్ కళాశాల, నూజివీడు), పి.సంకీర్త్ (డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల, ఇబ్రహీంపట్నం)లు వరుసగా ఒక్కో అంశంలో తొలి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు.



బాలికల విభాగం: 100 మీటర్ల పరుగులో డి.జ్యోతికశ్రీ, జీఎన్‌వీఎస్ఎస్ మౌనిక (ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల), బి.లహరి (శారదా కళాశాల), 400 మీటర్ల పరుగులో డి.జ్యోతికశ్రీ (సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల), బి.లహరి (శారద కళాశాల), ఆర్.అలేఖ్య (సిద్ధార్థ మహిళా కళాశాల), 800 మీటర్ల పరుగులో ఆర్.అలేఖ్య (సిద్ధార్థ మహిళా కళాశాల), ఎం.నాగ నీరజ (లేడీ ఆంప్తిలిన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మచిలీపట్నం), యు.రూప (సిద్ధార్థ మహిళా కళాశాల), లాంగ్ జంప్‌లో ఎం.అనూష, పి.లోకేశ్వరమ్మ (సిద్ధార్థ మహిళా కళాశాల), కె.మానస (మడోన్న బదిరుల కళాశాల), షాట్‌పుట్‌లో ఎన్ఎన్‌బీ అపూర్వ, వి.సుష్మ (సిద్ధార్థ మహిళా కళాశాల), ఎస్.శ్రీవల్లిక (ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ కళాశాల, ఉయ్యూరు)లు తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

జిల్లా స్థాయి విజేతలు వీరే

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల జిల్లా స్థాయి (సెంట్రల్ జోన్) ఆటల పోటీలు శనివారం రెండో రోజు కూడా ఉత్కంఠభరితంగా సాగాయి. ఆటల పోటీలు ముగియగా, క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఆటల పోటీల విజేతలను నిర్వాహకులు శనివారం ప్రకటించారు.

జూనియర్స్ విభాగంలో: సాఫ్టుబాల్ పోటీలో జడ్పీ ఉన్నత పాఠశాల గోగినేనిపాలెం విన్నర్సు, విజయ కాన్వెంట్, చల్లపల్లి రన్నర్స్ సాధించారు. * బాల్ బ్యాడ్మింటన్‌లో జడ్పీ ఉన్నత పాఠశాల, రాయవరం విన్నర్సు, విజయా కాన్వెంట్, చల్లపల్లి రన్నర్స్ కైవసం చేసుకున్నాయి.

★ ఖోఖోలో జడ్పీ ఉన్నత పాఠశాల, లింగారెడ్డిపాలెం, విన్నర్స్, భావదేవరపల్లి రన్నర్స్ సాధించాయి.

★ చెస్‌లో లిటిల్ ఫ్లవర్ స్కూలు, మచిలీపట్నం విన్నర్సు, జడ్పీ ఉన్నత పాఠశాల, వక్కలగడ్డ రన్నర్సుగా నిలిచాయి.

★ కబడ్డీలో జడ్పీ ఉన్నత పాఠశాల తలగడదీవి విన్నర్సు, జడ్పీ ఉన్నత పాఠశాల, తిరువూరు రన్నర్స్‌గా నిలిచారు.

★ షటిల్ బ్యాడ్మింటన్‌లో నారాయణ పాఠశాల, అవనిగడ్డ, విన్నర్స్, ఓహెచ్ఎస్, పెదకళ్లేపల్లి రన్నర్సు కైవసం చేసుకున్నాయి.

★ వాలీబాల్‌లో జడ్పీ ఉన్నత పాఠశాల కె.కొత్తపాలెం విన్నర్సు, జడ్పీ ఉన్నత పాఠశాల, కాజ రన్నర్స్‌గా నిలిచాయి.



ఉత్కంఠభరితంగా సాగిన కబడ్డీ పోటీ



600 మీటర్ల పరుగు పందెం విజేతలు మీనాక్షి, షిరిడిప్రియ, గాయత్రి

★ టెన్నీకాయిట్‌లో జడ్పీ ఉన్నత పాఠశాల, హనుమంతపురం విన్నర్సు, గంగాధరపురం రన్నర్స్ సాధించారు.

సీనియర్స్ విభాగంలో: షటిల్ బ్యాడ్మింటన్‌లో త్రివిధ పాఠశాల, నూజివీడు విన్నర్స్, జడ్పీ ఉన్నత పాఠశాల పెదకళ్లేపల్లి రన్నర్స్ సాధించారు.

★ బాల్ బ్యాడ్మింటన్‌లో జడ్పీ ఉన్నత పాఠశాల, రాయవరం విన్నర్స్, సెయిర్ వీఆర్ఎం.సీహెచ్ పాఠశాల, విజయవాడ, రన్నర్స్ సాధించారు. * ఖోఖోలో చిన్నంపేట విన్నర్స్, బొమ్మినంపాడు రన్నర్స్ సాధించాయి. * చెస్ పోటీలో త్రివిధ పాఠశాల, నూజివీడు, విన్నర్స్, కుమార్ పబ్లిక్ పాఠశాల, నూజివీడు, రన్నర్స్ సాధించారు.

★ కబడ్డీలో జడ్పీ ఉన్నత పాఠశాల కె.కొత్తపాలెం విన్నర్స్, జడ్పి ఉన్నత పాఠశాల, తలగడదీవి రన్నర్స్ సాదించారు.

★ వాలీబాల్‌లో విజయా కాన్వెంట్, చల్లపల్లి విన్నర్స్, జడ్పీ ఉన్నత పాఠశాల, కాజ రన్నర్స్ సాధించాయి.

★ సాఫ్టుబాల్‌లో జడ్పీ ఉన్నత పాఠశాల సాలెంపాలెం విన్నర్స్, మోపిదేవి, జడ్పీ రన్నర్స్ సాధించారు.

★ టెన్నీకాయిట్‌లో హనుమంతపురం, గంగాధరపురం జడ్పీ ఉన్నత పాఠశాలలు వరుసగా విన్నర్స్, రన్నర్స్ కైవసం చేసుకున్నారు.

★ 600 మీటర్ల జూనియర్ బాలికల పరుగు పందెం పోటీలో ఎం.మీనాక్షి, విజయవాడ ప్రథమ, పి.షిరిడిప్రియ, ఉయ్యూరు, ద్వితీయ, ఎస్.గాయత్రీ, కాటూరు, తృతీయ స్థానాలు సాధించారు.

జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లో ఈ నెల 26 నుంచి అయిదు రోజుల పాటు నిర్వహించిన 37వ జాతీయ సబ్ జూనియర్ బాలబాలికల బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్లు పతకాలు కైవసం చేసుకున్నాయని రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి ఆర్.వెంకటరావు తెలిపారు. బాలుర విభాగం ఫైనల్‌లో రాష్ట్ర జట్టు 35-29, 35-31 తేడాతో తమిళనాడు జట్టుపై విజయం సాధించి విన్నర్ ట్రోఫీని కైవసం చేసుకుందన్నారు. అదే విధంగా బాలికల ఫైనల్‌లో రాష్ట్ర జట్టు 19-35, 28-35తో తమిళనాడు జట్టు చేతిలో ఓడి రన్నరప్ ట్రోఫీని సొంతం చేసుకుందని పేర్కొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ బాలుర విభాగంలో రాష్ట్ర జట్టుకు చెందిన జి.వీరరాజు, ఎం.గణేష్, బాలికల విభాగంలో సీహెచ్‌ధనలక్ష్మిలు 'ఉత్తమ క్రీడాకారులు'గా ఎంపికయ్యారని వివరించారు. ఈ సందర్భంగా విజేతలను రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు సీహెచ్‌అమర్‌కుమార్, జిల్లా సంఘం కార్యదర్శి వైవీబీవీ ప్రసాద్, ఇతర కార్యవర్గ సభ్యులు అభినందించారని తెలిపారు.



పతకాలు సాధించిన రాష్ట్ర బాలబాలికల జట్టు

అంతర్ వర్సిటీ టెన్నిస్ పోటీలకు డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వచ్చే నెల 2 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టెన్నిస్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తి శనివారం వెల్లడించారు. ఈ జట్టుకు ఆంధ్రా వైద్య కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు ఎంఎస్ఎన్ పాత్రుడు మేనేజరుగా, గీతమ్ దంత కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు కె.రామకృష్ణారావు కోచ్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఎం.సత్యదీప్య (ఆంధ్రా వైద్య కళాశాల, విశాఖపట్నం), కేజేసీఎల్‌స్వరూప, ఎ.సంధ్యశ్రీ (విష్ణు దంత కళాశాల, భీమవరం) వర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వెల్లడించారు.



కేసుల పరిష్కారం వేగవంతం చేయాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మణరావు

గొడుగుపేట (మచిలీపట్నం), న్యూస్‌టుడే: కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన న్యాయమూర్తుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2012కు ముందున్న కేసులను త్వరితగతిన పరిష్కరించేలా అందరూ కృషిచేయాలని చెప్పారు. న్యాయశాఖాపరంగా చేపట్టాల్సిన అంశాలపై ఆయన న్యాయమూర్తులతో సమీక్షించారు. జిల్లాలో కోర్టుల పరిధిలోని పెండింగ్ కేసులు వాటి పరిష్కారంపై ఆరా తీసి మెరుగుపరుచుకోవాలని చెప్పారు. విజయవాడ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి రవీంద్రబాబు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఉన్న కోర్టుల పరిధిలోని న్యాయమూర్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మణరావు

ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-23 క్రికెట్ టోర్నీ ఛాంప్ కృష్ణా జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి నాలుగు రోజుల పాటు గుంటూరు జిల్లాలో నిర్వహించిన ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-23 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో కృష్ణా జిల్లా జట్టు ఛాంపియన్‌గా నిలిచిందని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యల్లారావు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టు సభ్యులను ఇతర కార్యవర్గ సభ్యులు అభినందించారు.



విజేతగా నిలిచిన జిల్లా జట్టు

సంతోషంగా స్వాగతిద్దాం



2018...నూతన సంవత్సరం ఇంకొద్ది గంటల్లోనే మన ముంగిట్లోకి రానుంది. కొంగొత్త ఆశల కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికేందుకు విజయవాడ నగరం సిద్ధమైంది. ఉత్సాహపూరిత వాతావరణంలో వేడుకలు జరిపేందుకు ప్రజలంతా సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా యువత తమ అభిరుచికి తగ్గట్టుగా స్నేహితులతో కలిసిని జోష్‌ను కొనసాగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా వేడుకలు జరిగేలా చేసేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు వివరిస్తున్నారు.



250 మీటర్ల మేర రోడ్డు మూసివేత..

నగరంలోని ప్రధాన రహదారులైన బి.ఆర్.టి.ఎస్. రోడ్డు, మహాత్మాగాంధీ రోడ్డు, కారల్‌మార్క్స్, బందరు రోడ్డు, కంట్రోల్‌రూం, ప్రకాశం బ్యారేజీ, ఇన్నర్‌రింగ్ రోడ్డు, ప్రకాశం రోడ్డుల్లో ప్రతి 250 మీటర్లకు రోడ్ బ్లాక్సు, చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. 31వ తేదీ రాత్రి 8 గంటల నుంచి 1వ తేదీ తెల్లవారుజామున 4 గంటల వరకు ఈ తనిఖీలు కొనసాగుతాయి.

- పోలీస్ కంట్రోల్‌రూం సమీపంలోని పైవంతెన, పాలఫ్యాక్టరీ సమీపంలోని పైవంతెనలు మూసివేస్తారు.
- తనిఖీల్లో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే మోటారు వాహనాల చట్టం సెక్షన్ 182, 183 ప్రకారం తల్లిదండ్రులను బాధ్యులను చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.
- తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి వివరాలను ఆధార్ నెంబరుతో పాటు పాస్‌పోర్టు, వీసా, జాబ్ వెరిఫికేషన్ తదితర వివరాలను అనుసంధానం చేస్తారు.
- వేడుకలకు ప్రభుత్వ విభాగాల అనుమతులు తప్పనిసరి.
- 30 డెసిబుల్స్ కంటే ఎక్కువ శబ్దం చేసే హారన్లు, మైకులను వినియోగిస్తే చర్యలు
- మోటారుసైకిళ్లకు సైలెన్సర్లు తీసేసి శబ్ద కాలుష్యం చేసే వారిపై చర్యలు
- ఓవర్‌స్పీడ్, బైక్‌రేసులు, స్నేక్ డ్రైవింగ్ పూర్తిగా నిషిద్ధం. శిరస్త్రాణం, సీటు బెల్టు తప్పనిసరి.
- బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా కాల్చటం నిషిద్ధం.
- ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే డయల్ 100కు సమాచారం అందించాలని విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ సూచించారు.

సంయమనం పాటిద్దాం...

నూతన సంవత్సర వేడుకల్లో సంయమనం పాటించాలని పోలీసు అధికారులు కోరుతున్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను ఖచ్చితంగా పాటించి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా పండగ చేసుకోవాలని కోరుతున్నారు. మద్యానికి దూరంగా ఉండాలంటున్నారు. పరిమిత వేగంతో ప్రయాణం చేసి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. కుటుంబ సభ్యులతో కొత్త ఏడాది జరుపుకొనేందుకు ప్రాధాన్యమివ్వాలని.. బంధుమిత్రులంతా కలిసి ఒకచోట చేరి సందడి చేయాలంటున్నారు.

– విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

వేడుక అదిరేలా...



అమరావతి నిండా పండగే

తమన్నా

మెహరిన్

తమన్నా, మెహరిన్, దేవీశ్రీ ప్రసాద్ సహా పలువురి రాక

2017కు వీడ్కోలు పలికేందుకు సన్నద్ధం

ఈనాడు, అమరావతి

కొత్త ఏడాది వేడుకలు జరిపేందుకు రాజధాని సిద్ధమైంది. విజయవాడ, గుంటూరు నగరాలను విద్యుత్తు దీపాలతో అలంకరిస్తున్నారు. ఇరు నగరాల్లోని హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లలో వేడుకలకు ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది రాజధాని వాసులతో కలిసి నూతన ఏడాది వేడుకల్లో పాల్గొనేందుకు పలువురు ప్రముఖులు ఆదివారం తరలివస్తున్నారు. టాలీవుడ్ కథానాయిక తమన్నా, మెహరిన్, కైరా దత్, సంపూర్ణేష్‌బాబు, బిగ్‌బాస్ హరితేజ, సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. వీరితో పాటు పలువురు టాలీవుడ్ ముద్దుగుమ్మలు, కళాకారులు, గాయకులు రాజధాని అమరావతి ప్రాంతంలో సందడి చేయనున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు పున్నమిఘాట్ వద్ద జరిగే వేడుకల్లో పాల్గొంటారు.

2017 ఏడాదికి ఘనంగా వీడ్కోలు పలికి.. 2018 ఏడాదిని స్వాగతించేందుకు యువత ఇప్పటికే సన్నద్ధమయ్యారు. ఇరు నగరాల్లో ఎక్కడెక్కడ వేడుకలు జరుగుతున్నాయో తెలుసుకునే పనిలో ఉన్నారు. హాయ్‌ల్యాండ్, విజయవాడ క్లబ్ సహా మరికొన్ని ప్రాంతాల్లో జరిగే వేడుకల్లో పాల్గొనేందుకు ప్రవేశ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో జోరుగా విక్రయిస్తున్నారు. మరికొన్ని చోట్ల ఉచితంగానే వేడుకలను ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి 7 గంటల నుంచి ప్రారంభించి అర్ధరాత్రి 12 గంటల వరకూ ఈ వేడుకలు సాగనున్నాయి. అప్పటి వరకూ ఆటాపాటా, డీజేల మధ్య ఉత్సాహంగా గడిపేందుకు, ఆహారం, వచ్చే సెలబ్రిటీల ఆధారంగా టిక్కెట్ ధరలను ఒక్కరికి, జంటకు వేర్వేరుగా రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకూ నిర్ణయించి విక్రయిస్తున్నారు.



హరి తేజ



సంపూర్ణేష్ బాబు

ఎక్కడెక్కడ వేడుకలు..

- మంగళగిరిలోని హాయ్‌ల్యాండ్‌లో ది బ్లాస్ట్ 2018 పేరుతో వేడుకలు ఏర్పాటు చేశారు.

పున్నమిఘాట్‌లో కృష్ణా నది పక్కనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తమ కుటుంబాలతో కలిసి నూతన ఏడాది వేడుకలను జరుపుకొంటారు. బయటి వాళ్లకు ప్రవేశం ఉండదు. గత ఏడాది నుంచి ఇక్కడ ఉన్నతాధికారులు వేడుకలు చేసుకుంటున్నారు. రాత్రి 8 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు అధికారులు, వారి కుటుంబ సభ్యులు ఇక్కడే గడుపుతారు. గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పలువురు మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈసారి కూడా పున్నమి ఘాట్ పక్కనే పచ్చదనంతో అభివృద్ధి చేసిన లాన్‌లోనే వేడుకలు ఏర్పాటు చేస్తున్నారు.

రాజధానిలో సందడి చేయనున్న సెలబ్రిటీలు

టాలీవుడ్ అందాల కథానాయిక తమన్నా నృత్యాలతో అలరించబోతోంది. తమన్నాతో పాటు మరో కథానాయిక మహానుభావుడు, జవాన్ ఫేం మెహరీన్ సందడి చేయనుంది. బాలకృష్ణ పైసా వసూల్ సినిమా హీరోయిన్ కైరా దత్ కూడా వీరిద్దరితో కలిసి పాల్గొంటోంది. వీరితో పాటు హాస్యనటుడు సంపూర్ణేశ్‌బాబు, బిగ్‌బాస్ ఫేం హరితేజ, యాంకర్ రవి, మరికొందరు హాస్యనటులు వస్తున్నారు.

- తాడేపల్లిలోని విజయవాడ క్లబ్‌లో జరిగే ఆదివారం వేడుకల్లో పలువురు సెలబ్రిటీలు పాల్గొంటున్నారు. సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్ తన బృందంతో కలిసి ఇక్కడ ప్రదర్శన ఇస్తున్నారు. ఈ మ్యూజికల్ నైట్‌లో సింగర్లు మనీష్, పృథ్వీ, సాగర్, సమీర్ భరద్వాజ్ తదితరులు పాల్గొంటున్నారు. సినిమా నృత్య దర్శకుడు సత్య మాస్టర్ తన బృందంతో వేదికపై ప్రదర్శన ఇస్తాడు. టాలీవుడ్ కథానాయిక జరీనా, యాంకర్ మేఘన సందడి చేయనున్నారు.
- విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో ఇల్యుమినేట్ న్యూ ఇయర్ పార్టీ పేరుతో వేడుకలు ఏర్పాటు చేశారు. రాత్రి 7 గంటల నుంచి 12.30 వరకూ ఆడిపాడేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.
- గన్నవరం విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఎబి కన్వెన్షన్ సెంటర్‌లో బ్లిస్ 2018 పేరుతో వేడుకలు జరుగుతున్నాయి. డీజే, నృత్యాలు, ఫుడ్ అన్నీ ఏర్పాటు చేస్తున్నారు.
- విజయవాడ మెట్రో పాలిటన్ హోటల్‌లో న్యూ ఇయర్ బాస్ 2018 పేరుతో వేడుకలు ఏర్పాటు చేశారు. డీజే హ్యారీ ప్రదర్శన ఉంటుంది.
- పటమటలోని ఛాంబర్ హౌస్‌లో నయా పార్టీ 2018 వేడుకలు జరగనున్నాయి.
- బందరు రోడ్డులోని రిలయన్స్ ట్రెండ్స్‌కు సమీపంలోని వి కన్వెన్షన్‌లో అమరావతి న్యూ ఇయర్ బాస్ 2018 వేడుకలు జరగనున్నాయి.



కైరా దత్

దేవిశ్రీ ప్రసాద్



సంకల్పం అంటే సరిపోదు..!

ఆరంభ శూరత్వమే అనే సామెత విన్నారుగా.. ఇది కొత్త సంవత్సరం రాబోతున్న తరుణంలో . ఏదో ఒక విషయంలో సంకల్పం తీసుకోవటం.. అమలు చేయటంలో విఫలమవటం.. ఇలాంటి వారి విషయంలో ఇది కచ్చితంగా సరిపోతుంది. కొత్త సంవత్సరం బాగా చదవేస్తాను.. రోజు జిమ్‌కు వెళ్తాను.. డిసెంబర్ 31తో ఆఖరు.. ఇక మద్యం.. సిగరెట్టు మాటే ఎత్తనని చుట్టు పక్కల వారు, మనకు తెలిసిన వారు అంటుంటారు. ఎవరో ఎందుకు మనం కూడా ఏదో ఒక విషయంలో ఇలాగే అనుకొని ఉంటాము. కానీ ఆ నిర్ణయాల అమలులో మాత్రం అత్యధికులు చతికిలపడిపోతుంటారు. కొందరు గంటల వ్యవధిలోనే తిరిగి పాత అలవాట్లను ప్రారంభిస్తుంటే.. ఇంకొందరు అతికష్టం మీద కొన్ని నెలలు వాటికి దూరంగా ఉంటున్నారు. ఇలా నిర్దేశించుకున్న సంకల్పానికి కట్టుబడి ఉండేది కేవలం పదిశాతమే అంటున్నారు నిపుణులు.

– ఈనాడు డిజిటల్, విజయవాడ

ఆరంభ శూరత్వం.. కానియొద్దు..!

ఆచరణతోనే లక్ష్యాలు సాధ్యం

విజయం వైపు అడుగులు వేయాలి

మద్యంతో ప్రమాదం..

సరదాగా ప్రారంభమైన మద్యం మహమ్మారీ ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది. సమాజంలో జరుగుతున్న సగం నేరాలు, రోడ్డు ప్రమాదాలకు కారణం ఇదే అంటే అతిశయోక్తి కాదు. కొత్త సంవత్సరం వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆఖరి సారిగా డిసెంబరు 31 తాగి.. జనవరి 1 నుంచి మానేస్తాను అని చెబుతుంటారు. ఇలా చెప్పిన వారిలో వందలో పది మంది కూడా మాటకు కట్టుబడి ఉండరు. దీనికి కారణం ఈ అలవాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మానేయాలని అనుకున్నా.. రోజు తాగే సమయానికి లాగుతూ ఉంటుంది.

ఇలా చేస్తే మేలు..

మద్యం ఎక్కువ మందికి యుక్త వయసులోనే అలవాటు అవుతుంది. కళాశాల స్నేహితులు, కంపెనీలో సహోద్యోగులతో సరదాగా ప్రారంభమవుతుంది. ఇలాంటి వారు వెంటనే నిర్ణయాలు తీసుకుంటే మానేసేందుకు అవకాశం ఉంటుంది. నిత్యం తాగే వారు అయితే వైద్యుల సలహాతో నిర్ణయం తీసుకోవాలి.. అవసరమైన మందులు, చికిత్స తీసుకుంటూ మానేయాలి.




ధూమపానానికి దూరం..

యువత పొగతాగడాన్ని ఫ్యాషన్‌గా భావిస్తోంది. కానీ ఈ అలవాటు కారణంగా ఊపిరితిత్తులు.. ఎముకులు దెబ్బతింటాయి. శరీరానికి పటుత్వాన్ని ఇచ్చే వెన్నుముక కూడా వంగిపోతుంది. దీనిలో 4 వేల రకాల రసాయనాలు ఉంటాయి. ఇంట్లో పొగతాగే వారు ఉంటే..పిల్లలకు, గర్భిణులకు మరింత హాని చేస్తుంది.



ఇలా చేస్తే..

కొత్త సంవత్సరం నుంచి పొగాకు జోలికి వెళ్లొద్దనుకుంటే గట్టిగా నిర్ణయించుకోవాలి. అందుబాటులోని ఆధునిక వైద్యంతో ఈ అలవాటును వదిలించుకోవచ్చు. చూయింగ్ గమ్స్, శరీరానికి అతికించే స్టిక్కర్లు ఇతరత్రా వైద్య చికిత్సల ద్వారా మానవచ్చు. కాల్షియం దండిగా ఉండే పదార్థాలు తినడం వల్ల ఎముకలు దృఢంగా ఉండేలా చూసుకోవచ్చు.



వ్యాయామం.. ప్రాణాధారం

రోజూ వ్యాయామం చేయాలని ప్రతి ఒక్కరూ అనుకునే మాట. దాన్ని ఆచరణలో పెట్టటంలో ఎక్కువ మంది విఫలమవుతుంటారు. ప్రస్తుత జీవనశైలిలో ఆనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే రోజులో కాసేపు శరీరక శ్రమ చేయాల్సిందేనని వైద్యులు చెబుతున్నారు. లేకుంటే అధిక బరువు, ఒత్తిడి, రక్తపోటు, కీళ్ల, కండరాల నొప్పులు తదితర వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

ఇలా చేస్తే..

రోజు కాసేపు వ్యాయామం చేస్తే.. శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీన్ని అమలు చేయడం అంత కష్టమేమి కాదు. కాస్త బద్ధకాన్ని వీడితే సరిపోతుంది. ఏ వ్యాయామం అయినా ఒక్కసారిగా చేయకూడదు. అలా చేయడం వల్ల నొప్పులు వస్తాయి. ఫలితంగా రెండు రోజులకే అటకెక్కుతుంది. ప్రతి దాన్ని చిన్నగా ప్రారంభించాలి. దీంతో పాటు ఇంట్లో పనులు, తోట పని, నడక తదితర పనులు కూడా చేయొచ్చు.

ఒత్తిడిని జయించాలంటే..

నగరంలో అందరూ ఎదుర్కొనే సమస్య ఒత్తిడి. వృత్తి, వ్యక్తి గతంగా చాలా మందికి ఇది సాధారణమే. దీనికి తలొగ్గితే అంతే సంగతులు. ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు తప్పటడగు వేయిస్తాయి.

ఇలా చేస్తే..

ఒత్తిడిలో కూడా విజయవంతంగా పనిచేసేందుకు సదా సిద్ధంగా ఉండాలి. రోజూ కాస్త వ్యాయామం, ఇష్టమైన సంగీతం వినడం, వారానికి ఒకసారి కుటుంబంతో కలిసి సరదాగా గడపడం చేయాలి. మంచి పుస్తకం చదవడం, నచ్చిన సినిమాలు చూడటం, ఇష్టమైన వ్యక్తులు, బాల్య స్నేహితులను కలిసి రావడం, వారి మంచి చెడ్డల్లో పాలుపంచుకోవడం వల్ల ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.



చదువులు మరవొద్దు..

యువత ఇప్పటి వరకు బాగా ఎంజాయ్ చేసి.. జనవరి నుంచి బాగా చదివి మార్కులు తెచ్చుకుందాం అనుకుంటారు. మరికొందరు ఇంకా చాలా రోజులు ఉన్నాయి కాదా అనుకుంటూ మళ్లీ పాత పద్ధతిలో నడుచుకుంటారు. తీరా పరీక్షలు దగ్గరకు వచ్చే సరికి ఒక్కసారిగా పుస్తకాలన్నీ ముందు వేసుకొని వాటితో కుస్తీ పడుతుంటారు. దీంతో పరీక్షల్లో మార్కులు తగ్గడం, సబ్జెక్టులు తప్పటం జరుగుతోంది.


ఇలా చేస్తే..

చదువు విషయంలో వాయిదాలు వేయటం మానాలి. ఎప్పుడు చెప్పిన పాఠ్యాంశాలను అప్పుడే చదువుకోవాలి. పాఠ్యాంశం విన్నప్పుడు అర్థమైనంత సులభంగా కొంతకాలం తర్వాత చదివితే అర్థం కాదు. ఉద్యోగాలకు శిక్షణ తీసుకుంటున్నవారు నిరంతరం చదువుతూనే ఉండాలి.



ఆరోగ్యంపై శ్రద్ధ

రోడ్డుపై ఆకర్షణగా కనిపించిన ప్రతి పదార్థాన్ని తింటుంటారు. అది మంచిదా..కాదా.. శుభ్రత ఉందా.. ఆరోగ్యానికి హాని చేస్తుందా అనే విషయాలు అప్పుడు గుర్తుకు రావు. సరైన ఆహార నియమాలు పాటించకుంటే ఊబకాయం బారినపడటం ఖాయం. లావు అయిన వారందరూ నూతన సంవత్సరం సందర్భంలో కొత్తగా సంకల్పం తీసుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తూ సన్నబడాలని అనుకుంటారు.



ఇలా చేస్తే..

మితంగా తినాలి. తినే పదార్థంలో క్యాలరీలు తక్కువగా, పోషకాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బాగా శుద్ధి చేసినవి వదిలేసి, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండేవి తినాలి. రోజుకు కనీసం 2–3 లీటర్ల నీరు తాగాలి. అది ఒకసారి కాకుండా రోజు మొత్తం అప్పుడప్పుడు తాగాలి.

ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

– కోనేరు హంపి, అర్జున అవార్డు గ్రహీత, చెస్ గ్రాండ్ మాస్టర్



జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు కచ్చితమైన నమ్మకంతో ముందుకెళ్లాలి. విద్యార్థులు మంచి మార్కులు రాలేదని చదువు పట్ల ఆసక్తి చూపకపోవటం చూస్తుంటాం. ఇలాంటి వారికి ప్రేరణ అవసరం. ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే తప్పక రాణిస్తారని చెప్పాలి. నాకు 2002లో గ్రాండ్ మాస్టర్ టైటిల్ వచ్చాక..ఓ టోర్నీలో ఓటమి చెంది ఎక్కువ పాయింట్లు కోల్పోయా. అందుకని నిరుత్సాహ పడలేదు. ఒక స్థానానికి చేరుకున్న తర్వాత ఆ స్థానాన్ని నిలబెట్టుకోడానికి గతంలో కంటే ఎక్కువగా శ్రమించాలని గ్రహించా. జాతీయ పురుషుల 'బి' చెస్ పోటీలో తలపడి టై బ్రేక్‌లో రజత పతకం గెలిచి..జాతీయ చెస్ 'ఎ' ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించాను. జాతీయ జట్టుకు నేరుగా ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉన్నప్పటికీ.. కింద స్థాయి నుంచి రాణించాలనే ఉద్దేశంతో ఆడాను.

లక్ష్యాలను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలి

– కృష్ణకుమారి, మానసిక నిపుణురాలు

చాలామంది సంకల్పం తీసుకునే విషయంలో చేసే తప్పేంటంటే కొండంత వాటిని నిర్దేశించుకోవటమే. ఫలితంగా ప్రారంభంలోనే ఆపేస్తారు. మనం నిర్దేశించుకున్న లక్ష్యం మనపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకోవాలి. ఏ వ్యసనాన్ని ఒక్కసారిగా మానేయడం కుదరని పని. ముందు కొన్ని రోజులు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవాలి. దాన్ని సాధించాక మరికొన్ని రోజులు పెట్టుకోవాలి. ఇలా గడువు పెంచుతూ పోవాలి. క్రమేపీ దానిపై ఉండే ఆసక్తి తగ్గి అలవాటుకు పూర్తిగా దూరమయ్యే అవకాశం ఉంటుంది. వ్యాయామం, ఆరోగ్యం లాంటి విషయాల్లో సాధించే వరకు వెనకడుగు వేయకూడదు.

EENADU CLASSIFIEDS

అమరావతి | ఆదివారం 31 డిసెంబరు 2017



INDEX

AGRIBUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

AUTOMOTIVE


VEHICLES FOR SALE

బస్సు అమ్మకమునకు కలదు. *2014 మోడల్ TATA (టాటా) బస్సు మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మబడును. ✆ 99896 86537, 91009 87908.*

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

Hyundai I10, 1.2 Magna (2009) For Sale, 47000km, Single User. Only Direct Purchaser Contact: 9440087461.


2011 Innova V Version 8 Seater ★ 2014 Eartiga ZDI ★ 2016 Brezza 20000 KM ★ Honda City (D) 5000 KM 2016 ★ Innova 2014 ✆ 98483 50155



2015 మోడల్, 12 సీట్లు గల మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న ఐచర్ ఏసి బస్సు అమ్మకమునకు కలదు. సంప్ర: 93462 27282, 95733 38995.


2005 మోడల్ ఇన్నోవా టూపెండ్ ఫ్యాన్సీ నెంబర్ (AP 28 BC 2345) 2,95,000 KM సిల్వర్ కలర్ మంచి రన్నింగ్ కండీషన్‌తో అమ్మకం ✆ 99481 49111.

చంటి కార్స్ మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ★ మా వద్ద అన్ని రకముల కార్లు అమ్మబడును & కొనబడును. ★ బ్యాంక్/ ప్రైవేట్ ఫైనాన్స్ సౌకర్యం. మెట్రో దగ్గర మొఘల్‌రాజ్‌పురం, విజయవాడ ✆ 98664 47090, 98665 57090.



DRIVING SCHOOLS

అమ్ములు స్మూటీ *డ్రైవింగ్ స్కూల్. 2 +4 వీలర్ నేర్పించబడును. Swift Dezire A/C కార్లలో మీ ఇంటివద్దనే డ్రైవింగ్ నేర్పించబడును. ✆ 93939 37780, 98853 65786.*



BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

"సుమన్" బ్రాండ్ వెర్మిసెల్లీ, మసాలాలు, మిర్చి, ధనియా పౌడర్స్, ఇంగువ మొ॥ 100 రకములు అమ్ముటకు సూపర్ టాకిస్ట్ & డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 85198 91155/ 8367672292, HYD.

TV11 న్యూస్ ఛానల్ డెవలప్‌మెంట్ కొరకు సీమాంధ్రలో ఫైనాన్షియల్ పార్టనర్ కావలెను. ఆసక్తి ఉన్నవారు మాత్రమే ✆ 9390888606/ 8142322214

BUSINESS OFFER

ఆటో కన్సల్‌టెన్సీ *70 వేలు నుండి ఇన్‌వెస్ట్‌మెంట్ మంచి ఆదాయం 100% సెక్యూరిటీ 10-12 అమౌంట్ బైబ్యాక్ గ్యారంటీ సంప్ర: ✆ 96420 08549.*

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

ఇబ్రహీంపట్నం హోటల్ పలగానిలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్, 1st ఫ్లోర్‌లో ఫ్యామిలీ రెస్టారెంట్ విత్ ఫర్నీచర్‌తో లీజుకు ఇవ్వబడును. 8000 S.Ft ✆ 98481 14848.

Bosch కంపెనీ కొరకు కృష్ణాజిల్లా ఏరియాల వారీగా ఫ్రాంచైజీస్ కొరకు సంప్రదించగలరు. ✆ 94405 36040, 92914 48899.

PACKERS & MOVERS

మీరు ఇల్లు మారాలంటే అమ్ములు ప్యాకర్స్ & మూవర్స్. ప్యాకింగ్/లోడింగ్/ అన్‌లోడింగ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఏ ప్రాంతానికైనా సరే సంప్ర॥ *✆ 96662 49249, 90520 16555.*

Sri Saibaba Packers & Movers. ★★ Packing & Shifting all over India. Daily: Hyd, Chennai, VZG, Mumbai, Delhi. ✆ 97030 92383, 94407 41749.

Model Packers & Movers House hold articles packing loding unloding all over India. ✆ 9248090555, 9848474087.

Happy Packers & Movers Household articles packing loading, unloding transportation allover India. ✆ 9912697918, 9963255888.

CAPITAL PACKERS & MOVERS. The Professional in Household Goods Shifting Local/ All over India. Cell: 98487 51668, 94924 83851, 73866 77158.

Zeepackers786@gmail.com Express Service ★ Door 2 Door Hyd. 040-24027786, 0866 2547786 VZA. Minivans Trucks, Daily ✆ 94930 57786.

Chowdary Packers & Movers. Solution for Packing, Moving of House hold Goods. ✆ 98481 11998, 98481 10155, 6645952, 6645962, 2484186.

Sri Balaji Packers & Movers ★★★ House Hold Articles Packing & Shifting All Over India Cont: ✆ 98481 96622, 6696622.

A to Z Packers & Movers ★★ House Hold Articals Packing & Shifting Local, All Over India. Cont: ✆ 93470 67552, 89777 73357.

BUILDING & CONSTRUCTION

మీ ఇంటిని *& ఇతర ఏకట్టడాలైన కాంట్రాక్ట్ పద్ధతిపై కట్టించి ఇవ్వబడును. ఆయుష్ హాస్పిటల్ దగ్గర 2 BHK & 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. ✆ 97034 19192.*

మీ యొక్క ఇళ్ళు, ఫ్లాట్స్, బాత్‌రూమ్ లీకేజి, స్లాబ్స్, పగలుకొట్టకుండా 100% చేయబడును. టైల్స్, ప్లంబింగ్, ఫ్లోరింగ్, శానిటరి పెయింటింగ్ వర్క్సు చేయబడును. ✆ 88855 43328, 90003 35938.

సివిల్ సెంట్రింగ్ రాడ్ బెండర్స్ అనుభవం గల మేస్త్రీలు - లేబర్ మేస్త్రీలు బిల్డింగ్ వర్క్సు కొరకు కావలెను. ✆ 97003 72927, 81870 73060.

సాయికిరణ్ కన్‌స్ట్రక్షన్స్ ★ అపార్ట్‌మెంట్స్ హౌస్ కన్‌స్ట్రక్షన్స్, ఇండస్ట్రియల్ షెడ్స్, రోడ్స్, వాటర్ ప్రూఫింగ్ ప్లాన్స్, ఆల్ అప్రూవల్స్ కొరకు. ✆ 79810 48887, 83090 74575.

ARCHITECT & ENGINEERS

మీ(మా) ఆలోచనా విధానానికి 100% వాస్తునసరించి మీ బిల్డింగ్, అపార్ట్‌మెంట్, కాంప్లెక్స్ ప్లాన్సు కొరకు R.K. Associates ✆ 94401 23400.

ఈశ్వర్ అసోసియేట్స్ Govt. లైసెన్స్‌డ్ ఇంజినీర్‌చే మీ బిల్డింగ్ ప్లాన్స్ VMC & CRDAలో అప్లై చేసి తక్కువ రేటుకే క్వాలిటీగా కట్టబడును. ✆ 89777 71989.

WATER PROOFING

సురక్షా వాటర్ *ప్రూఫ్ సొల్యూషన్స్ స్లాబ్ క్రాక్స్ బాత్‌రూమ్స్ వాల్ క్రాక్స్, వాటర్ ట్యాంక్స్ కప్‌బోర్డులో చెమ్మలు వాటర్ లీకేజ్ డిటెక్టర్ ద్వారా ఏసమస్య అయినా అరికట్టబడును. ✆ 95814 13311.*

101% వాటర్‌ప్రూఫింగ్ *సివిల్ ఇంజినీర్ పర్యవేక్షణలో అత్యాధునిక పవర్ మెషిన్ ద్వారా ఇంటి కప్పులు, ఫ్లోరింగ్‌లు, బాత్‌రూమ్‌లు (పగల కొట్టకుండా) 20 సం॥ అనుభవం. ✆ 99124 71999, www.water-proofing.in*

త్రిపుర Leak-Lock వర్క్సు L&T టెక్నీషియన్‌చే ఏపాక్సి మెటీరియల్స్ కెమికల్స్‌తో బాత్‌రూమ్ టైల్స్, గ్రానైట్స్ పగులగొట్టకుండా సెల్లార్స్, వాటర్ ట్యాంక్ లీక్స్, వాల్‌క్రాక్స్, ఫ్లోరింగ్స్, వాటర్ లీకేజీలు చమ్మలు రాకుండా సివిల్ వర్క్సు అన్నీ చేయబడును. ✆ 92933 33999.

గృహములోని బాత్‌రూమ్స్ పగలగొట్టకుండా శ్లాబ్స్, వాటర్ ట్యాంక్స్, గోడపగులు అత్యాధునిక పద్ధతుల ద్వారా వెంటనే నివారించబడును. ✆ 94921 69483.

గోడ చమ్ములు, స్లాబ్ లీకేజి, వాటర్ లీకేజి, వాల్‌క్రాక్స్, బాత్రూమ్సు లీకేజీ అత్యాధునిక పద్ధతిలో గ్యారంటీగా సరిచేయబడును. ✆ 70755 59897.

లీకేజి సమస్యలా 15 సం॥ల అనుభవంతో మీ గృహములోని బాత్రూమ్ స్లాబ్ లీకేజిని అత్యాధునిక పద్ధతుల ద్వారా సత్వరమే నివారించబడును. సంప్ర ✆ 95817 33666, 95533 07221.

BEAUTY / PERSONAL CARE

A/C వీనస్: కుసుమ ఈTV2 సఖీ & ఈనాడు వసుంధర ఫేమ్. ఒబేసిటి, లేజర్, స్కిన్ & హెయిర్ ట్రీట్‌మెంట్స్‌పై 100% రిజల్ట్స్ గ్యారంటీ. పూర్తి బ్యూటీ డిప్లొమా కోర్సు గలదు. గాయత్రినగర్, Ist లైన్, బెంజి సర్కిల్ (Govt. Cer) ✆ 92464 14952.

COMPUTER

Computers & Laptops Servicing at your doorsteps Rs. 200/- Only. We buy Old Computers and Laptops also. ✆ 99498 64666.

Doorstep Computer Service. Sale & Service Desktops, Laptops, Printers Buying & Selling Work (or) Notworking. ✆ 81792 68999.

COMPUTER EDUCATION

ANIMATION

DTP- 3 వేలు, గ్రాఫిక్ డిజైనింగ్ 8 వేలు, వెబ్ డిజైన్ - 15 వేలు, VFX - 90 వేలు, ఇంటర్ CGA, B.Sc, విజువల్ కమ్యూనికేషన్ VJA. ✆ 88858 44599.

EDUCATION

For Discontinued. 10th/ Inter,B.A/ B.Com/ B.Sc/ M.Sc/ MA/ Diploma/ B.Tech/ MBA/ MCA. Rajiv Academy, Since 33Yrs. NTR Circle Vja. ✆ 93927-62257/ 96189-41525

Core & Adv.Java by Mr. Surya 10+ Yrs. Real Time Faculty 4 Weeks (Sat & Sun- 50 Hrs.) Batch Starts: 05-01-2018. ✆ 83412 62728.

TUITIONS

Tution Available for All Computer Science Subjects, Home Tution Also Contact. ✆ 82976 55657, 98853 81142.

SPOKEN ENGLISH

ఫీజు వాపసు: 2 నెలల్లో ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోతే, శ్రీ శ్రీనివాస స్పోకెన్ ఇంగ్లీష్/హిందీ. తెలుగు, హింది & ఇంగ్లీష్ వ్రాయటం, చదవటం. హోమ్ ట్యూషన్స్. ✆ 81214 45445.

COACHING CENTRES

ASK డిఫెన్స్ అకాడమి, VJA కమాండర్ అరుణ్‌గారి ఆధ్వర్యంలో "ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాలకు" ఆన్‌లైన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ 29, 30, 31-12-17 జరుగును. క్వాలిఫై అయినవారికి ఉచిత కోచింగ్. ✆ 83096 87166.

SPOKEN HINDI

Within 30 Days 100 Guarantee for all age Groups. Free Demo Bandar Road, Eluru Road, Bhavanipuram, Govt. Press. ✆ 98495 42456.

HOME TUITIONS

For Physics Home Tuitions (For NEET, Mains & IPE) Please Contact: 91002 34141.

Priya Home Tuitions: Maths Excellent Coaching for 6th to 10th (S&C), Inter - IPE, EAMCET, IIT - JEE (M&A) Please Contact: 93479 28272.

Physics & Chemistry సబ్జెక్టులకు NEET, IIT & Inter, Bipc లాంగ్‌టర్మ్ విద్యార్థులకు సీనియర్ లెక్చరర్స్‌తో విద్యాబోధన. ✆ 98663 24681.

మోక్ష హోమ్‌ట్యూషన్స్: LKG to PG EAMCET, B.Tech, NEET, IIT, JEE, CA- CPT, Inter Tutions. కంప్యూటర్స్ ఆల్ హోమ్‌ట్యూటర్స్‌కు. ✆ 91601 41423.

KCR హోంట్యూషన్స్: L.K.G. to P.G; EAMCET, NEET, JEE, IIT, E&H ఆల్ హోంట్యూటర్స్ కావలెను. (LKG to PG) ✆ 99086 64214.

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

HAND WRITING COURSE

మీ పిల్లల (3rd - PG స్టూడెంట్స్) అందమైన చేతిరాత కొరకు హ్యాండ్‌రైటింగ్‌లో అంతర్జాతీయ అవార్డు (USA) పొందిన T.వినోద్ గారి సండే క్లాసులలో చేర్పించండి. ✆ 99486 21680.

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

ప్రభాస్ కాలేజి VJA: Distanceలో B.A., B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLIS, MLIS. యూనివర్శిటి ఫీజు Exams : May-2018, Ph: 2532525, 94418 02525.

FINANCIAL SERVICES

Services are Available. IT Returns & Advises GST, Labour DIC - MSME REG, Pan Card Computer Accounts. ✆ 86393 18503.

INSURANCE

LIC, Whole Life Endowment, Guaranteed 100 Years Pension,Child Education, Marriage Plans Avilable, Gupta ✆ 98855 81774

SHARES

Lowest Brokerage: 6000 per year Brokerage Plan in NSE/MCX. 10 days Trading class. Fortune Ramu. 720 720 4400.

FOOD & RESTAURANT

CATERING SERVICES

"మీ ఇంటి వద్దకే" నోరూరించే శాఖాహార భోజనం. అనుభవజ్ఞులైన వంటవారిచే తయారు. లయన్-TVKS శాస్త్రి, హిమబిందు (క్యాటరర్స్) డైలీ మీల్స్. ✆ 93921 44299, 81433 44299.

HEALTH CARE

YOGA & MEDITATION

సిద్ధయోగి శ్రీనాగేశ్వరమహర్షి గారి శివ సిద్ధి కుండలినీ, కాయసిద్ధి యోగా PDC-1, 3-1-18 నుండి సా॥ 6 - 8.30 దా॥ సుధామయి ✆ 98480 50178, 81060 22544.

HOME NEEDS



MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ *డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.*

మీ డోర్స్ & విండోస్‌కు ఇంపోర్టెడ్ మస్కిటో నెట్, కర్టెన్‌రాడ్స్ & కిచెన్ చిమ్నీ, Accessories ★ శ్రీవైష్ణవి ఇంటీరియర్స్, పంట కాలువ రోడ్, పటమట. ✆ 98487 50513, 98496 59869.

PEST CONTROL

చెదలు, బొద్దింకలు *మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.*

తరుణ్ పెస్ట్ ★ 25 సం. అనుభవం, 5 సం. గ్యారంటీ ★ వాసనలేని ★ మరకలుపడని బేయర్ కెమికెల్స్‌తో చెదలు ★ బొద్దింకలు నివారణ. ✆ 94940 02285/ 99516 07504.

ప్రియాంక పెస్ట్. 25 సం॥ అనుభవం, 5 సం॥ గ్యారంటీ వాసనలేని, మరకలు పడని ★ బేయర్ కెమికల్స్‌తో చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94924 82494, 93932 30136.

చెదల నివారణ సంస్థ Dr. Sarup's Pest Control Pvt. Ltd. 50 సం॥లు పూర్తి అనుభవం కల్గిన సంస్థ. ★ ఏలూరురోడ్డు, ✆ 99480 93509, 92917 01348, 0866 - 2435120.

INDUSTRY

MACHINERY FOR SALE

గం॥కి 1000 లీటర్ల కెపాసిటీ వాటర్ ప్లాంటు మిషన్, 3000 లీ. కెపాసిటీ స్టీల్‌ట్యాంకు, 2 TR, కూలింగ్ వాటర్ చిల్లర్ అమ్మకానికి కలదు. ✆ 83413 59999, 99123 13144.

PERSONAL CLASSIFIEDS

Thank You St. Jude EBB, EM, ED.

LOST

పల్లెపోగు మాణిక్యం అను నేను పటమట నుండి వస్తుండగా ఒరిజినల్ దస్తావేజు నెం. 3687/ 2010 పాస్‌బుక్ నెం. 727478 పోయినవి. దొరికినవారు తెలియజేయగలరు. ✆ 70369 57979.

దస్తావేజు నెం.లు: 6637/06; 176/01294/80; 6662/06; 1019/75; 3138/81; 4391/04 మరియు 4392/04 గల లింక్ ఒరిజినల్ దస్తావేజులు 16-12-2017వ తేదీన ఉ॥ 11.45 ని॥ ఆటోనగర్ ప్రాంతములో పోయినవి. కావున ఎవరికైనా దొరికినచో సంప్ర: యనమదల వెంకట సురేష్‌కుమార్. ✆ 99498 28577.

PERSONAL INTEREST COURSES

TAILORING CLASSES


జయ బ్యూటీ & టైలరింగ్ ఇన్‌స్టిట్యూట్ ★ మా వద్ద బేసిక్ టైలరింగ్ & మోడల్ బ్లౌజ్‌లు నేర్పబడును. ఉ॥, సా॥ క్లాసులు కలవు. అన్ని రకాల బ్యూటీ కోర్సులు నేర్పబడును. ✆ 96523 09860.

CHESS

Spark Chess అకాడమీ కోచింగ్ కొరకు పటమట, పోరంకి, S.N.పురం, భవానీపురం, బ్యాంక్ కాలనీ, కరెన్సీనగర్. ✆ 94935 01506.



EENADU THE ECLASSIFIEDS WAY


PEOPLE CARE

OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు, మంచాన వున్న వార్కి 24 గంII నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు,. ✆ 89779 27555, 94936 36855.

చేయూత ఓల్డేజ్ హోమ్ & హోమ్‌కేర్ సర్వీసెస్ విజయవాడ, వృద్ధులకు, మంచానవున్నవార్కి 24 గంII సేవలు & ఆయాలు/అటెండర్స్‌ను, మీ ఇంటికి పంపబడును. ✆ 88861 32555.

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గంII సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.


PET & PETS CARE

Beautiful TRI Colour Beagle Puppies for Sale. Only to Dog Loving Families Only seriously. Interested ✆ 96768 57489.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PAYING GUEST ACCOMN

50 సంII పైబడిన వృద్ధులకు అన్ని రకాల వసతులతో పేయింగ్ గెస్ట్ సదుపాయము కలదు. పెన్షనర్స్‌కు మాత్రమే. ✆ 96524 50286, 96421 51958.

GUEST HOUSE

Truffle Stays ★ Primium Service Apartments/Guest Houses (విడిదిఇల్లు) for Short & Long Stays. Near Hotel DV Manar, MG Road, Vijayawada. Cont: 93927 76666.

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకం ప్రతి ఇంటికి చేరేలా తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాధికారిక మిత్రలను ఏర్పాటు చేసిందని వెలుగు ఏపీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక మండల వెలుగు కార్యాలయాల్లో శనివారం గత నాలుగు రోజులుగా మండల సాధికారిక మిత్రలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఆర్పీలు జయశ్రీ, దివ్య, అరుణ, శ్రీలక్ష్మీలు అవగాహన కల్పించారు.

గుడివాడ

సమన్వయంతో ముందడుగు

సమష్టి కృషితో జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గుడివాడ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జనవరి 2వ తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని జన్మభూమి ప్రత్యేకాధికారి ఆర్డీవో ఎం.చక్రపాణి కోరారు. శుక్రవారం రాత్రి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన జన్మభూమి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రోజూ వార్డు, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఒక వేళ అక్కడికక్కడ పరిష్కరించేందుకు అవకాశంలేని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దారు అబ్దుల్ రహ్మాన్ మస్తాన్, ఎంపీడీవో జ్యోతి, ఎంపీటీసీ స్రవంతి, సర్పంచిలు కాకొల్లు రాజారెడ్డి, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ఎం.చక్రపాణి

2 నుంచి జన్మభూమి వార్డుసభలు : జన్మభూమి వార్డు సభలను జనవరి 2వ తేదీ నుంచి 11 వరకు నిర్వహించనున్నట్లు కమిషనర్ గోపాలరావు తెలిపారు. డీఈ పాత్రుడు, టీపీవో శేషగిరిరావు నేతృత్వంలో రెండు బృందాలు ప్రకటిత షెడ్యూల్ ప్రకారం వార్డుసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 2వ తేదీన 1, 2, 19, 20 వార్డుల్లో, 3వ తేదీన 3, 4, 21, 22 వార్డులు, 4వ తేదీన 5, 6, 23, 24 వార్డుల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 5వ తేదీన 7, 8, 25, 26 వార్డులు, 6వ తేదీన 9, 10, 27, 28 వార్డులు, 8వ తేదీన 11, 12, 29, 30 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించనున్నట్లు వివరించారు. 9వ తేదీన 13, 14, 31, 32 వార్డులు, 10వ తేదీన 15, 16, 33, 34వార్డులు, 11వ తేదీన 17, 18, 35, 36 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: 2018 జనవరి 2 నుంచి 11 వరకు జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నారు. 2వ తేదీన ఉదయం చంద్రాల, మధ్యాహ్నం అంగలూరు, 3న కుచికాయలపూడి, పోలిమెట్ల, శేరికల్వపూడి, 4న విన్నకోట, కూరాడ, చిత్రం, 5న చినగొన్నూరు, పురిటిపాడు, కౌతవరం, 6న డోకిపర్రు, మామిడికోళ్ల, 7న వడ్లమన్నాడు, 8న పెంజెండ్ర, కట్టవానిచెర్వు, 9న గాదేపూడి, ఉలవలపూడి, శేరిదగ్గుమిల్లి, 10న వేమవరం, వెణుతురుమిల్లి, 11న గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి గ్రామ సభలు నిర్వహించనున్నారు.

తల్లిదండ్రుల పట్ల బాధ్యతలను విస్మరించొద్దు

గుడివాడ, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల పట్ల యువత తమ బాధ్యతలను విస్మరించి వారికి మనోవేదన కలిగించవద్దని ఏఎన్నార్ కళాశాల పాలక కమిటీ కార్యదర్శి పర్వతనేని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఏఎన్నార్ డీఎడ్ కళాశాలలో 2017 సంవత్సర వీడ్కోలు, 2018 స్వాగతసభలో ఆయన పాల్గొని కేక్ కోసి ప్రసంగించారు. ప్రిన్సిపల్ బి.సుధీర్‌బాబు అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో అధ్యాపకులు గుడివాడ పవన్‌కుమార్, ఎంఎంముఖర్జీ, సీహెచ్ ప్రకాశ్, బి.సుభాషిణి, డి.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.



విద్యార్థినుల నృత్యం

బ్రహ్మోత్సవాలకు వితరణ

గుడివాడ, న్యూస్‌టుడే: జగన్నాథపురంలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు గుడివాడకు చెందిన ప్రవాసభారతీయులు బల్లెం వెంకటరాజారావు, ధనలక్ష్మి దంపతులు రూ.60వేలు వితరణగా ప్రకటించారు. శనివారం సంబంధిత మొత్తాన్ని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కామినేని బాబూరాజేంద్రప్రసాద్, ఈవో యార్లగడ్డ వాసులకు రాజారావు కుమార్తె డాక్టర్ రాధిక మాధవి అందజేశారు. ఆలయ ధర్మకర్తలు చీర్ల ప్రకాశరావు, దొండపాటి హనుమంతరావు, అన్నపురెడ్డి రామకోటేశ్వరరావు, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి కె.సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల నిర్వహణకు వితరణ అందజేస్తున్న రాధిక మాధవి

ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలగా జీఈసీ

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలగా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల(జీఈసీ) అవార్డు సాధించింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు సంయుక్తంగా ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పొట్లూరి రవీంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రాష్ట్రాల్లోని ఇంజినీరింగ్ కళాశాలల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించిన కళాశాలలకు ఏటా ఐఎస్‌టీఈ ఉత్తమ అవార్డులను అందజేస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని ఆదిత్య కళాశాలలో నిర్వహించిన 12వ ఐఎస్‌టీయూ ఏపీ, టీఎస్‌ల సంయుక్త సమావేశంలో ఈ అవార్డును ప్రకటించారు. జేఎన్టీయూ అనంతపురం ఉపకులపతి శ్రీనివాసకుమార్ చేతుల మీదుగా జీఈసీ ఛైర్మన్ డాక్టర్ వి.నాగేశ్వరరావు, కార్యదర్శి వి.సత్యనారాయణ, సహకార్యదర్శి రామకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవీంద్రబాబులు పురస్కారాన్ని అందుకున్నారు. అవార్డు బాధ్యతను మరింత పెంచిందని ఇదే స్ఫూర్తితో శ్రమిస్తామని ప్రిన్సిపల్ రవీంద్రబాబు, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్ వెల్లడించారు.



అవార్డు అందుకుంటున్న ఛైర్మన్ నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ, ప్రిన్సిపల్ రవీంద్రబాబు

29, 30 తేదీల్లో పాలిఫెస్ట్

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక ఏఏఎన్ఎం, వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జనవరి 29, 30 తేదీల్లో జాతీయ స్థాయి పాలిఫెస్ట్-2కె18ను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎస్ఎన్‌వీవీ.రామాంజనేయులు వెల్లడించారు. శనివారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన రిజిస్ట్రార్ చుండ్రు వెంకట్రామన్నతో కలసి మాట్లాడారు. కళాశాల వ్యవస్థాపకులు అడుసుమిల్లి అశ్వర్థనారాయణమూర్తి స్మారకార్థం ఈ ఫెస్టును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆటలపోటీలు, క్రీడలు, సాంకేతిక అధ్యయన పత్రాలు, నమూనాల సమర్పణ, సాంకేతిక క్విజ్, సాహిత్య, సాంస్కృతిక పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఫెస్ట్ కన్వీనర్ ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న రామాంజనేయులు, వెంకట్రామన్న తదితరులు

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

గుడివాడ, న్యూస్‌టుడే: మున్సిపల్ అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ ఆవరణలో విద్యార్థులకు రంగవల్లులపోటీలను నిర్వహించారు. 6 నుంచి పదోతరగతి విద్యార్థులకు రెండు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు అందజేశారు. పోటీల్లో జన్మభూమి, గొబ్బెమ్మల ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు కె.విజయ, ఎం.శ్రీలక్ష్మి వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ రూన్నీలక్ష్మి, ఉపాధ్యాయినులు కె.శివనాగేశ్వరి, ఎం.వెంకటకుమారిలు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న జన్మభూమి ముగ్గు

గుడివాడ

రైతుబజారులో కూరగాయలు ధరలు.. **గుడివాడ:** టమోట 10, వంకాయ 17, బెండ 26, పచ్చిమిర్చి 18, బీర 24, క్యాబేజి 12 క్యారెటు 36, దొండ 16, కాకర 20, బంగాళదుంప 12, ఉల్లిపాయి 39, గోరుచిక్కుడు 20, చిక్కుడు 28, దోస18, చేమదుంప 30, కంద 20, బీటురూటు 22, కీరదోస 12, బీన్స్ 32, క్యాప్సికం 42 ఏమైనా సమస్యలు ఉంటే రైతుబజారు ఎస్టేటు ఆఫీసర్ సెల్ నెంబరు 99482 05654, 73311 82249కు కాల్‌చేసి సంప్రదించవచ్చు.

బహిరంగ మలవిసర్జనతో అనారోగ్యం

అంబేడ్కర్‌నగర్ (గుడ్లవల్లేరు): బహిరంగ మలవిసర్జనతో అనారోగ్యాలు కలుగుతాయని డీఎల్పీవో ఆర్.విక్టర్ పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున స్థానిక అంబేడ్కర్‌నగర్, రైల్వేస్టేషన్ రహదారిలో పర్యటించారు. ఆరుబయట, రోడ్ల పక్కన మలవిసర్జనతో గాలి, నీరు, పరిసరాలు కలుషితమవుతాయని, తద్వారా అందరికీ అనారోగ్యం కలుగుతుందన్నారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న డీఎల్పీవో విక్టర్

ఈ సందర్భంగా పలువురు మహిళలు కాల్వగట్లు, పంచాయతీ స్థలాల్లో, రోడ్ల పక్క కుటుంబీకులకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కావడం లేదని దీని వలన తాము బయటకు రావాల్సి వస్తోందని వాపోయారు. దీనికి తాము ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చు ₹ 5 వేలతో మరుగుదొడ్డి నిర్మించుకునే నమూనా తయారు చేశామని, దీంతో సులభంగా, తక్కువ ఖర్చుతో మరుగుదొడ్డి నిర్మించుకోవచ్చునన్నారు. ₹ 5 వేల మొత్తాన్ని డ్వాక్రా సంఘాల ద్వారా అందజేస్తామని వివరించారు. బహిరంగ మలవిసర్జనపై పంచాయతీ అధికారులు గ్రామాల్లో అవగాహన పెంచాలని, నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ఉర్దూ ఉపాధ్యాయునికి సన్మానం

కౌతవరం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కౌతవరం ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన షేక్ ఇర్ఫానుల్లాకు రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా ఆయన్ను మండల విద్యాశాఖ అధికారులు, ఎస్ఎస్ఏ అధికారులు శుక్రవారం సాయంత్రం సన్మానించారు. ఎమ్మీవో శంకర్‌నాథ్, ఎస్ఎస్ఏ శ్యాం, ఉర్దూ డీఐ అలీరజా, ఏఎంవో సలార్, ముస్తాఫా, కో-ఆప్షన్ సభ్యులు సత్తార్, ఉర్దూ ఉపాద్యాయులు ఇర్ఫాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో కొత్త సంవత్సర వేడుకలు

గుడివాడ, న్యూస్‌టుడే: రవీంద్ర భారతి విద్యార్థులు సామాజిక స్పృహను మేలుకొల్పుతూ వృద్ధాశ్రమాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించటం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ జి.చిత్ర పేర్కొన్నారు. శనివారం మహిళా సంఘం నిర్వహిస్తున్న మమత వృద్ధాశ్రమం, ప్రియదర్శిని అనాథబాలికల ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. వృద్ధులకు నిత్యావసరసరుకులు, దుస్తులు, నగదును వితరణగా అందించారు. ఐఐటీ ఇన్‌ఛార్జి యు.రాము, ఏజీఎం శ్రీకాంత్, డీన్ సత్యచిత్ర, జోనల్ డీన్ డి.సుబ్బలక్ష్మి, జోనల్ ఇన్‌ఛార్జి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



అనాథ బాలలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

గుడివాడ, న్యూస్‌టుడే: మసీదు పరిచారకుడు మౌజన్ హత్య కేసులో బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని ముస్లిం నాయకులు షేక్ గౌస్, బాజీ, మౌలాలీ, మున్సిపల్ కో ఆప్షన్‌సభ్యుడు సర్ధార్‌బేగ్‌లు డిమాండ్ చేశారు. శనివారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజమండ్రిలో మసీదు పరిచారకుడుగా పనిచేస్తున్న మహ్మద్ ఫరూక్ (మౌజన్)ను హత్యచేయటం బాధాకరమన్నారు నాయకులు ఖాన్, కరీముల్లా, గాలీబ్ పాల్గొన్నారు.

సార్వా వరి కుప్పలపై జెండాలు!

వడ్లమన్నాడు (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని వడ్లమన్నాడులో సార్వావరికుప్పలపై రెవెన్యూ అధికార సిబ్బంది ఎర్రజండాలు పాతుతున్నారు. కొద్ది రోజుల కిందట ఆర్డీవో చక్రపాణి వీఆర్వోలకు సమావేశం నిర్వహించి కనీసం 10 శాతం కూడా నీటితీరువా శిస్తు వసూళ్లను చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసి మండలంలోని 14 మంది వీఆర్వోలందరికి మెమోలు జారీ చేశారు. 5,6 ఏళ్ల పాటు శిస్తులు కట్టని రైతులకు చెందిన వరికుప్పలపై ఎర్రజెండాలను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని వడ్లమన్నాడులో వీఆర్వో సనకా బాస్కర్ ఇలా రూ. 30-40 వేలకు పైబడి శిస్తు బకాయిలున్న రైతుల వరికుప్పలపై ఎర్రజెండాలు పాతుతున్నట్లు వివరించారు.

జగ్గయ్యపేట

భక్తిశ్రద్ధలతో రమణ భగవాన్ జయంతి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: అరుణాచల మహర్షి రమణ భగవాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివానందగురు ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, శ్రీగురుధామ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

2 నుంచి జన్మభూమి గ్రామసభలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలో వచ్చే నెల రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు. 2న గుమ్మడిదుర్రు, శివాపురం, 3న తోటచర్ల, వెంకటాపురం, 4న నవాబుపేట, 5న పెనుగంచిప్రోలు, 6న లింగగూడెం, సుబ్బాయిగూడెం, 7న అనిగండ్లపాడు, 8న శనగపాడు, వెంగనాయకునిపాలెం, 9న ముచ్చింతాల, కొళ్లికూళ్ల, 10 కొణకంచి, 11 ముండ్లపాడు గ్రామాల్లో సభలు నిర్వహిస్తామని చెప్పారు.

వత్సవాయి,న్యూస్‌టుడే: మండలంలో వచ్చే నెల రెండో తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి-మన ఊరు గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో జయచందర్ కోరారు. 2న కాకరవాయి, తాళ్లూరు, మాచినేనిపాలెం, 3న కంభంపాడు, వేములనర్వ, 4న ఆళ్లూరుపాడు, వేములనర్వ, 5న వత్సవాయి, దబ్బాకుపల్లి, 6న పెంటేలవారిగూడెం, పోలంపల్లి, 7న పోచవరం, గంగవల్లి, లింగాల, 8న ఇందుగుపల్లి, కన్నెవీడు, చిట్యాల, 9న భీమవరం, మక్కపేట, సింగవరం, 10న గోపినేనిపాలెం, చినమోదుగుపల్లి, పెదమోదుగుపల్లి, 11న దేచుపాలెం, మంగొల్లు గ్రామాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.


చిల్లకల్లు కూడలిలో అడ్డదిడ్డంగా నిలిపిన ఆటోలు


జగ్గయ్యపేట వెళ్లే రహదారి పైకి వచ్చిన ఆక్రమణలు

పేరుకే కూడలి

చిల్లకల్లులో రాకపోకలకు అవస్థలు పడుతున్న ప్రయాణికులు

ఆక్రమణలకు గురవుతున్న రహదారులు

చిల్లకల్లు(జగ్గయ్యపేటగ్రామీణం),న్యూస్‌టుడే

నిత్యం రద్దీగా ఉండే చిల్లకల్లు కూడలిలో నెలకొన్న సమస్యలతో స్థానికులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. 2009లో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఐదు రోడ్ల కూడలి అయిన చిల్లకల్లులో భారీ వాహనాల రాకపోకలకు వీలుగా అండర్‌పాసింగ్ బ్రిడ్జి నిర్మించారు. బ్రిడ్జి నిర్మించినా దానికి అనుసంధానంగా ఉండే ఐదు రహదారులను వెడల్పు చేయకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గుర్తులు పెట్టినా..

చిల్లకల్లు కూడలిలో ఐదు రోడ్లను వెడల్పు చేయడానికి గుర్తులు పెట్టారు. ఏడాది కింద జాతీయ రహదారి నిర్వహణ సంస్థ ప్రతినిధులు ఆక్రమణలు తొలగించి రహదారులు వెడల్పు చేయాలని నిర్ణయించినా ముందుకెళ్లలేదు.

కాలువలను సైతం ఆక్రమించి..

కూడలిలో జాతీయ రహదారి సంస్థ నిర్మించిన కాలువలను సైతం కొందరు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. చిల్లకల్లు నుంచి వైరా వెళ్లే రహదారిలో ఇరు వైపులా ఉన్న కాలువలపై పలు వ్యాపారాలు చేసేవారు ముందుకొచ్చి ఆక్రమించారు. విజయవాడ వైపు వెళ్లే సర్వీస్ రోడ్డులో కూడా కాలువ పైకి వచ్చి తోపుడు బండ్లు ఏర్పాటు చేశారు. వేదాద్రి, జగ్గయ్యపేట వెళ్లే రహదారులల్లో హోటళ్లు, వివిధ దుకాణాలు, బ్యాంక్ వద్ద వాహనాలు రహదారిపైనే నిలిపివేస్తున్నారు. రహదారిపై పార్కింగ్ లేకపోవడంతో ఆటోలు అడ్డగోలుగా నిలుపుతున్నారు. ట్రాన్స్‌పోర్టు కార్యాలయాలు అక్కడే ఉండటంతో లారీలను సైతం ఆపుతున్నారు.:

ప్రయాణికులకు ఇబ్బందులు

గతంలో పంచాయతీ కార్యాలయం ఎదురుగా బస్‌షెల్టర్ ఉండేది. వర్షం, ఎండ నుంచి ప్రయాణికులకు రక్షణ ఉండేది. కొందరు బస్‌షెల్టర్‌ని పూర్తిగా తొలగించారు. చిల్లకల్లు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, ప్రయాణికులు బస్‌షెల్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ మరుగుదొడ్లు కూడా లేవు. చిల్లకల్లు నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలో బస్‌షెల్టర్ ఏర్పాటు చేసినా ఉపయోగం లేకుండా పోయింది.

ఆక్రమణలపై దృష్టి సారిస్తాం

ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో రహదారి వెంట ఉన్న ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. ఐదు రోడ్ల కూడలిలో జాతీయ రహదారి నుంచి 25 మీటర్ల వరకు నిర్వహణ సంస్థ పరిధిలో ఉంది. కూడలిలో దాతల సహకారంతో మరుగుదొడ్లు, బస్‌షెల్టర్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు.

- సత్యనారాయణ, డీఈ

అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం

చిల్లకల్లు ఐదు రోడ్ల కూడలిలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. జాతీయ రహదారి నిర్వహణ సంస్థ ప్రతినిధులు ప్రజలకు ఉపయోగపడే అవసరాలను గుర్తించి ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలి.

- శ్రీరాంతాతయ్య, ఎమ్మెల్యే


వైరా-విజయవాడ వెళ్లే రహదారిలో పది అడుగులు ముందుకొచ్చిన కట్టడాలు


కాలువపై నిర్మాణాలు

పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి


మాట్లాడుతున్న శ్రీను

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పీఆర్సీ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డి. శ్రీను కోరారు. పెనుగంచిప్రోలులో శనివారం సంఘం మండల సమావేశం నిర్వహించారు. పీఆర్సీ ప్రకటించి ముడున్నరేళ్లు అయినా ఇప్పటికీ బకాయిలు చెల్లించకపోవడం విచారకరమన్నారు. కరువు భత్యం (డీఏ)ను రెండు దఫాలుగా ప్రకటించలేదని, దానిని కూడా వెంటనే అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి ప్రభాకర్, కార్యదర్శి పి. సునిల్‌కుమార్, మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాసరావు, బాణావత్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆందోళన

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: అర్హులందరికీ పింఛన్లు అందజేయాలని శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు ఆందోళన చేశారు. పార్టీ మండల కార్యదర్శి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసనలో పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి బాబు, గజ్జి పెద్దిరాజు, ధారా నాగేశ్వరరావు, దొర్నాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి అందజేత


అంగన్‌వాడీ కార్యకర్తలకు వంట సామగ్రి అందజేస్తున్న సర్పంచి లలిత

తక్కెళ్లపాడు(జగ్గయ్యపేటగ్రామీణం): మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు పంచాయతీ ఆధ్వర్యంలో వంట సామగ్రి అందజేశారు. పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి బాణావతు లలిత అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల మంజూరులో జన్మభూమి కమిటీల పెత్తనం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న మరుగుదొడ్ల మంజూరులో కూడా జన్మభూమి కమిటీలు పెత్తనం చేస్తున్నాయని వైకాపా రాష్ట్ర కార్యదర్శి సామినేని ఉదయభాను విమర్శించారు. పెనుగంచిప్రోలులో శనివారం వైకాపా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, వాటిని లబ్ధిదారులకు మంజూరు చేయడంలో జన్మభూమి కమిటీలు పెత్తనం చేయటం సిగ్గుచేటన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన అనంతరం ఇప్పటికి నాలుగుసార్లు జన్మభూమి సభలు నిర్వహించారని, వాటిలో ప్రజల నుంచి వచ్చిన ఎన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందో తెలిపాలని ప్రశ్నించారు. గతంలో నిర్వహించిన జన్మభూమి సభలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాల్లో సుబాబుల్ రైతులకు బకాయిలు చెల్లించలేదన్నారు. ప్రస్తుతం కర్ర కొనుగోలు చేసే వారే కరవయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, గూడపాటి శ్రీనివాసరావు, యింజం కేశవరావు, కంచేటి రమేష్, కాకాని హరి, ఏరువ వెంకటేశ్వరరావు, పెద్దబ్బాయి, కొల్లా రఘురామయ్య, మార్కపుడి గాంధీ, కాకాని పద్మ తదితరులు పాల్గొన్నారు.

శుద్ధి చేసిన నీటినే తాగాలి

గౌరవరం, రెడ్డినాయకతండా(జగ్గయ్యపేటగ్రామీణం), న్యూస్‌టుడే: కాచి చల్లార్చిన నీటినే తాగాలని సర్పంచులు పొట్టపొంగు బాబూరావు, గోవా రామకృష్ణ సూచించారు. ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా మండలంలోని గౌరవరం, బూదవాడ, రెడ్డినాయకతండా గ్రామాల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. గౌరవరంలో కార్యదర్శి మాధవి ఆధ్వర్యంలో తాగునీటి ట్యాంకులు శుభ్రం చేశారు. బావుల్లో క్లోరినేషన్ చేయించారు. బూదవాడ, రెడ్డినాయకతండా గ్రామాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ స్వామినాయక్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్వహణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కనగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ధర్మవరప్పాడు, బండిపాలెం, చిల్లకల్లు, అన్నవరం, గండ్రాయి, ముక్త్యాల గ్రామాల్లో తాగునీటి ట్యాంక్‌లను శుభ్రం చేయించారు. అనంతరం గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శులు జగ్గయ్య, శ్రావణ్‌కుమార్, సంక్రాంత్, సుబ్బారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శనివారం తాగునీటి శుద్ధి కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి చిన్నా, కమిషనర్ పి.రమేష్ పాల్గొన్నారు. పట్టణంలోని పలు రిజర్వాయర్ల వద్ద పారిశుద్ధ్య చర్యలు, రిజర్వాయర్‌లోని నీటి క్లోరినేషన్ వంటి కార్యక్రమాలను పర్యవేక్షించారు. డీఈ శశిధర్, ఏఈ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.


రెడ్డినాయకతండాలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

రెడ్డినాయకతండాలో ఉచిత వైద్య శిబిరం

రెడ్డినాయకతండా(జగ్గయ్యపేటగ్రామీణం),న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అంటువ్యాధులు రావని సర్పంచి పొట్టపొంగు బాబూరావు సూచించారు. మండలంలోని రెడ్డినాయకతండా గ్రామంలో శనివారం అల్ట్రాటెక్ సిమెంట్ కార్మాగారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యుడు భానుచందర్ ఆధ్వర్యంలో సుమారు 120 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

జగ్గయ్యపేట

మోటారు రిక్షా అందజేత

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక 18 వార్డుకి చెందిన కావేటి వెంకటేశ్వర్లుకు బీసీ కార్పొరేషన్ అందజేసిన రాయితీ రుణంతో కొనుగోలు చేసిన మోటారు రిక్షాను ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లెల కొండ, కౌన్సిలర్లు మారేపల్లి శౌరి, నాయకులు కావేటి కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లల బహూకరణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక వాసవీ క్లబ్ వితరణతో తయారు చేసిన 11 సిమెంట్ బల్లలను శనివారం పట్టణ అవసరాల నిమిత్తం ప్రతినిధులు బహూకరించారు. ఛార్టెడ్ అకౌంటెంట్ పెనుగొండ బదరీనారాయణ వీటిని అందజేశారు. మరో ఏడాది పాటు చిన్నం సీతారామకృష్ణ అధ్యక్షతన పాలకవర్గం కొనసాగాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రాయపూడి రాము, ప్రతినిధులు చారుగుండ్ల కొండ, కొత్తా పురుషోత్తం, సురేష్, పార్థసారథి, పబ్బతి సత్యనారాయణ, ఓరుగంటి శంకర్, జయప్రకాష్, హరికృష్ణ, నారాయణరావు, రాముడు, తాండవ కృష్ణ, మణిదీప్, గరటయ్య, కుశ్వంత్, వాగ్దేవి, సురేష్, శ్రీను, సుబ్బారావు పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే బిల్లుల చెల్లింపుల నిలిపివేత

కౌన్సిల్ సమావేశంలో ఛైర్మన్ చిన్నా స్పష్టీకరణ

అత్యవసర సమావేశంలో పలు అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: అంచనాల కన్నా తక్కువకే టెండర్లు వేసి అనంతరం పనుల్లో జాప్యం, నాణ్యతా లోపాలకు పాల్పడితే బిల్లుల చెల్లింపులు నిలిపివేస్తామని మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి చిన్నా అన్నారు. అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ అవసరమని అధికారులకు సూచించారు. ఛైర్మన్ అధ్యక్షతన శనివారం కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల సౌకర్యార్థం చేపట్టే అభివృద్ధి పనులకే ప్రాధాన్యమని, అందుకు భిన్నంగా ఉన్న సిపార్సులను అంగీకరించబోమని తెలిపారు. డీఈ శశిధర్ సమాధానమిస్తూ ప్రభుత్వం సూచించిన థర్డ్ పార్టీ పర్యవేక్షణలో కూడా లోపాలు ఉంటున్నాయని తెలిపారు. ఇదే అంశంపై ప్రతిపక్ష నాయకుడు యలమంచిలి రాఘవ మాట్లాడుతూ టెండర్లు వేసి పనులు చేపట్టకపోవడం వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉన్నామని చిన్నా తెలిపారు. పట్టణంలో కంపోస్ట్ యార్డ్ వినియోగంలోకి తీసుకురాలేదని రాఘవ తీవ్రంగా ఆక్షేపించారు. అందులో చేపట్టనున్న అధునాతన ప్లాంట్ల విషయాన్ని అధికారులు వివరించారు. యార్డును అభివృద్ధి చేసి చెత్త తరలించేలా చూడాలన్నారు. మహిళా సభ్యులు హబీబా, నాగమణి తదితరులు బ్యాంకుల్లో ఎదురవుతున్న సమస్యలు ప్రస్తావించారు. ఒక మహిళ డీలర్‌గా, ఒక ప్రైవేటు బ్యాంకులో విధులు నిర్వర్తిస్తూ రెండు జీతాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కాలువలు సరిగా తీయడం లేదని ముసిని రాజ్యలక్ష్మి తదితరులు సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమ్మె వల్ల ఏర్పడిన సమస్యను అధిగమిస్తున్నామని అధికారులు తెలిపారు. సమావేశాలకు అన్ని శాఖలు రావాలని కొందరు సభ్యులు సూచించారు. కటికల అనిల్ మాట్లాడుతూ ఎర్రకాలువ దోమల ఉత్పత్తి కేంద్రంగా మారి డెంగీ వంటి జబ్బులకు కారణమవుతోందన్నారు. దీనికి ముత్యాల చలం మద్దతు తెలుపుతూ సాగునీటి శాఖ ఎందుకు నిర్మాణాలు ఆపిందో లేఖ రాసి తెలుసుకోవాలని సూచించారు. ఎర్రకాలువ నుంచి మురుగు నీటిని మళ్లించాలని సభ్యులు కోరారు. పలు కార్యాలయాలు, బ్యాంకుల్లో కౌన్సిలర్లకు కనీస గౌరవం లేదని చారుగుండ్ల కొండ అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో అజెండాలోని కీలకాంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో పారిశుద్ధ్య వాహనాల కొనుగోలు అంశం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సామగ్రి కొనుగోలు, పలు టెండర్ల ఖరారు తదితర అంశాలకు కౌన్సిల్ ఆమోదం లభించింది. సమావేశంలో కౌన్సిలర్లు నీలం నరసింహారావు, వేముల పాండురంగారావు, జాన్‌బాషా, ఇంటూరి హైమావతి, సుధారాణి, భాగ్యలక్ష్మి, మారిశెట్టి లలిత, తిరుపతయ్య, ఆశ్యా, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



ఛైర్మన్ చిన్నాతో చర్చిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాఘవ

ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



కేకు కోస్తున్న ఛైర్మన్ చిన్నా, కౌన్సిలర్లు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: 2017కి వీడ్కోలు పలుకుతూ శనివారం పట్టణంలో పలుచోట్ల ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ చిన్నా, కమిషనర్ రమేష్ ఛాంబర్లలో కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. స్థానిక విజేత పాఠశాలలో ఉపాధ్యాయులు, బాలలు కేకు కోసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

ధార్మిక ప్రచారంతో పాటు విద్య, వైద్య సేవలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా ధార్మిక ప్రచారంతో పాటు విద్య, వైద్య సేవలు అందించాలని ఛార్టెడ్ అకౌంటెంట్ పెనుగొండ బదరీనారాయణ సూచించారు. స్థానిక అమ్మాణి కళాశాల ఆడిటోరియంలో శనివారం ఫౌండేషన్ పశ్చిమకృష్ణా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతినిధులు అతిథులకు పుస్తకాలు అందజేయగా బదరీనారాయణ వారికి దేవాలయాల్లో పూజల్లో ఉపయోగించే లక్ష్మీదేవి రూపులను అందించారు. హిందూ చైతన్య వేదిక అధ్యక్షుడు పిన్నం వెంగళరావు, అన్నెపాగ శ్రీకాంత్, నోముల రఘు, రామిశెట్టి వెంకటేశ్వరరావు, మాశెట్టి రమేష్, పోలంపల్లి రాధ, గోనెల పద్మ, అనపర్తి పద్మ, ములుగు వాణిశ్రీ, అల్లి శివకుమారి పాల్గొన్నారు.

రైతులకు చేయూత



వ్యవసాయ పరికరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం వ్యవసాయ పరికరాలను రాయితీ అందిస్తూ రైతులకు చేయూతనిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టిన 9 రోటేవేటర్లు, 28 తైవాన్ స్ప్రేయర్లు, 5 ఆయిల్ ఇంజిన్లను శనివారం పంపిణి చేశారు. రూ.17 లక్షల విలువైన ఈ పరికరాలను 50 రాయితీపై అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ మల్లెల గాంధీ, నీటి సంఘం ఛైర్మన్ యానాల గోపీచంద్, నాయకులు చావా కృష్ణయ్య, మల్లెల కొండ, శీతల శ్రీను, కాసాని శ్రీనివాస్‌గౌడ్, సామినేని రామకృష్ణ, శివరాం, ఏడీఏ కల్యాణ్‌కుమార్, ఏవో ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

వత్సవాయి, న్యూస్‌టుడే: మండలంలోని ఆశ కార్యకర్తలకు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున వైద్యాధికారిణి సుష్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నరసింహనాయక్, సీహెచ్‌వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆస్తి తగాదాల నేపథ్యంలో తండ్రిని కన్న కొడుకే అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన వేదాద్రిలో చోటుచేసుకుంది.

- న్యూస్‌టుడే, వేదాద్రి (జగ్గయ్యపేట గ్రామీణం) వివరాలు ప్రధాన సంచికలో

అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి

వత్సవాయి, న్యూస్‌టుడే: మండలంలో అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గంలో 6 వేల మంది ఆన్‌లైన్‌లో పింఛన్ల కోసం నమోదు చేసుకున్నారని, వత్సవాయి మండలంలో 1500 మంది ఉన్నారని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి గ్రామ సభల్లో అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలన్నారు. లేకపోతే గ్రామసభల్లో ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవో జయచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇదిలా ఉండగా పలు గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తమకు పింఛన్లు మంజూరు చేయడం లేదని ఉదయభాను వద్ద మొరపెట్టుకున్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ నిబంధనల మేరకు అర్హులకు పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ఎస్సై ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ గాదెల రామారావు, జగ్గయ్యపేట మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వత్సవాయి, దబ్బాకుపల్లి, కంభంపాడు సర్పంచులు కుక్కల లలితమ్మ, పండగ శ్రీను, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో జయచందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉదయభాను

నిత్యాన్నదాన పథకానికి విరాళం

తిరుమలగిరి(జగ్గయ్యపేట(గ్రామీణం)): మండలంలోని తిరుమలగిరిలో వేంకటేశ్వర స్వామి దేవాలయానికి దాతలు విరాళం అందజేశారు. వత్సవాయి మండలం గోపినేనిపాలెం గ్రామానికి చెందిన కొల్లా నాగేశ్వరరావు, పద్మజ దంపతుల కుమారుడు రాజేష్ తొలి జీతం రూ.1.5 లక్షలు నిత్యాన్నదాన పథకానికి అందజేసినట్లు ఈవో ప్రసాద్ తెలిపారు. జగ్గయ్యపేటకు చెందిన నరసింహారావు కుటుంబసభ్యులు 145 గ్రాముల వెండి గిన్నెను అందజేశారు. దాతలకు స్వామివారి చిత్రపటం, శేషవస్త్రాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ దర్శి విజయనరసింహారావు తదితరులు పాల్గొన్నారు



విరాళం అందజేస్తున్న దాతలు

కనుల పండువగా పొన్నవాహన సేవ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా పాత వెంకటేశ్వరాలయం చేపట్టే పొన్నవాహన సేవ రథోత్సవం శనివారం కనుల పండువగా సాగింది. కొయ్యతో రూపొందించిన పొన్నచెట్టుపై శ్రీకృష్ణ పరమాత్మకు దేవేరులతో కలిపి నిర్వహించే ఈ నగరోత్సవం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. గోపికా వస్త్రాపహరణం దృశ్యాలతో కదిలే బొమ్మలతో సాగే ఈ రథోత్సవం తిలకించేందుకు భక్తులు రోడ్ల వెంట బారులు తీరారు. పట్టణ ప్రధాన వీధుల్లో మేళతాళాలతో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ముందుకు సాగుతున్న రథం

మైలవరం

తెదేపా మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కరీముల్లా

జి.కొండూరు, న్యూస్‌టుడే: తెదేపా మైనారిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొల్లపూడికి చెందిన షేక్ కరీముల్లా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శనివారం విజయవాడలోని జలవనరుల శాఖ కార్యాలయంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నుంచి అందుకున్నట్లు కరీముల్లా తెలిపారు. ఆయనను పలువురు నాయకులు అభినందించారు.

వ్యయం తక్కువ... ఆదాయం ఎక్కువ!

☛ తీగ జాతి కూరగాయల సాగుకు రాయితీలు
☛ అంతర పంటలూ పండించే అవకాశం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు పందిరి ఆధార కూరగాయల సాగుపై మొగ్గు చూపుతున్నారు. ఇందులో కూలీల అవసరం తక్కువగా ఉంటుంది. కుటుంబ సభ్యులు పనిచేస్తే సరిపోతుంది. అంతర పంటలు సాగు చేసుకునే వీలుంది. తక్కువ నీటితో సాగు చేసుకోవచ్చు. తీగజాతి పంటల సాగుకు ప్రభుత్వం రాయితీలు కూడా ఇస్తోంది. ఫలితంగా పందిరి కూరగాయల సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. మైలవరం నియోజకవర్గం పరిధిలో 85 ఎకరాలకు పైగా పందిరి పంటలు సాగవుతున్నట్లు ఉద్యాన శాఖ అధికారులు చెబుతున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో జూపూడి, మూలపాడు, కొటికలపూడి, ఇబ్రహీంపట్నం లంక భూములలో 36 ఎకరాల వరకు సాగవుతున్నట్లు సమాచారం.

ప్రోత్సాహం బాగు

పందిరి కూరగాయలు పండించే రైతులకు ప్రభుత్వం రాయితీలు ఇస్తుంది. దొండ, కాకర, సొర, పొట్ల కాయల వంటి పంటలకు ఎకరానికి లక్ష రూపాయల వరకు రాయితీ అందిస్తుంది. తాత్కాలిక, శాశ్వత పందిళ్ల ఏర్పాటు చేసుకోడానికి ఒక్కొక్క రైతుకు గరిష్టంగా ఒక హెక్టారుకు అయ్యే మొత్తం ఖర్చులో 50 శాతం రాయితీ కానీ, రూ. 75 వేల వరకు నగదు కానీ, శాశ్వత పందిళ్లకు రూ.2.5 లక్షల వరకు రాయితీ అందజేయనుంది. ఐదు ఎకరాల్లోపు వారికి 90 శాతం, 10 ఎకరాల్లోపు వారికి 70 శాతం, 10 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే 50 శాతం రాయితీపై బిందు పేద్యం పరికరాలను ఇస్తుంది. ఐదు ఎకరాలు కలిగిన ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం రాయితీ లభిస్తుంది. గుంటూరు జిల్లాలో కూరగాయలు అధికంగా పండే కొన్ని గ్రామాల భూములను రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకున్న నేపథ్యంలో అక్కడ కూరగాయలు సాగు చేసే రైతులు కొందరు ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి, మూలపాడు, లంకలకు వచ్చి పొలాలను కౌలుకు తీసుకుని ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ కూరగాయలు సాగు చేస్తున్నారు.



జూపూడిలో సాగు చేస్తున్న దొండ తోట

అవసరమైన పత్రాలు

ప్రభుత్వం రాయితీ మంజూరు చేయాలంటే రైతులు నిర్ణీత దరఖాస్తును పూర్తి చేయాలి. పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఫొటో, రైతు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం నఖలు సంబంధిత అధికారులకు సమర్పించాలి.

ఇతర పంటలు సైతం..

తీగ జాతి పంటలు సాగు చేసే పొలంలో కొన్ని ఇతర పంటలు కూడా పండించుకోవచ్చు. పందిళ్ల కింద బెండ, మిరప, వంగ, టమాటా వంటి కూరగాయలు, కొత్తిమీర, పాలకూర, తోటకూర, గోంగూర వంటి ఆకుకూరలను అంతర పంటలుగా వేసుకొని బిందు సేద్యం పరికరాలు వినియోగించి నీటిని అందించి అధిక దిగుబడులు పొందవచ్చు.

పని భారం తక్కువ

పందిరి కూరగాయల సాగుతో తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుంది. నేను జూపూడిలో నాలుగు ఎకరాల్లో దొండ వేశా. వాణిజ్య పంటల ఆదాయం కంటే 30 శాతం ఎక్కువ ఆదాయం లభిస్తోంది. పని భారం కూడా తక్కువ. దిగుబడులు కూడా బాగుంటాయి.

- వెంకట సుబ్బమ్మ, కౌలు రైతు

బిందు సేద్యం ద్వారా..

బిందు సేద్యం ద్వారా సాగు చేసుకోవచ్చు. కొన్ని రోజులు మినహా మిగిలిన కాలంలో కూలీల అవసరం లేదు. ఆదాయం విషయంలో హెచ్చుతగ్గులున్నా గిట్టుబాటు మాత్రం అవుతుంది. మా పొలంలో దొండ, కాకర, పొట్ల పంటలు వేశాను. ఈ విధానంలో ఖర్చులు బాగా తగ్గుతాయి.

- గోవిందరావు, కౌలు రైతు

రైతులకు ఎంతో మేలు



ప్రభుత్వం పందిరి సాగుకు ఎక్కువ శాతం రాయితీ ఇస్తుంది. అవకాశాలను రైతులు ఉపయోగించుకోవాలి. ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో పంటలు పండించి అధిక లాభాలను పొందవచ్చు. సేంద్రియ వ్యవసాయంపై కూడా రైతులు దృష్టి సారించాలి.

- ప్రియదర్శిని, ఉద్యాన శాఖ అధికారిణి, ఇబ్రహీంపట్నం

సమన్వయంతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ తిరుపతిరావు

జి. కొండూరు, న్యూస్‌టుడే: మండలంలో అందుబాటులో ఉన్న నిధులతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగి అభివృద్ధి సాధించుకోవాలని ఎంపీపీ తిరుపతిరావు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నుంచి చాలా సమస్యలను అధికారుల సహకారంతో పరిష్కరిస్తున్నామని, అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.1.70 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. వాటిని గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి వినియోగిస్తామని పేర్కొన్నారు. మైనింగ్ ద్వారా మండలానికి రూ.1.50 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఆయా నిధులతో మండల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సరంలోనూ అధికారులతో సమన్వయంతో పనిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కాజా బ్రహ్మయ్య, ఎంపీడీవో లక్ష్మీకుమారి, కేడీసీసీ ఉపాధ్యక్షుడు వి.రాంబాబు, ఎస్సై రాజేష్, వివిధ శాఖల అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

'నిందితులను శిక్షించాలి'

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), న్యూస్‌టుడే: రాజమండ్రిలో జరిగిన మసీదు మౌజన్ హత్య దుర్మార్గమని కొండపల్లి గ్రామస్థులు పేర్కొన్నారు. మసీదు మౌజన్ హత్యతో పాటు ఖురాన్‌ను తగులబెట్టడం వంటి దుశ్చర్యలను ఖండిస్తూ కొండపల్లి గ్రామస్థులు జామియా మసీదు సెంటర్‌లో శనివారం రాత్రి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మతాలను సమానంగా చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ దారుణానికి ఒడిగట్టిన దుర్మార్గులను పట్టుకుని శిక్షించాలన్నారు. ఖురాన్, బైబిల్, భగవద్గీత శాంతిని బోధిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. అనంతరం నిర్వహించిన నిరసన ప్రదర్శన బ్యాంకు సెంటర్, ఆరుపంపుల సెంటర్, బి.కాలనీల వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఎంపీటీసీలు హైదర్, లక్ష్మణరావు, రాజకీయ పార్టీలకు చెందిన ఎం. వెంకయ్య, సీహెచ్ శ్రీను, ఆరీఫ్ మసీవుల్లా, గ్రామస్థులు అక్కల గాంధీ, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కొండపల్లి గ్రామస్థులు

శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ చవాన్

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 31 తేదీ రాత్రి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని మతాలు, కులాలకు చెందిన పెద్దలు చర్యలు తీసుకోవాలని సీఐ చవాన్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్దేశించిన గ్రామాల్లో పీస్ కమిటీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే కొండపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గ్రామానికి చెందిన మత, కుల పెద్దలతో సీఐ చవాన్ శనివారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31, జనవరి 1వ తేదీల్లో కొందరు యువకులు, ఆకతాయిలు అల్లర్లకు పాల్పడే అవకాశం ఉందన్నారు. అటువంటివారిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని, దీనికి గ్రామస్థుల సహాయ సహకారాలు పూర్తిగా అవసరమని చెప్పారు. కార్యక్రమంలో గంగా మధుసూదనరావు, అల్తాఫ్‌రజా, గురవయ్య, హాబీబుల్లా, అక్కల గాంధీ, అప్సర్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ కాలమానిని ఆవిష్కరణ

మైలవరం, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 సంవత్సర కాలమానిని, జేబు కాలమానినిలను శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని తన కార్యాలయంలో సంఘ నాయకులతో కలిసి ఎంపీపీ బి.లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంఘటితంగా ఉండి, చక్కటి ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పి.గోపాల్, కె.కోటేశ్వరరావు, నాయకులు జగన్నాథం, పెద వెంకటేష్, ఓంప్రకాశ్, మస్తాన్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

☛ మైలవరంలోని లీలావతి ఉన్నత పాఠశాల రూపొందించిన 2018 కాలమానినిని శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కేవీ శివయ్య ఆవిష్కరించారు. ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షుడు వెంకట్రావు, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యల సాధనే లక్ష్యం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం),న్యూస్‌టుడే: అపరిష్కృత సమస్యల సాధనే ధ్యేయమని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీను అన్నారు. మండల స్థాయి పీఆర్‌టీయూ సమావేశం కొండపల్లి జిల్లా పరిషత్తు బాలురు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్‌సీ, డీఏ బకాయిలను రాబట్టడానికి పీఆర్‌టీయూ న్యాయబద్ధమైన పోరాటాన్ని సాగిస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయా సందర్భాల్లో పీఆర్‌టీయూ తక్షణం స్పందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. మండల శాఖ అధ్యక్షునిగా టి.నాగబాబు, ప్రధాన కార్యదర్శిగా సదారతుల్లాలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో కృపావతి, రఘునాథప్రసాద్, రాయన్న, గోపాల్, డేవిడ్‌రాజు, శాస్త్రి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ప్రధాన కార్యదర్శులుగా నియామకం

జి.కొండూరు, న్యూస్‌టుడే: వైకాపా యువజన విభాగంలో మండలానికి చెందిన ఇద్దరిని పదవుల్లో నియమించినట్లు జి.కొండూరు ఎంపీపీ తిరుపతిరావు శనివారం తెలిపారు. మండలంలోని కట్టుబడిపాలేనికి చెందిన దారావతు కృష్ణదుర్గాప్రసాద్, మునగపాడు గ్రామానికి చెందిన ఇరుగుల రాజశేఖర్‌రెడ్డికి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శులుగా నియమించినట్లు ఆయన తెలిపారు.

పారిశ్రామికవాడలో స్వచ్ఛతకు పెద్ద పీట వేయండి



ప్రతిజ్ఞ చేస్తున్న పారిశ్రామికవేత్తలు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి స్వచ్ఛత అవార్డు సాధించిన కొండపల్లి ఐలా.. భవిష్యత్తులోనూ కొనసాగించేందుకు నిరంతర కృషి చేయాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వై.శరత్‌బాబు అన్నారు. కొండపల్లి ఐలా 19వ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ పరిసరాలు, పచ్చదనం పెంపొందించడానికి ఐలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇక్కడి పారిశ్రామిక వేత్తలందరూ ప్రతి విషయంలోనూ ఏకతాటిపై నిలబడి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల సంకల్పించుకున్న పని నిర్విఘ్నంగా పూర్తవుతోందని అన్నారు. ఐక్యత అలానే కొనసాగిస్తూ సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం ఐలా ఛైర్మన్ మద్దు రామలింగేశ్వరరావు మాట్లాడుతూ రూ.1,29,00,000లతో ఐలా వార్షిక బడ్జెట్ రూపొందించినట్లు వెల్లడించారు. అందులో ఐలా అభివృద్ధితో పాటు పచ్చదనం పెంపునకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఐలా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ప్రసాద్, సర్పంచి అమ్మాజీ, పారిశ్రామికాధిపతులు కొండయ్య, కృష్ణారెడ్డి, విజయబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మైలవరం

ప్రైవేటు అంబులెన్స్‌లే దిక్కు

మైలవరం, న్యూస్‌టుడే: ఒక వైపు తీవ్రమైన రోడ్డు ప్రమాదం. ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, 9 మందికి పైగా క్షతగాత్రుల య్యారు. ప్రాథమిక చికిత్స వరకే మైలవరం ప్రభుత్వాస్పత్రిలో అవకాశం ఉంది. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించాల్సిందే. అటువంటి సమయాల్లో బాధితులకు 108 అంబులెన్స్‌లు అక్కరకు వచ్చేవి. కానీ శనివారం తీవ్ర ప్రమాదంలో సైతం 108 అంబులెన్స్‌లు ఆచూకీ లేకుండా పోయాయి. సంఘటనా స్థలం నుంచే కాదు, మైలవరం ఆస్పత్రి నుంచి తరలించాలన్నా అందుబాటులో లేవు. మైలవరం అంబులెన్స్‌తో పాటు, నూజివీడు వాహనం సైతం రిఫరల్ కేసులకే పరిమితమవడంతో, అరకొర సౌకర్యాలున్న ప్రైవేటు అంబులెన్స్‌లే క్షతగాత్రులకు దిక్కయ్యాయి. ఆస్పత్రికి వచ్చిన ఒక కాన్పు కేసును విజయవాడకు తరలించటానికి మైలవరం 108 అంబులెన్స్‌ను పంపారు. సరిగ్గా ప్రమాదానికి 15 నిమిషాల ముందే ఆ వాహనం మైలవరం ఆస్పత్రి నుంచి గర్భిణిని తీసుకెళ్లింది. నూజివీడు 108 సైతం అదే పరిస్థితిలో విజయవాడకు వెళ్లినట్లు చెబుతున్నారు. దాంతో శనివారం ప్రమాద క్షతగాత్రులను సాధారణ అంబులెన్స్‌లోనే తీసుకెళ్లడంతో స్థానికులు, వారి బంధువుల్లో ఆవేదన మిగిల్చింది.

మైలవరంలో సినిమాలు	నారాయణ: ఎంసీఏ

మృతుల కుటుంబాలకు మంత్రి ఉమా పరామర్శ

పుల్లూరు(మైలవరం), న్యూస్‌టుడే: మైలవరం విద్యుత్ ఉపకేంద్రం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను శనివారం రాత్రి మైలవరం శాసనసభ్యుడు, మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరామర్శించారు. మృతుల్లో సగ్గురి లత, గరికపాటి నాగేశ్వరరావు, నాగమణి పుల్లూరుకు చెందిన వారు కాగా, అక్కడకు వెళ్లి మృతదేహాలను సందర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనపై ఆరా తీశారు. మృతుల కుటుంబ సభ్యుల వివరాలు, ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. చంద్రన్న బీమా నగదును కూడా అందజేశారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతురాలు మందా మేరీ (17) స్వగ్రామం జి. కొండూరు మండలం చేగిరెడ్డిపాడు కావటంతో మృతదేహాన్ని అక్కడకు తరలించారు. మంత్రి ఆ గ్రామానికి కూడా వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రమాద విషయం తెలియగానే విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో ఉన్న క్షతగాత్రులను మంత్రి పరామర్శించారు.



పుల్లూరులో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి ఉమామహేశ్వరరావు

ప్రమాదానికి కారణాలు అన్వేషణ

మైలవరం, న్యూస్‌టుడే: మైలవరం విద్యుత్ ఉపకేంద్రం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై పలు శాఖల అధికారుల బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలించింది. డీటీసీ మీరాప్రసాద్, నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు, ర.భ. ఈఈ దేవానందం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాద సమయంలో కారు, ఆటో పరిస్థితి, దెబ్బతిన్న విధానంపై ఆరా తీశారు. అయితే ప్రమాదం జరిగిన ప్రాంతంలో ప్రమాదం లేని సన్నటి మలుపు మాత్రమే ఉందని, దాని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం లేదని డీఎస్పీ తెలిపారు. ఆ ప్రాంతానికి వచ్చేసరికి ఏదైనా అడ్డుగా వచ్చి ఉంటుందని, తప్పించే ప్రయత్నంలో ప్రమాదం జరిగి ఉంటుందని నిర్ధరణకు వచ్చినట్లు పేర్కొన్నారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు సైతం తమ కారుకు కుక్క అడ్డు రావటం వల్ల తప్పించే ప్రయత్నంలో ప్రమాదం జరిగిందని వివరించారు.

వైకాపా నాయకుల సందర్శన

ప్రమాద విషయం తెలుసుకుని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి జోగి రమేష్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, పామర్తి శ్రీనివాసరావు తదితరులు ఆస్పత్రికి చేరుకుని మృతుల కుటుంబీకులను ఓదార్చారు. క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదం దురదృష్టకరమని అన్నారు.

మరుగుదొడ్లను వినియోగించండి

కేతనకొండ(ఇబ్రహీంపట్నం గ్రామీణం): ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం కేతనకొండ గ్రామంలోని తాగునీటి ట్యాంకులను శుభ్రం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పాఠశాలల విద్యార్థులు పరిశుభ్రత, మరుగుదొడ్ల వాడకంపై ప్రదర్శించిన నాటికలు, ఆలపించిన గేయాలు గ్రామస్థులను ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి పులి మేరమ్మ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం మరుగుదొడ్డి వాడకంపైనే ఆధారపడి ఉందన్నారు. మరుగుదొడ్డి నిర్మాణానికి ఇంటి యజమానులపై గృహిణులు ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. గ్రామ ప్రత్యేకాధికారి డి.శైలజ మాట్లాడుతూ మరుగుదొడ్డి వినియోగించే వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను కేటాయిస్తామన్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా సాధికార మిత్రలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: సాధికార మిత్రలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసి ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువ చేసే విధంగా కృషి చేయాలని ఎంపీపీ తోటకూర నారాయణరావు అన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో సాధికార మిత్రలలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి ప్రతి పథకాన్ని వారికి చేరే విధంగా చూడాలన్నారు. వెలుగు ఏపీఎం బి.రామకృష్ణ, త్రిపురసుందరరావు, సీసీలు శిరీష, సుందరమ్మ ఎం.నాగేశ్వరరెడ్డి, కె.విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

రెడ్డిగూడెం,న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 11 తేదీ వరకు జరిగే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఎంపీడీవో బి.వి.రామకృష్ణనాయక్ అన్నారు. శనివారం సాయంత్రం మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులంతా తమ శాఖల తరుపున హాజరై సమస్యలు పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు. జన్మభూమి గ్రామసభలు జరిగే గ్రామాలతోపాటు, పంచాయతీల్లోని అన్ని గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఎంఈవో పి.రఘురాం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కేతనకొండ(ఇబ్రహీంపట్నం గ్రామీణం),న్యూస్‌టుడే : కేతనకొండలోని ఆర్‌కే కళాశాలలో శనివారం విద్యార్థులకు అతిథి అధ్యాపకులు వివిధ సాంకేతిక అంశాలను దృశ్య, శ్రవణ రూపంలో బోధించారు. అతిథి అధ్యాపకుడు పి.వి.ఆర్.ఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఎక్కువ సామర్థ్యంతో ఎలక్ట్రికల్ ఎనర్జీని మాత్రమే ఎక్కువ దూరం పంపగలం అనే అంశాన్ని విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆయనను కళాశాల యాజమాన్యం సన్మానించింది. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఏవో రంగయ్య, శాఖాధిపతి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రాఘవ శ్రీపతి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి పలు విషయాలను వివరించారు. ఇన్‌ఛార్జి డీన్ ఆర్.చంద్రశేఖరం, ఆర్‌అండ్‌డీ డీన్ హరినాథరెడ్డి, కన్వీనర్లు జగదీష్‌చంద్ర, టి.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: మైలవరానికి చెందిన ఎం.రమాదేవి మరణించగా, చంద్రన్న బీమా పథకం ద్వారా మంజూరైన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని శనివారం ఏపీఎం శ్యామ్యూల్, నాయకులు అందజేశారు. పథకం ద్వారా అందే మిగతా మొత్తం బాధితుని ఖాతాలో జమ అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి షహనబేగం, నాయకులు బాలకృష్ణ, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: కొత్తరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుదిబండ కృష్ణకుమారి మృతి చెందడంతో చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన రూ.5 వేలను ఆమె భర్త ప్రభాకర్‌కు శనివారం అందజేసినట్లు వెలుగు ఏపీఎం బి.రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉయ్యూరు అంజిరెడ్డి, తెదేపా నాయకులు ఎం.నాగేశ్వరరెడ్డి, జె.వేణుగోపాలరెడ్డి, బీమా మిత్ర సీహెచ్.మరియమ్మ పాల్గొన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శనివారం జి.కొండూరులోని పలు పాఠశాలల్లో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీశ్రీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, జడ్పీటీసీ సభ్యుడు కాజా బ్రహ్మయ్య, తహసీల్దార్ సుధారాణి, ఎంపీడీవో లక్ష్మికుమారి, ఎంఈవో శేఖర్, సర్పంచి యు.అంజన, ఉయ్యూరు నరసింహారావు, వేములకొండ రాంబాబు తదితరులు పాల్గొని కేక్‌ను కోశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొల్లు కిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, కరస్పాండెంట్ రమ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

❖ జి.కొండూరులోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎస్సై రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌ను కోశారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రిన్సిపాల్ జి.అశోక్, ప్రధానోపాధ్యాయుడు రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జి.కొండూరులోని వెంకటేశ్వర విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.

నందిగామ

ఆరుగురు బైండోవర్

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో నిషేధిత లాటరీ టిక్కెట్లు విక్రయించకుండా ముందస్తుగా ఆరుగుర్ని బైండోవర్ చేసినట్లు ఎస్సై ఏసోబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పట్టణానికి చెందిన సయ్యద్ ఇబ్రహీం, వేల్పుల ఇజ్రాయిల్, షేక్ జాఫర్, మహ్మద్ గౌస్, మాడుగుల యనీలమ్మ, పత్తిపాటి షరాబందీలను తహసీల్దారు శ్రీరామకృష్ణ ముందు బైండోవర్ చేసినట్లు చెప్పారు.

నిషేధిత భూముల జాబితా ప్రదర్శన

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రామిరెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో శనివారం నిషేధిత భూముల జాబితాను ప్రదర్శించారు. వీటిల్లో అసైన్డ్, ప్రభుత్వ, వక్ఫ్ భూములు 166 ఎకరాలు ఉన్నాయి. ఈ జాబితాలో రైతుల పట్టా భూములు లేవని, అభ్యంతరాలు రాలేదని వీఆర్వో సురేష్ తెలిపారు.

ఎంపీపీ X ఎంపీటీసీ సభ్యులు

కంచికచర్లలో మరోసారి బయటపడిన విభేదాలు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రసాభాస

కంచికచర్ల, న్యూస్‌టుడే: కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. కొన్ని నెలల కింద ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, సభ్యుల మధ్య అభివృద్ధి పనుల పంపిణీలో తేడా రావడంతో గొడవ జరిగిన విషయం విదితమే. అప్పటి నుంచి జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, ఎంపీపీ వేర్వేరుగా సమావేశాల్లో పాల్గొంటున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశాన్ని ఎంపీటీసీ సభ్యులు బహిష్కరించారు. అప్పట్లో ఎంపీపీ తీర్మానం ప్రవేశపెట్టిన పనులను తిరస్కరించి ఎంపీటీసీ సభ్యులు ప్రవేశపెట్టిన పనులకు ఆమోదం తెలిపిన సంగతి విదితమే. అనంతరం నిర్వహించిన మూడు సమావేశాలు ప్రశాంతంగానే జరిగాయి. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన సమావేశంలో ఎంపీటీసీ సభ్యులుకు తెలియకుండానే ఎంపీపీ సప్లిమెంటరీ అజెండాను ప్రవేశపెట్టారు. కీసర బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం, పెండ్యాలలో రెండు బోర్ల ఏర్పాటు, మసీదుకు వెళ్లే సీసీ రోడ్డు నిర్మాణానికి సమావేశంలో సప్లమెంటరీ అజెండాను సభ్యుల ఆమోదం కోసం ఎంపీపీ ప్రవేశపెట్టారు. తనకు తెలియకుండానే మూడు పనులు పెట్టడం ఏమిటని ఎంపీపీని పెండ్యాల ఎంపీటీసీ సభ్యుడు అల్లీపాషా అడిగారు. మండలంలో ఎక్కడైనా పనులు చేపట్టే అవకాశం తనకు ఉందని ఆమె తెలిపారు. దీంతో 15 మంది ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీ అజెండాలో పేర్కొన్న నాలుగు పనుల్లో కీసరలో చేపట్టనున్న పనికి మాత్రమే ఆమోదం తెలిపారు.



పనులపై నిలదీస్తున్న పెండ్యాల ఎంపీటీసీ సభ్యుడు అల్లీపాషా



తాగునీటి సమస్యను ప్రస్తావిస్తున్న ఎంపీటీసీ సభ్యులు

దీంతో ఎంపీపీ, ఆమె భర్త వేల్పుల రమేష్, ఎంపీటీసీ సభ్యుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పది నిమిషాలకు పైగా గొడవ జరిగింది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపచేశారు. పలువురు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ సమావేశంలో ఉన్న ఎంపీడీవోను ఎంపీపీ భర్త బయటకు పిలవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఎంపీపీ మాట్లాడుతూ తనకు మంచి పేరు వస్తుందనే దుర్బుద్ధితో జడ్పీటీసీ సభ్యుడు బాబు ఎంపీటీసీ సభ్యులతో గొడవలు చేయిస్తున్నారని విమర్శించారు.

పక్షం రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా

తొలుత జరిగిన సమావేశంలో తాగునీరు సక్రమంగా అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచికచర్లలోని అంబేడ్కర్, మోడల్, అరుంధతి, వసంత కాలనీల్లో శివారు ప్రాంతాలకు పక్షం రోజులకు ఒకసారి కూడా తాగునీరు అందడం లేదని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లడి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు రొంపిచర్ల శ్యామ్ తదితరులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మం మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి

నందిగామ, న్యూస్‌టుడే: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సాధికారమిత్రలు పని చేయాలని యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం సాధికారమిత్రల శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు చిరుమామిళ్ల నాగలక్ష్మి, ఏపీఎం శ్రీనివాసరరావు, ప్రాంతీయ సమన్వయకర్త కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు నేత్ర, దంత శస్త్రచికిత్సలు

నందిగామ: స్థానిక చిరుమామిళ్ల అరవింద్ ఛారిటబుల్ ట్రస్ట్, ఉయ్యూరులోని కేసీపీ చక్కెర కర్మాగారం ఆధ్వర్యంలో రోగులకు ఉయ్యూరు నేత్ర వైద్యశాలలో నేత్ర, దంత శస్త్రచికిత్సలు నిర్వహించారు. స్థానిక యార్డులో నిర్వహించిన శిబిరంలో శస్త్రచికిత్సలు చేయాలని గుర్తించిన రోగులను ప్రత్యేక బస్సులో ఉయ్యూరు తీసుకెళ్లారు. శస్త్రచికిత్సల అనంతరం తిరిగి నందిగామ పంపించారు. యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు రోగులను పరామర్శించారు.

3 నుంచి బాలుర సబ్‌జోన్ ఆటల పోటీలు

కంచికచర్ల, న్యూస్‌టుడే: స్థానిక విజయరాణి పాఠశాలలో వచ్చే నెల మూడో తేదీ నుంచినందిగామ సబ్‌జోన్ బాలుర ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు సంపూర్ణమేరి తెలిపారు. ఆటల పోటీలను మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభిస్తారని చెప్పారు. విజయరాణి పాఠశాల ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రూపొందించిన కరదీపికను మంత్రి ఆవిష్కరిస్తారన్నారు.

జూదరుల అరెస్టు

పెండ్యాల (కంచికచర్ల గ్రామీణం)న్యూస్‌టుడే: మండలంలోని పెండ్యాలలో జూదం ఆడుతున్న 15 మందిని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 15,700 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

అమ్రితసాయిలో ప్రాంగణ ఎంపికలు

పరిటాల(కంచికచర్ల గ్రామీణం)న్యూస్‌టుడే: అమ్రితసాయి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 22 మంది ఉద్యోగార్హత సాధించారని ప్రిన్సిపల్ ఎం.శశిధర్ తెలిపారు. చెన్నైలోని ప్రాసెస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ పరీక్షలు నిర్వహించిందన్నారు.

ఉత్సాహంగా ఎద్దుల బండ లాగుడు పోటీలు

చింతలపాడు(చందర్లపాడు), న్యూస్‌టుడే: మండలంలోని చింతలపాడులో నిర్వహిస్తున్న ఎద్దుల బండ లాగుడు పోటీలు శనివారం కొనసాగాయి. బాబూ జగజ్జీవన్‌రామ్ యూత్, శ్రీలక్ష్మి అగ్రి, గ్రామపెద్దల సహకారంతో నిర్వహిస్తున్న పోటీలను మూడో రోజు నందిగామ గ్రామీణ సీఐ నరసింహమూర్తి ప్రారంభించారు. నాలుగు పళ్ల విభాగంలో ఆరు జతల ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి. గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎద్దులు 3893 అడుగులు బండ లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం యర్రగుండ్లపాడు గ్రామానికి చెందిన ఎద్దులు 3810 అడుగులు, సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన కోనగండ్ల వెంకటరెడ్డి ఎద్దులు 3256 అడుగులతో మూడో స్థానం, హుజూర్‌నగర్‌కు చెందిన జక్కుల రాజశేఖర్‌కు చెందిన ఎద్దులు 3252 అడుగులతో నాలుగో స్థానంలో నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్రహ్మణ్యం, నిర్వాహకులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

కంచికచర్ల, న్యూస్‌టుడే: యూటీఎఫ్ కాలమానిని శనివారం ఎంఈవో ఎం.చిట్టిబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.వి.రామారావు, జి.వి.గంగాధర్, కె.నాగేశ్వరరావు, కె.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీడోత్సవం

నందిగామగ్రామీణం: స్థానిక శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో శనివారం క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. హోమియో వైద్యాధికారి కాపా భానుప్రసాద్ విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ జి.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ వైభవం నూతన కార్యవర్గం ఎన్నిక

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: 2018 సంవత్సరానికి వాసవీ క్లబ్ వైభవం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షునిగా భవిరిశెట్టి గోపీనాథ్, కార్యదర్శిగా వేముల భాస్కరరావు, కోశాధికారిగా సముద్రాల గుప్తాకృష్ణలను ఎన్నుకున్నారు. ప్రస్తుత క్లబ్ అధ్యక్షుడు మారం రమేష్ ఈ వివరాలు తెలిపారు.

6న నియోజకవర్గ స్థాయిలో ప్రతిభాపాటవ పోటీలు

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక కాకతీయ అపోలో ఉన్నత పాఠశాలలో వచ్చే నెల 6న నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల అకడమిక్ డైరెక్టర్ కాపా కార్తికేయ తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, పాటల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే నెల మూడో తేదీ లోగా ఎంట్రీలు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబరు 9030275050లో సంప్రదించాలని కోరారు.

'యాత్రతో తెదేపాకు సంబంధం లేదు'

చందర్లపాడు, న్యూస్‌టుడే: స్థానిక పాలకేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు చేపట్టిన సందర్శన యాత్రకు తెదేపాకు ఎలాంటి సంబంధం లేదని తెదేపా మండల అధ్యక్షుడు మేకల సుధాకర్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి సొంత నిధులతో సందర్శన యాత్రకు వెళ్లారన్నారు. పాల కేంద్రం తరపున కాదని స్పష్టం చేశారు. పాల కేంద్రం తరపున వెళ్లిన వారిలో వైకాపా కార్యకర్తలు కూడా ఉన్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు బొందల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో నూతన పింఛన్లు, రేషన్‌కార్డులు



రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ, న్యూస్‌టుడే: వచ్చే నెల రెండో తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమిలో నూతన పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక 16వ వార్డులో, పట్టణ శివారు హనుమంతుపాలెం గ్రామంలో శనివారం ఇంటింటికీ తెదేపా కార్యక్రమం నిర్వహించారు. హనుమంతుపాలెంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్, మాజీ మంత్రి దివంగత దేవినేని వెంకటరమణ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు చంద్రన్న బీమా బాండ్లు అందజేశారు. గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమిలో అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఛైర్‌పర్సన్ పద్మావతి, తెదేపా పట్టణ అధ్యక్షుడు కొండూరు వెంకటరమణ, సూపర్‌బజార్ ఛైర్మన్ రాటకొండ మల్లికార్జునరావు, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేజండ్ల నరసింహారావు, కౌన్సిలర్లు మనబోతుల శ్రీరామ్, మందా రాణి, కోఆప్షన్ సభ్యుడు ఎమ్ఏ ఖాజా, పార్టీ నాయకులు రాటకొండ గిరి, యడ్లపల్లి రామారావు, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురం(వీరులపాడు)న్యూస్‌టుడే: పేదలకు సంక్షేమ పథకాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శనివారం ఇంటింటికీ తెదేపా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, నాగవరపు రాజు, యర్రగుంట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి

చందర్లపాడు, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ జన్మభూమిలో పింఛన్లు మంజూరు చేయాలని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త మొండితోక జగన్మోహనరావు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వైకాపా ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కమిటీ సిఫార్సుతో పింఛన్లు మంజూరు చేయడంతో అర్హులందరికీ అందడం లేదన్నారు. డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్‌ఛార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోట బుచ్చయ్య, వైఎస్ఎన్.ప్రసాద్, మండల సమన్వయకర్త వెలగపూడి వెంకటేశ్వరరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి రాయల జానకిరామయ్య, ఎంపీపీ కస్తాల రవిబాబు, సహకార సంఘ అధ్యక్షుడు దశరథయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జగన్మోహనరావు

నందిగామ

విజేతలకు అభినందన

ఐతవరం(నందిగామగ్రామీణం), న్యూస్‌టుడే: జగ్గయ్యపేటలో నిర్వహించిన గ్రిగ్ మెమోరియల్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఐతవరం జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు జూనియర్స్ విభాగంలో విజేతలుగా, సీనియర్స్ విభాగంలో రన్నర్స్‌గా నిలిచారు. స్థానిక పాఠశాలలో శనివారం విజేతలను ప్రధానోపాధ్యాయుడు ఎస్.విద్యాసాగర్, ఉపాధ్యాయుడు ముక్కపాటి వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

చూసిన కనులదే భాగ్యం


దివ్యనామ సంకీర్తనలు ఆలపిస్తున్న సత్యసాయిభక్తులు

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ముక్కోటి మహా మండపంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం భగవాన్ సత్యసాయి సేవా సమితి సభ్యులు దివ్యనామ సంకీర్తనలు ఆలపించారు. సేవా సమితి కన్వీనర్ యు.వాసుదేవరావు, వెంకటనారాయణ తదితరుల బృందం ఆలపించిన కీర్తనలు వీనులవిందు చేశాయి. పేదలకు అన్నదానం చేసి వస్త్రాలు బహూకరించారు. శ్రీవత్స శర్మ ఘనాపాఠి రుగ్వేద పారాయణం చేశారు. చెన్నకేశవ స్వామి దేవాలయంలో బ్రాహ్మణ సమారాధన చేశారు. విశాఖపట్నానికి చెందిన అనంతకృష్ణమాచార్య భాగవత ధర్మంపై ప్రవచనం చెప్పారు. ఆయనను హోమియోవైద్యాధికారి కాపా భానుప్రసాద్ సన్మానించారు. హైదరాబాద్‌కు చెందిన సంపత్‌కుమార్ నారాయణతీర్థ తరంగానం ఆకట్టుకుంది. చెన్నకేశవ స్వామిని గరుడ వాహనంపై గ్రామోత్సవం చేశారు. నెహ్రూనగర్‌లోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారికి సహస్ర దీపోత్సవం కనులపండువగా నిర్వహించారు.

★ స్థానిక సాయిఅయ్యప్ప దేవాలయంలో శనివారం స్వామివారికి అభిషేకాలు, పుష్పాలంకరణ చేశారు.


నెహ్రూనగర్‌లో వేంకటేశ్వర స్వామికి సహస్ర దీపోత్సవం


కర్పూర హారతి చూపుతున్న మధు నంబూద్రి స్వామి

శుక్రవారం రాత్రి ఏకశిలపై 18 మెట్లకు మధునంబూద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజకు పెద్దఎత్తున అయ్యప్ప దీక్షాధారులు హాజరయ్యారు. కర్పూర హారతితో గురుస్వామి చేసిన పేటతుళ్లినృత్యం ఆకట్టుకుంది. అయ్యప్ప శరణు ఘోషతో దేవాలయ పరిసరాలు మార్మోగాయి.

పాఠశాల విద్యానిధికి విరాళం


ప్రధానోపాధ్యాయురాలికి చెక్కు అందజేస్తున్న ధనలక్ష్మి

చందర్లపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాల విద్యానిధికి పాఠశాలలో పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన గోపిశెట్టి ధనలక్ష్మి రూ.పది వేలు వితరణగా అందజేశారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న ఆమె శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం విద్యానిధికి రూ.10 వేలు చెక్కును ప్రధానోపాధ్యాయురాలు ఖాజాబీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యదేవర భాస్కరరావు, శ్రీనివాసరావు, సుధాకర్, రమణయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసుల నమోదు

కంచికచర్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నందిగామ గ్రామీణ సీఐ మూర్తి అన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో ఉత్సవాల నిర్వహణకు అనుమతి ఇవ్వలేదన్నారు. ఇతరులకు ఇబ్బంది లేకుండా వేడుకలు చేసుకోవాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు, జూదం నిర్వహించొద్దు

చందర్లపాడు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని గ్రామాల్లో కోడి పందేలు, జూదం నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని నందిగామ గ్రామీణ సీఐ నరసింహమూర్తి అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గ్రామస్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి పందేలు, జూద శిబిరాలు ఏర్పాటు చేయవద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఆంజనేయులు, ఎస్సై సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రబీలో ఆరుతడి పంటలు సాగు చేయాలి

చౌటపల్లి(వీరులపాడు)న్యూస్‌టుడే: రబీలో ఆరుతడి పంటలు శెనగ, నువ్వులు, పెసర, మినుము సాగు చేయాలని విజయవాడ రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకుడు జె.వెంకట్రావు అన్నారు. మండలంలోని చౌటపల్లిలో శనివారం రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జి. రమేష్, సర్పంచి పి. నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.



ఉల్లి-38, వంగ-18, బెండ -22, దొండ -16, టమాటా-10, సొర -10, దోస -20, బంగాళదుంప-14, మిర్చి-21, కాకర-20, బీర-26, క్యాబేజి -14, క్యారెట్ -35, చిక్కుడు-30, గోరు చిక్కుళ్లు-22, పొట్ల-13, అరటి-6, బీట్‌రూట్-22, కంద-26, చామ-35, బీన్స్-30, ములగ 10, క్యాప్సికమ్-44, కీర-14, గుడ్డు-3.80, కొత్తిమీర-5/3, పుదీనా-6, నిమ్మ-15 (నిన్నటివి).

నూజివీడు

ముఖ్యమంత్రి కష్టాన్ని గుర్తించండి

నూజివీడు, న్యూస్‌టుడే : ప్రజల అభివృద్ధికి శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టాన్ని గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే, తెదేపా నూజివీడు నియోజకవర్గ నాయకుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక 25వ వార్డు గొడుగువారి గూడెంలో లబ్ధిదారులకు చంద్రన్న బీమా బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



చంద్రన్న బీమా బాండ్లు అందజేస్తున్న ముద్దరబోయిన

ప్రజల సంతోషం కోసం ఇచ్చిన హామీలను సీఎం అమలు చేస్తున్నారని చెప్పారు. అందరికీ భద్రత కల్పించడానికి చంద్రన్న బీమా ప్రారంభించారన్నారు. 32 మంది లబ్ధిదారులకు చంద్రన్న బీమా బాండ్లు అందజేశారు. రేషన్ దుకాణంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలరు పాదం సత్యనారాయణ, తెదేపా రైతు జిల్లా అధ్యక్షుడు చిట్నేని శివరామకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి అబేద్‌హుస్సేన్, కౌన్సిలరు చెన్నారావు, పార్టీ వార్డు కమిటీ సభ్యులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

చిన్నోళ్లు.. పెద్ద మనసున్నోళ్లు!



తుక్కులూరు శ్మశానంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

గ్రామాభివృద్ధే వారి ధ్యేయం

నెల రోజులపాటు సేవా శిబిరాలు

ట్రిపుల్‌ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సేవలు

పోతురెడ్డిపల్లి గ్రామాల్లో వివిధ యూనిట్లకు చెందిన విద్యార్థులు శ్రమదానం చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేశారు.



పోతురెడ్డిపల్లిలో మురుగు కాలువలో పూడిక తీస్తున్న విద్యార్థులు

నూజివీడురూరల్, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిష్ఠాత్మకమైన ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించిన గ్రామీణ విద్యార్థులు.. ఇంజనీరింగ్ చదువుతూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి తమవంతు ప్రయత్నం చేస్తున్నారు. చిన్నోళ్లయినా పెద్ద మనసున్నోళ్లు అంటూ పలువురు గ్రామస్థులు అభినందిస్తున్నారు. నూజివీడు మండలంలోని తుక్కులూరు, యనమదల, సుంకొల్లు,

నూజివీడు ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు నాలుగు గ్రామాల్లో సేవా శిబిరాలు ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రామంలో ఏడు రోజుల చొప్పున 28 రోజులు ప్రజలతోనే మమేకమయ్యారు. శ్మశానాల్లోకి వెళ్లాలంటే చాలా మంది భయపడుతుంటారు. కానీ వారు ఆయా గ్రామాల్లో శ్మశానాలను శుభ్రం చేశారు. అంతర్గత రహదార్లలో చెత్తాచెదారం ఎత్తివేశారు. మురుగు కాల్వల్లో పేరుకుపోయిన మేటలను తొలగించారు. నిల్వ ఉంచిన వ్యర్థాలను తీసివేశారు.

మీ పిల్లలను చదివించండి అని చెబుతూ.. మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యాలయం, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, సామాజిక భవనాలు, రక్షిత మంచినీటి పథకాల పరిసరాలను బాగు చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులతో మాట్లాడారు. వారి భావాలను తెలుసుకున్నారు. ఆఖరి రోజు గ్రామస్థుల సౌకర్యార్థం భారీ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులను తీసుకువచ్చి పరీక్షలు చేయించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయా సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకున్న విద్యార్థుల మనోగతం వారి మాటల్లోనే....

సమస్యలు గుర్తించాం



ప్రజల సమస్యలను గుర్తించాం. ప్రధానంగా మురుగు కాల్వల సమస్య వెంటాడుతోంది. ఎక్కడ నీరు అక్కడే నిల్వ ఉండటంతో అవస్థలు పడుతున్నారు. చిన్న చిన్న విభేదాలను వీడనాడి రాజకీయాలకు అతీతంగా సమస్యలను పరిష్కరించుకుంటే అందరికీ ప్రయోజనం కల్గుతుంది. **- ఎన్.చెల్లారామ్, బీటెక్, సివిల్**

వేళాకోళంగా మాట్లాడారు



మేము రహదారులు, మురుగు కాల్వలను బాగు చేస్తుంటే.. కొందరు మా ఇంటి వద్ద పని చేయాలంటూ వేళాకోళంగా మాట్లాడారు. ధ్రువీకరణ పత్రాల కోసం చేస్తున్నారంటూ విమర్శించారు. మేం సహనాన్ని కోల్పోకుండా ఎన్‌ఎస్‌ఎస్ లక్ష్యాలను వారికి వివరిస్తే.. అప్పుడు మిన్నకుండిపోయారు. కొందరు మరుగుదొడ్లు ఉన్నా వినియోగించడం లేదు. అలాంటి వారికి ఆరుబయటకు వెళితే కలిగే నష్టాలు తెలిపాం. **- కె.గాయత్రీ, ఎ.నవ్య, బీటెక్**

ఆకర్షణీయ గ్రామంగా ప్రకటించారే తప్ప..



తక్కులూరును రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షణీయ గ్రామం అని ప్రకటించిందే తప్ప తగినన్ని సౌకర్యాలు కల్పించలేదు. పెద్ద గృహాల్లో ఉంటున్నవారు మురుగు కాల్వల శుభ్రం విషయంలో జాగ్రత్తలు పాటించడం లేదు. వాటి పరిస్థితి అధ్వానంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన బోధన అందడం లేదని పలువురు తల్లిదండ్రులు చెప్పారు. **- జి.శ్రీలక్ష్మి, ఆర్.రత్నవేణి**

విద్యార్థులు బాగా కష్టపడ్డారు



తుక్కులూరు గ్రామంలో విద్యార్థులు బాగా కష్టపడ్డారు. క్రమశిక్షణతో మురుగు కాల్వలను, శ్మశానాలను, రహదారులను బాగు చేయడం సంతృప్తినిచ్చింది. ప్రజలు విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే తక్షణమే మరుగు కాల్వల నిర్మాణానికి చర్యలు తీసుకుంటా. **- ఎస్‌కే.నాగూర్‌బీ, సర్పంచి, తుక్కులూరు**

అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే లక్ష్యం



విద్యార్థులను చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారు. అన్ని రంగాల్లో వారిని తీర్చిదిద్దడమే ట్రిపుల్‌ఐటీ లక్ష్యం. సామర్థ్యాల మేర ప్రజల్లో అవగాహన కల్పించిన తీరు బాగుంది. గ్రామస్థులు మరింత సహకారం అందిస్తే ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపడతాం. ట్రిపుల్‌ఐటీ అధికారులు పూర్తి సహకారం అందించారు. **- వై.వి.జి. నూకేశ్వరరావు, యూనిట్-9 పర్యవేక్షకుడు**

కాలమానిని ఆవిష్కరణ

నూజివీడు: బ్రాహ్మణ సేవాసంఘం సమాఖ్య రూపొందించిన పంచాంగం కాలమానిని నియోజకవర్గ తెదేపా నాయకుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, బ్రాహ్మణ సేవాసమితి పట్టణ అధ్యక్షులు కేవీఎల్‌ఎన్ రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరించారు. రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పేద బ్రాహ్మణులకు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ, పట్టణ ప్రధాన కార్యదర్శి మోచర్ల కృష్ణంరాజు, పట్టణ బ్రాహ్మణ సేవా సమితి కార్యదర్శి కేవీ రమణయ్య, నాయకులు బాణావతు భద్రు, సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన నృత్యాలు

నూజివీడు, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం పురస్కరించుకుని నూజివీడు సత్య నృత్య, సంగీత కళాశాల, మానవత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అమర్ భవన్‌లో నృత్య పోటీలు నిర్వహించారు. సత్య నృత్య సంగీత కళాశాల నాట్యాచార్యులు వేంపాటి మోహన్ పర్యవేక్షించారు. సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో విద్యార్థులు హాజరై తమ ప్రతిభ చూపారు. సాయిదేదీప్య మహిషాసురమర్ధని నృత్య రూపకం ఆద్యంతం అలరించింది. లీలానగర్‌కు చెందిన కె. శ్వేత, నందిని శాస్త్రీయ నృత్యంతో ఆకట్టుకున్నారు. తనుశ్రీ తదితరులు జానపద, సినీ పాటలకు నృత్యాలు చేశారు. న్యాయనిర్ణేతలుగా అభ్యుదయ రచయితలు శిఖా ఆకాష్, ఏకేడీ ప్రసాద్ వ్యవహరించారు. బహుమతి ప్రదాన కార్యక్రమం సోమవారం నిర్వహిస్తామని మోహన్ తెలియజేశారు.




మహిషాసుర మర్ధని నృత్య రూపకాన్ని ప్రదర్శిస్తున్న సాయి దేదీప్య



దశావతారాముల నృత్య రూపకం ప్రదర్శిస్తున్న శ్వేత



విజేత స్వప్నకు బహుమతి అందజేస్తున్న పట్టణ ఎస్సై రంజిత్‌కుమార్



నృత్యం చేస్తున్న మానస

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు

నూజివీడు, న్యూస్‌టుడే : జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నా, విద్యలో రాణించాలన్నా క్రమ శిక్షణ ముఖ్యమని పట్టణ ఎస్సై రంజిత్‌కుమార్ ఉద్బోధించారు. శనివారం స్థానిక మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. ర్యాంకులే ప్రధానం కాదని తల్లిదండులు గుర్తించాలన్నారు. ఆటపాటల్లో చురుకుగా పాల్గొనేవారిలో జ్ఞానం ఎక్కువగా ఉంటుందన్నారు. కళాశాల ఫౌండర్ అక్కినేని కృష్ణారావు మాట్లాడుతూ.. దాతల దాతృత్వంతో ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు ఏర్పడ్డాయని చెప్పారు. కళాశాల స్థాపనకు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సహకారం అందించారని వివరించారు. ప్రిన్సిపల్ కోటేశ్వరరావు వార్షిక నివేదిక వినిపించారు. విద్య, క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు

ద్వారక - హలో **తిరుమల** - ఎంసీఏ, **సత్యనారాయణ** - 2 కంట్రీస్ **మినీ సత్యనారాయణ** - ఒక్క క్షణం

గ్యాస్ సమాచారం

లక్ష్మి, వైష్ణవి గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 29వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు జనవరి 1న గ్యాస్ అందజేస్తారు.

నూజివీడు



అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు

ముసునూరు, న్యూస్‌టుడే : సబ్ డివిజను పరిధిలో పేకాట, కోడి పందేలు, జూదం నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు అన్నారు. వీటిపై శనివారం ముసునూరులో ఎస్సై శివన్నారాయణ ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. దీనిని డీఎస్పీ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. అధికారుల హెచ్చరికలను తేలిగ్గా తీసుకోవద్దని అన్నారు. తమకు కొందరు అండగా ఉంటారని నిర్వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని, రౌడీ షీట్లు తెరుస్తామని పేర్కొన్నారు.



ప్రదర్శన ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

పూర్తి నిఘా ఉంటుందన్నారు. అక్రమ మద్యం దుకాణాలపై దృష్టి ఉంటుందని, నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం విక్రయించే వారిపై చర్యలు ఉంటాయన్నారు. సుమారు 300 ఆటోలు, ద్విచక్రవాహనాలపై సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. ముసునూరు, చింతలవల్లి, గోగులంపాడు, ఇతర గ్రామాల్లో కొనసాగాయి. సీఐ రాంకుమార్, ఎస్సై శివన్నారాయణ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నూజివీడు: పట్టణ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ రాంకుమార్ అన్నారు. శనివారం పట్టణ పరిధిలో ప్రచారం నిర్వహించారు. 31వ తేదీ రాత్రి తెల్లవార్లూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెడతామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపేవారిపై, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. పట్టణ, రూరల్ ఎస్సైలు రంజిత్‌కుమార్, చిరంజీవి పాల్గొన్నారు.

భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పేకాట వంటివి ఆడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్సై ఎం.లక్ష్మణ్ హితవు పలికారు. దీనిపై శనివారం ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంప్రదాయం ముసుగులో కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అవసరమైతే రౌడీషీట్లు తెరవటానికి వెనకాడబోమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు బి.సుదర్శనం, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో సంక్రాంతి సంబరాలు

జనార్ధనవరం (చాట్రాయి): సంక్రాంతి సంబరాలను కోడి పందేలతో కాకుండా క్రీడలతో చేసుకోవాలని తహసీల్దారు బాలకృష్ణారెడ్డి తెలిపారు. జనార్ధనవరం గ్రామంలో శనివారం సాయంత్రం సర్పంచి పలగాని దుర్గారావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించాలని ఎస్సై కన్నప్పరాజు అన్నారు. వ్యసనాల నుంచి యువతను దూరం చేయాలంటే క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. గ్రామస్థులతో మాట్లాడి పందేలు నిర్వహించకుండా సహకరించాలని ఆయన కోరారు.

చాట్రాయి : నూతన సంవత్సర వేడుకల్లో మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై కన్నప్పరాజు తెలిపారు. చాట్రాయి, చనుబండ గ్రామాల్లో శనివారం ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఆదివారం రాత్రి బహిరంగ మద్యం సేవిస్తే చర్యలు ఉంటాయన్నారు. వేడుకలను విషాదంగా మార్చవద్దని సూచించారు.



ఆగిరిపల్లిలో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

2 నుంచి జన్మభూమి గ్రామ సభలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే : మండలంలో జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గౌసియాబేగం తెలిపారు. 2న అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం, కనసానపల్లి, 3న పోతవరప్పాడు, తోటపల్లి, చిన్నఆగిరిపల్లి, 4న కొమ్మూరు, సూరవరం, క్రిష్ణవరం, 5న సగ్గూరు, నరసింగపాలెం, అమ్మవారిగూడెం, 6న వట్టిగుడిపాడు, ఈదులగూడెం, కలటూరు, 8న వడ్లమాను, చొప్పరమెట్ల, బొద్దనపల్లి, 9న ఈదర, సీతారామపురం, కొత్త ఈదర, 10న ఎస్.ఎ.పేట, పిన్నమరెడ్డిపల్లి, నూగొండపల్లి, 11న ఆగిరిపల్లిలో గ్రామ సభలు ఉంటాయని ఆమె వెల్లడించారు.

నేడు చాట్రాయిలో సమావేశం

చాట్రాయి, న్యూస్‌టుడే : జన్మభూమి గ్రామసభల నిర్వహణపై ఆదివారం చాట్రాయి మండల పరిషత్తు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశామని ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ, రెవెన్యూ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. మండల స్థాయి అధికారుల తమ శాఖల పనితీరు నివేదికలతో రావాలని ఎంపీడీవో సూచించారు.

మారిన గ్రామ సభ

తొలుత జనవరి 3న జనార్ధనవరంలో గ్రామసభ ఖరారు చేశారు. ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని సర్పంచి దుర్గారావు డిమాండ్ చేశారు. సభలో అర్హుల జాబితా వెల్లడించాలని, పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారం కాదనే ఆలోచనతో గ్రామసభను పదో తేదీకి మార్చినట్లు ఎంపీడీవో తెలిపారు. 10న చనుబండలో నిర్వహించాల్సి ఉండగా.. అక్కడ 3న నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. మండలంలో చనుబండ, నరసింహారావుపాలెం, సి.గుడిపాడు, కోటపాడు, పోలవరం, మంకొల్లు, ఆరుగొలనపేట, చిత్తపూరు గ్రామాల్లో లక్షలాది రూపాయల నిధులతో సేకరించిన స్థలాలు ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. లబ్ధిదారులను గుర్తించినా స్థలాల విభజన చేయడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. దీంతో ప్రజలు పక్కా గృహాల పథకానికి దూరమయ్యారు.

స్వచ్ఛభారత్ అమలుపై పరిశీలన

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : మండలంలోని హనుమంతులగూడెంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం వినియోగంపైన నూజివీడు కృష్ణా యూనివర్శిటీ పీజీ విద్యార్థులు శనివారం పరిశీలించారు. ప్రోగ్రాం అధికారి కిషోర్ ఆధ్వర్యంలో వివరాలు సేకరించారు. ఎంతమంది మరుగుదొడ్లు నిర్మించారు, ఇంకా ఎందరు నిర్మించాల్సి ఉంది తదితరాంశాలపైన ఆరా తీసినట్లు గ్రామ ప్రత్యేకాధికారిణి కుమారి తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

నూజివీడురూరల్: గ్రామీణ పేద ప్రజల కోసం ట్రిపుల్‌ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఏరియా ఆస్పత్రి వైద్యుడు ఎన్.శ్రీకాంత్ అన్నారు. శనివారం తుక్కులూరులో నిర్వహించిన వైద్య శిబిరాన్ని సర్పంచి ఎస్‌కే.నాగూర్‌బీ ప్రారంభించారు. జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డా.పి.భానుతేజ, గర్భకోశవ్యాధి నిపుణులు డా.సీహెచ్.మాధురి, ట్రిపుల్‌ఐటీ రెసిడెంట్ వైద్యుడు ఎస్‌కే. అహ్మద్‌రషీద్, దంత వైద్యులు ఎస్.మనోజ్‌లు హాజరై గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పీఆర్వో సురేష్‌బాబు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటరు శ్రీహరి, యూనిట్ పర్యవేక్షకుడు నూకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. 250 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పథకాలను ప్రజలకు చేరువచేయాలి

చాట్రాయి: ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో సాధికార మిత్రలను నియమించినట్లు వెలుగు ఏపీఎం సాంబశివరావు తెలిపారు. చాట్రాయి వెలుగు కార్యాలయంలో సాధికార మిత్రల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రతి 35 కుటుంబాలకు సాధికార మిత్రను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేయాలని చెప్పారు. పరిష్కార వేదిక నెంబరు 1100కు సమాచారం పంపేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీఎం సాంబశివరావు

పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : మండలంలోని పోలసానపల్లిలో ఎంపీపీ పాఠశాలతో పాటు, పట్టణంలోని నారాయణ, రవీంద్రభారతీ పాఠశాలల్లో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో కేక్ కోయించి పంచారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పోలసానపల్లి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎంవీ.విరూపాక్షరావు తెలిపారు. నెల్లూరు రవీంద్ర భారతిలో ప్రిన్సిపాల్ ఎం.మహేష్, నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ కవిత ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

వైద్య సేవల్లో కార్యకర్తల పాత్ర కీలకం

దిగవల్లి, (నూజివీడురూరల్), న్యూస్‌టుడే : గ్రామీణ వైద్య సేవల్లో ఆశ కార్యకర్తల పాత్ర కీలకమని ఎంపీపీ టి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండలంలోని దిగవల్లి పీహెచ్‌సీలో వైద్యురాలు కె.అరుణశ్రీ పర్యవేక్షణలో ఆశా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆశ కార్యకర్తలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. గ్రామీణులకు వారు అందించే సేవలను కొనియాడారు. సర్పంచి ఎం.గిరిబాబు, సీహెచ్‌వో కె.అన్నామణి, పీహెచ్‌ఎన్ కేజేవీ.కుమారి తదితరులు పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

చాట్రాయి, న్యూస్‌టుడే : చాట్రాయి గ్రామానికి చెందిన వాసాల వెంకటేశ్వరరావు గృహం అగ్ని ప్రమాదానికి గురైంది. వెంకటేశ్వరరావు మనవడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. అతని సహచర విద్యార్థులు రూ. 4040 నగదు సేకరించి శనివారం అందించారు. తమలోని దాతృత్వాన్ని చాటుకున్నారు.

చాట్రాయి: చాట్రాయిలో శనివారం యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జె.చంటి ఆ సంఘ కాలమానిని ఆవిష్కరించారు. ఉపాధ్యాయ ఉద్యమాల్లో సంఘం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

చనుబండ (చాట్రాయి): చనుబండలో శనివారం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు తెదేపా జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు జాబ్ కార్డులు పంపిణీ చేశారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఉపాధి పథకం అనుసంధానం చేసిందన్నారు. ఉప సర్పంచి తీర్దాల అద్భుతరావు, నాయకులు తేనేటి వేణు, క్షేత్ర సహాయకులు బాబూరావు పాల్గొన్నారు.

చాట్రాయి : పోతనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు మాజీ సర్పంచి కారంగుల వాసు శనివారం బీరువా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్యకు అందించారు. ఎంపీటీసీ సభ్యురాలు కాలసాని ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండండి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త వసంతభాను

నూజివీడురూరల్, న్యూస్‌టుడే : బహుళ విస్తరణాధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందించాలని డాట్ సెంటరు శాస్త్రవేత్త వసంతభాను తెలిపారు. శనివారం నూజివీడులో డివిజను వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బహుళ విస్తరణ అధికారుల శిక్షణ కార్యక్రమం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎండీ.నిషాద్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. వివిధ రకాల పంటల పైన వచ్చే తెగుళ్లు, పురుగులు, నివారణ చర్యల గురించి వివరించారు. భూసార పరీక్షా కేంద్రం ఏవో ఎ.అనూరాధ మాట్లాడుతూ.. సేకరించిన మట్టి నమూనాలను ఆన్‌లైన్‌చేయాలని సూచించారు. ఏవోలు జె.భవాని, డి.శ్రీనివాసరావు, నాలుగు మండలాల ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.



పామర్రు

శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

పామర్రు, న్యూస్‌టుడే: డిసెంబరు 31 రాత్రి కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ పి.రాంబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. తల్లి దండ్రులు తమ మైనర్ పిల్లలకు లైసెన్సు లేకుండ వాహనాలు ఇస్తున్నారని ఆ విధంగా చేస్తే బండి యజమానిపై కేసు నమోదు చేయడమేకాక వాహనాన్ని కూడా స్వాధీనపర్చుకుంటామన్నారు. 31రాత్రి 11 గంటలకు అన్ని కార్యక్రమాలు ముగించుకుని దుకాణాలు, హోటళ్లు మూసివేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకూడదన్నారు. సంక్రాంతి వరకు పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఇంతవరకూ 9 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు.

నిబంధనలు పాటించండి..ప్రమాదాలను నివారించండి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనలు పాటించి రహదారి ప్రమాదాలకు గురికాకుండా ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్సై దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సిబ్బందితో కలిసి విజయవాడ-గుడివాడ రహదారి మార్గమధ్యంలో అతి ప్రమాదకరమైన ప్రదేశాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రహదారి ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అతివేగం, వాహనాల్లో ఎక్కువ సంఖ్యలో ప్రయాణికుల్ని ఎక్కించుకోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు వాహనదారులకు అవగాహన కల్పించారు.

జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి


పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న వైకాపా నాయకులు

కూచిపూడి, న్యూస్‌టుడే: ప్రతిపక్షనేత, వైకాపా అధినేత జగన్మోహనరెడ్డిపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు శనివారం సాయంత్రం ఆందోళన చేశారు. కూచిపూడి కూడలి నుంచి పార్టీ పామర్రు కన్వీనర్ కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 200మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొని కూచిపూడి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఎస్ఐ పి.సురేష్ ఫిర్యాదు స్వీకరించకపోవటంతో పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. గంటకుపైగా ఆందోళన అనంతరం చల్లపల్లి సీఐ జనారనరావు వచ్చి ఫిర్యాదు స్వీకరించారు. తోట్లవల్లూరు ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, అయిదు మండలాల కన్వీనర్లు రాజులపాటి రాఘవరావు, దండమూడి బాబ్జీ, జె.రామమోహనరెడ్డి, గోగం సురేష్, కాకర్ల వెంకటేశ్వరావులు, వాణిజ్యశాఖ కన్వీనర్ సోమేశ్వరరావు, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి గాదె ఉమ, మండల మహిళా కన్వీనర్ గోగులమూడి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రూ.1.95 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం


నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు

జమీగొల్వేపల్లి(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే: జమీగొల్వేపల్లి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో బాలురకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయిని డెస్సి ఇరాని శనివారం తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం సర్వశిక్షా అభియాన్ నుంచి రూ.1.95 లక్షలు మంజూరుకాగా వాటితో మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు.

గ్రామ కంఠాల తుది జాబితా ప్రకటన

పామర్రు, న్యూస్‌టుడే: గ్రామంలోని రిజిస్ట్రేషన్ ఆగిపోయిన గ్రామ కంఠాలను సర్వేచేసి తుది జాబితాను ప్రకటించామని వీఆర్వో ఎల్.మీన పేర్కొన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద జాబితాను ప్రకటించి మాట్లాడారు. ఈ జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలుంటే అర్జీలు సమర్పించాలన్నారు. వాటిని పరిగణనలోకి తీసుకుని ఉన్నతాధికారులకు పంపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుని భూముల రిజిస్ట్రేషన్ నిరాటంకంగా జరుపుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై అరండల్‌పేట వాసులు అర్జీలు సమర్పించారు. వీఆర్వో డి.వి.ఎస్.శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హిందీ ఉపాధ్యాయులకు శిక్షణ

తమిరిశ (నందివాడ), న్యూస్‌టుడే: తమిరిశ పాఠశాల సముదాయంలో హిందీ సబ్జెక్టుపై శనివారం సముదాయ సమావేశాన్ని నిర్వహించారు. నందివాడతో పాటు, గుడివాడ, పెదపారుపూడి మండలాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు ఈ సమావేశంలో హాజరై ఉత్తమ బోధనపై శిక్షణ పొందారు. తమిరిశ పాఠశాల సముదాయ ఛైర్మన్ రమాదేవి జిల్లా విద్యాశాఖాధికారుల సమీక్షకు హాజరవడంతో, ఇన్‌ఛార్జీ హెచ్‌ఎం ప్రసాద్ సమావేశాలకు నేతృత్వం వహించారు. ఈ సమీక్షలో సీఆర్పీ శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల పాలిట వరం చంద్రన్న బీమా

గుడివాడ: అసంఘటిత రంగ కార్మికుల పాలిట చంద్రన్న బీమా వరమని తెదేపా మైనారిటీ నాయకుడు మహ్మద్ కాశీం పేర్కొన్నారు. 17వ వార్డులో శనివారం ఫణీంద్ర కుటుంబసభ్యురాలు మృతి చెందగా రూ.5వేలు మట్టి ఖర్చులు నిమిత్తం అందజేశారు. తెదేపా నాయకులు టి.భద్రచలం, శొంఠి కోటయ్య, మహ్మద్ బేగ్, షేక్ మీరా షరీఫ్, బీమా మిత్ర కల్యాణి తదితరులున్నారు.

స్నేహపూర్వక పోలీసింగ్‌కే ప్రాధాన్యం

- ☛ సంక్రాంతి రోజుల్లో జూదాన్ని సహించేది లేదు
- ☛ ఇప్పటికే 40 మందిపై బైండోవర్
- ☛ 'న్యూస్‌టుడే'తో పామర్రు సీఐ


డి.శివశంకర్, సీఐ

గ్రామీణపామర్రు, న్యూస్‌టుడే: "జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేర స్నేహపూర్వక పోలీసింగ్‌కే ప్రాధాన్యతిస్తున్నామని, పోలీస్టేషన్ అన్నా.. పోలీసులన్నా ప్రజల్లో ఉన్న అపోహలను దూరం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. పామర్రు సర్కిల్‌పరిధిలో పామర్రు, పెదపారుపూడి, గుడ్లవల్లేరు మండలాల్లో ఈ సంక్రాంతికి ఎలాంటి జూదాలు, కోడిపందాల నిర్వహణకు తావిచ్చేది లేదు. ఈ మేరకు ప్రజల సహకారం తీసుకుంటామని.. దీన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని" సీఐ డి.శివశంకర్ హెచ్చరించారు. 'ఈనాడు'తో ముఖాముఖిలో వెల్లడించిన విశేషాలు ఆయన మాటల్లోనే..

☛ సర్కిల్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 40 మందిని గుర్తించి వారిపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేశాం. ఒక్కొక్కరి నుంచి రూ.50వేలు చొప్పున మండల ఎగ్జిక్యూట్ మెజిస్ట్రేట్ ద్వారా హామీ బాండ్లు తీసుకున్నాం. జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు ప్రతి మండలంలో ఇలాంటివి నివారించేందుకు మండలానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తాం. ఇందులో ఎస్.ఐ, తహశీల్దార్, జంతు సంక్షేమ బోర్డు నుంచి కాని, ఎన్‌జీవో సభ్యుడు ఒకరు ఉంటారు.

☛ చోరీల నియంత్రణపై సర్కిల్ పరిధిలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో మైక్‌తో ఆటోలో అవగాహన కల్పిస్తున్నాం. అలాగే జిల్లా ఉన్నతాధికారి ప్రవేశపెట్టిన లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్‌ను ప్రతి వారికీ అందేలా చూస్తున్నాం. దీని వల్ల ఎవరైనా తన గృహం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్టేషన్లో తెలియజేస్తే తమశాఖ ద్వారా నిఘా ఏర్పాటుచేస్తాం.

☛ ప్రస్తుతం భార్యాభర్తల మధ్య తగాదాలకు కారణాల్లో ప్రధానంగా చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం, భర్త మద్యానికి బానిసై బాధ్యతలు లేకుండ ప్రవర్తించడం, ఉమ్మడి కుటుంబాల్లో సఖ్యత లోపించడం వంటివి ఉన్నాయి. ఇలాంటి సంఘటనల్లో దంపతుల మధ్య గొడవలు ఏర్పడి పోలీస్టేషన్ వరకు వస్తుండడంతో కేసులు నమోదవుతున్నాయి. అలాంటి వారిని జిల్లా న్యాయసేవాధికార కమిటీ వద్దకు పంపించి కౌన్సెలింగ్ ఇప్పించి ఒక్కటిగా చేస్తున్నాం. అప్పటికీ వారిద్దరూ కలవకపోతే కేసులు నమోదుచేస్తున్నాం.

☛ గతంతో పోలిస్తే ఇప్పుడు వాహన ప్రమాదాలు తగ్గాయి. దీనికి ప్రధానంగా జిల్లా ఉన్నతాధికారి ఏర్పాటుచేసిన డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్ ఆటోలు నియంత్రణ, లైసెన్సులు లేని వాహనాల నియంత్రణ, అతివేగం లేకుండ చూడటం ద్వారా ఇది సాధ్యమైంది. రహదారి పక్కనే ఆగివున్న వాహనాలను నిలుపుదలచేయకుండా చూడటం, తెల్లవారుజామున వాహనదారులకు వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టడం ద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమైంది.

☛ ప్రజలను, వారి హక్కులు చట్టప్రకారం కాపాడేందుకు పోలీస్ వ్యవస్థ ఉంది. ఎస్పీ ఆదేశాల మేర స్నేహపూర్వక పోలీసింగ్‌కే ఎక్కువ ప్రాధాన్యతిస్తున్నాం. ఏదైన సమస్య వస్తే పోలీస్టేషన్‌కే రానవసరం లేదు. 100కి డైల్ చేస్తే మేమే అక్కడికి వెళ్లి ఫిర్యాదు తీసుకుంటాము. అలాగే ఇటీవల ఎస్పీ త్రిపాఠి ప్రవేశపెట్టిన వాట్సాప్ ద్వారా ప్రజలు వారి సమస్యలు తెలియజేసే సౌకర్యం కల్పించారు దీన్ని అందరూ వినియోగించుకోవచ్చు.

దుమ్ముతో ప్రజల అవస్థలు

- ☛ గ్రామస్థుల ఆందోళనతో నిలిచిన టిప్పర్లు
- ☛ మరమ్మతుల హామీతో ఆందోళన విరమణ

తోట్లవల్లూరు,న్యూస్‌టుడే: విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ పనులకు భద్రిరాజుపాలెం నుంచి బుసకను టిప్పర్లతో రాత్రి, పగలు తోట్లవల్లూరు మీదుగా రవాణా చేస్తున్నారు. దీంతో ప్రధాన రహదారి ధ్వంసమవ్వడంతో పాటు దుమ్మురేగుతున్నా పట్టించుకోకపోవడంతో శనివారం గ్రామస్థులు టిప్పర్లను నిలుపుదల చేసి ఆందోళన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై ఉపాధి హామీ మండలి రాష్ట్ర డైరక్టర్ వీరంకి గురుమూర్తి, సర్పంచి చిరుమామిళ్ల ఉమాదేవి ఆధ్వర్యంలో గ్రామస్థులు రాకపోకలను స్తంభింపజేసి రహదారిపై ఆందోళన నిర్వహించారు. దీంతో టిప్పర్లు అనేకం రహదారికి రెండు వైపులా నిలిచిపోయాయి. గ్రామంలో ప్రధాన రహదారిపై దుమ్ము రేగకుండా రోజూ ఉదయం, సాయంత్రం నీటితో తడపాలని, బుసక టిప్పర్లపై పరదా కప్పాలని, తోట్లవల్లూరు-ఉయ్యూరు ఆర్ అండ్ బి రహదారి టిప్పర్ల రాకపోకల వలన పెద్ద గుంతలు పడ్డాయనీ, యాకమూరు వద్ద రహదారి అంచులు ప్రమాదభరితంగా మారాయనీ వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. ఎస్ఐ ప్రసాద్ సంఘటాస్థలానికి తరలివచ్చి సమస్యలపై ఆందోళనకారులతో చర్చించారు. అనంతరం తహసీల్దార్ భద్రు, ఎస్ఐ ప్రసాద్ దిలీప్ కంపెనీ ప్రతినిధి జైకాంత్, ప్రజాప్రతినిధులతో చర్చలు జరపగా కంపెనీ ప్రతినిధి ప్రజల డిమాండ్లకు అంగీకారం తెలిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో నాయకులు నెక్కలపూడి మురళి, చింతా రాజా, తోట సాయిబాబు, రత్నకోటయ్య, వల్లూరు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.


తోట్లవల్లూరులో దిలీప్ కంపెనీ ప్రతినిధి జైకాంత్‌తో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


ధర్నాతో నిలిచిన దిలీప్ కంపెనీ టిప్పర్లు

వేతన స్థిరీకరణ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

పామర్రు, న్యూస్‌టుడే: ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు వేతన స్థిరీకరణ బకాయిలు వెంటనే విడుదలచేయాలని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు సుబ్బారెడ్డి కోరారు. శనివారం సంఘం కర్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 70 సంవత్సరాలు నిండిన పింఛనుదారులకు 10శాతం అదనపు క్వాంటం ఇవ్వాలన్నారు. వైద్యఖర్చుల కోసం ప్రతి పింఛనుదారు నుంచి నెలకు 90 నుంచి రూ.120 మినహాయిస్తున్నారన్నారు. అయినప్పటికీ కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యసేవలు అందించకపోవడం దురదృష్టకరమన్నారు. అన్ని కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యసేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. 2 విడతల కరవు భత్యాన్ని వెంటనే విడుదలచేయాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో జనరిక్ మందుల దుకాణం ఏర్పాటుచేసి తక్కువ ధరలకే మందులు అందించాలన్నారు. ఉపాధ్యక్షులు ఎం.ఆర్‌కె.ఆచార్యులు, వి.కనకలింగేశ్వరరావు, కార్యదర్శి జె.జనార్ధనరావు, కోశాధికారి వి.నాగస్వామి, నిర్వాహక కార్యదర్శి ఎన్.నాగిరెడ్డి, మహిళా కార్యదర్శి బి.శివశేషమణి, తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి



టమోట 10 వంగ: 18, బెండ: 22, మిర్చి 20, కాకర 20, బీర 26 క్యాలీఫ్లవర్ 13, క్యాబేజి 14, క్యారెట్ 40, దొండ 15, బంగాళదుంప 14, ఉల్లిపాయలు 39, గోరుచిక్కుడు 20, దోస 18, సొర 09, పొట్ల 10, అరటి 06, చామదుంప 34, మునగ 09 ఆకుకూరలు కట్ట రూ.2.00, కంద 24, బీట్‌రూట్ 24, కీరదోస 14, క్యాప్సికం 42, చిలగడదుంప 22, నిమ్మడజను 10, కొత్తిమీర కట్ట 06, పుదీనా కట్ట 05, ముల్లంగి 06, మామిడి 08, గుడ్డు 3.75 , అల్లం 38, వెల్లుల్లి 48గా ఉన్నాయి.

పామర్రు

‘జన్మభూమి మాఊరు’ విజయవంతం చేయాలి


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ ఉష

పామర్రు, న్యూస్‌టుడే: ఈనెల 2 నుంచి 11 వరకు వివిధ గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ దగ్గుపాటి ఉష పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన మండల ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపీడీవో ఎన్.జానకిదేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అందరికీ విద్య, ఆరోగ్య భద్రత, వ్యవసాయ అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి సేవా రంగం, 24 గంటల విద్యుత్తు సరఫరా, రహదారి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సమాచారం, సాంకేతిక, పౌర సేవలు సమీకృత అభివృద్ధి , తదితర అంశాలపై దృష్టిసారించాలన్నారు. జన్మభూమి బృంద సభ్యులు గ్రామాన్ని సందర్శించి రోజువారీ నేపథ్యానికి సంబంధించిన సదుపాయాలు తెలుసుకోవాలన్నారు. మధ్యాహ్న సమయంలో సంబంధిత శాఖలతో సమావేశమై అవసరమైన అంశాలపై చర్చించి అధికారులకు తెలియజేయాలన్నారు. రోజూ గ్రామస్థాయిలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఎగ్జిబిషన్ నిర్వహించాలన్నారు. అనంతరం మండల పరిధిలోని వివిధ శాఖల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ పథకాల అమలుతీరు గురించి ఆయా శాఖల అధికారులు తెలియజేశారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

తెదేపా హయంలోనే పేదల సమస్యలకు పరిష్కారం

తోట్లవల్లూరు,న్యూస్‌టుడే: తెదేపా హయంలోనే పేదల సమస్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి పరిష్కారిస్తున్నారని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తోట్లవల్లూరులో ఆయన శనివారం నాయకులతో కలిసి మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోయిన పేదలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదని వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేరుగు నాగార్జున ఆరోపించడం సరికాదన్నారు. జాతీయ రహదారి విస్తరణలో బాధితుల జాబితాలను అధికారులు పారదర్శకంగా ఎంపిక చేశారని, వారిలో కొంత మందికి భూమి సేకరించారని, మిగిలిన వారికి భూమి ఎంపిక కొనసాగుతోందన్నారు. రాజకీయ లబ్ధి కారణంగానే వైకాపా నాయకులు పేదలను రెచ్చగొట్టడం తగదన్నారు. అర్హులైన వారందరికీ తెదేపా ప్రభుత్వంలో బాధితులకు న్యాయం చేస్తామన్నారు. జనవరి 26 నుంచి ఏప్రిల్ 14 వరకు గ్రామాల్లోని ఎస్సీవాడల్లో అధికారులు సర్వే చేసి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు చింతా రాజా, వల్లూరు సుదర్శన్, బుడే, సలాం తదితరులు పాల్గొన్నారు.


తోట్లవల్లూరులో మాట్లాడుతున్న తెదేపా జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకటేశ్వరరావు


తోట్లవల్లూరులో మాట్లాడుతున్న స్టేట్ రిసోర్స్ పర్సన్ చిన్నబ్బాయి, ఏపీవో రాజు, వెలుగు ఏపీయం శ్రీనివాసరావు

సామాజిక తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలి

10న ప్రజావేదిక

తోట్లవల్లూరు,న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృంద సభ్యులు పారదర్శకంగా నిర్వహించాలని స్టేట్ రిసోర్సు పర్సన్ చిన్నబ్బాయి పేర్కొన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందాలకు శనివారం ఆయన అవగాహన కల్పించారు. మండలంలోని 16 పంచాయతీల పరిధిలో సుమార ₹ 1. 41 కోట్ల ఖర్చుతో 600 ఉపాధిహామీ పనులు కూలీలు చేశారన్నారు. డీఆర్పీలు, సీఆర్పీలు గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులు, సీసీ రహదారులు, వానపాముల ఎరువు తయారీ కేంద్రాలు, పశువుల తొట్టెలు, సామాజిక పింఛన్లు తనిఖీ చేసి కూలీలకు ఉపాధిహామీ పనులపై అవగాహన కల్పించాలన్నారు. మండలంలో 10వ విడత జరుగుతున్న ఈ సామాజిక తనిఖీలో ఆరుగురు డీఆర్పీలు, 20 మంది సీఆర్పీలు పాల్గొంటారన్నారు. జనవరి 9తో సామాజిక తనిఖీ ముగుస్తుందన్నారు. 10న మండల కేంద్రమైన తోట్లవల్లూరులో ప్రజావేదిక నిర్వహించి ఉపాధిహామీ పనులపై నివేదికను అధికారులు సమీక్షిస్తారని ఆయన తెలియజేశారు. ఏపీవో రాజు మాట్లాడుతూ మండలంలో కూలీలు చేసిన ఉపాధిహామీ పనులకు బిల్లులు కేంద్రం నుంచి రావాల్సి ఉందన్నారు. దేవాదాయ భూముల్లో సుమారు 50 నీటి కుంటలు తవ్వామన్నారు. వెలుగు ఏపీయం శ్రీనివాసరావు, రాష్ట్ర బృంద సమన్వయకర్త గిరి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

గుడివాడ, న్యూస్‌టుడే: మసీదు పరిచారకుడు మౌజన్ హత్య కేసులో బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని ముస్లిం నాయకులు షేక్ గౌస్, బాజీ, మౌలాలీ, మున్సిపల్ కో ఆప్షన్‌సభ్యుడు సర్దార్‌బేగ్‌లు డిమాండ్ చేశారు. శనివారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజమండ్రిలో మసీదు పరిచారకుడుగా పనిచేస్తున్న మహ్మద్ ఫరూక్ (మౌజన్)ను హత్యచేయటం బాధాకరమన్నారు నాయకులు ఖాన్, కరీముల్లా, గాలీబ్ పాల్గొన్నారు.

సంయుక్త కార్యదర్శిగా రవికుమార్

పెదపారుపూడి, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవోల పామర్రు తాలూకా సంయుక్త కార్యదర్శిగా పెదపారుపూడి వ్యవసాయ విస్తరణాధికారి రవికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పెదపారుపూడిలో అధ్యక్షుడు సజ్జా సునిల్‌కుమార్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఎన్జీవోల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. రవికుమార్ నియామకం పట్ల ఎంపీడీవో శ్రీనివాసరావు, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు అజయ్‌కుమార్, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఎలాషారావు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యదర్శి నక్కల శివశంకర్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.59.75 లక్షలతో అంతర్గత రహదారుల అభివృద్ధి

ఐనంపూడిలో ప్రారంభమైన పనులు

ఐనంపూడి(గ్రామీణపామర్రు), న్యూస్‌టుడే: ఐనంపూడిలో రూ.59.75 లక్షలతో అంతర్గత రహదారులను అభివృద్ధి చేస్తున్నామని సర్పంచి బొప్పన భరత్‌కుమార్ తెలిపారు. శనివారం రహదారుల పనులను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామంలోని బీసీ, ఓసీ కాలనీలో 8 రోడ్ల అభివృద్ధికి ఉపాధి హామీ, పంచాయతీ నిధులు మ్యాచింగ్ గ్రాంటుగా రూ.26 లక్షలు మంజూరయ్యాయన్నారు. వాటితో 583 మీటర్ల పొడవున రహదారుల పనులు చేపట్టామన్నారు. అలాగే ఎస్సీ, ఓసీ కాలనీల్లో ఎనిమిది రోడ్లకు రూ.33.70లక్షలు మంజూరుకాగా వాటితో 594 మీటర్ల పొడవున సీసీ రోడ్లు వేస్తున్నామన్నారు. వాటితో పాటు రోడ్ల అభివృద్ధికి ఎంపీ నిధులు రూ.5లక్షలు మంజూరయ్యాయన్నారు. 2018 మార్చి నాటికి పనులు పూర్తిచేయించి గ్రామంలో నూరుశాతం సీసీ రోడ్ల సౌకర్యం ఉండేలా చర్యలు చేపట్టామన్నారు.

సార్వా వరి కుప్పలపై జెండాలు!

వడ్లమన్నాడు (గుడ్లవల్లేరు) : మండలంలోని వడ్లమన్నాడులో సార్వావరికుప్పలపై రెవెన్యూ అధికార సిబ్బంది ఎర్రజండాలు పాతుతున్నారు. కొద్ది రోజుల కిందట ఆర్డీవో చక్రపాణి వీఆర్వోలకు సమావేశం నిర్వహించి కనీసం 10 శాతం కూడా నీటితీరువా శిస్తు వసూళ్లను చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసి మండలంలోని 14 మంది వీఆర్వోలందరికి మెమోలు జారీ చేశారు. 5,6 ఏళ్ల పాటు శిస్తులు కట్టని రైతులకు చెందిన వరికుప్పలపై ఎర్రజెండాలను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని వడ్లమన్నాడులో వీఆర్వో సనకా బాస్కర్ ఇలా రూ. 30-40 వేలకు పైబడి శిస్తు బకాయిలున్న రైతుల వరికుప్పలపై ఎర్రజెండాలు పాతుతున్నట్లు వివరించారు.

కేడీబీ ట్రస్టు సేవలు అభినందనీయం

ఎలకుర్రు(గ్రామీణపామర్రు), న్యూస్‌టుడే: కాశీనాథుని దుర్గాంబ బుచ్చయ్య(కేడీబీ)ట్రస్ట్ మానసిక వికలాంగుల పాలిట వరమని పామర్రు తహశీల్దార్ ఎం.పద్మకుమారి పేర్కొన్నారు. శనివారం ఎలకుర్రు కేడీబీ ట్రస్ట్‌లో నేషనల్ ట్రస్ట్ ఫౌండేషన్ డే నిర్వహించారు. తహశీల్దార్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష, స్వార్థం లేకుండ మానసిక వికలాంగులను అన్ని విధాలా అభివృద్ధి చేయడం మండలానికే గర్వకారణమన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఫిజియోథెరపి వైద్యులు, ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తుండటం సంతోషదాయకమన్నారు. అంతకు ముందు మానసిక వికలాంగుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ట్రస్టు నిర్వాహకుడు కాశీనాథుని నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి వి.రామారావు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న తహశీల్దార్ పద్మకుమారి

వృద్ధాశ్రమంలో కొత్త సంవత్సర వేడుకలు

గుడివాడ, న్యూస్‌టుడే: రవీంద్ర భారతి విద్యార్థులు సామాజిక స్పృహను మేలుకొల్పుతూ వృద్ధాశ్రమాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించటం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ జి.చిత్ర పేర్కొన్నారు. శనివారం మహిళా సంఘం నిర్వహిస్తున్న మమత వృద్ధాశ్రమం, ప్రియదర్శిని అనాధబాలికల ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. వృద్ధులకు నిత్యావసరసరుకలు, దుస్తులు, నగదును వితరణగా అందించారు. ఐఐటీ ఇన్‌ఛార్జి యు.రాము, ఏజీఎం శ్రీకాంత్, డీన్ సత్యచిత్ర, జోనల్ డీన్ డి.సుబ్బలక్ష్మి, జోనల్ ఇన్‌ఛార్జి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


అనాథ బాలలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

ఉర్దూ ఉపాధ్యాయునికి సన్మానం

కౌతవరం (గుడ్లవల్లేరు): మండలంలోని కౌతవరం ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన షేక్ ఇర్ఫానుల్లాకు రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా ఆయన్ను మండల విద్యాశాఖ అధికారులు, ఎస్ఎస్ఏ అధికారులు శుక్రవారం సాయంత్రం సన్మానించారు. ఎమ్మీవో శంకర్‌నాథ్, ఎస్ఎస్ఏ శ్యాం, ఉర్దూ డీఐ అలీరజా, ఏఎంవో సలార్, ముస్తాఫా, కో-ఆప్షన్ సభ్యులు సత్తార్, ఉర్దూ ఉపాధ్యాయులు ఇర్ఫాన్‌పాషా పాల్గొన్నారు.

పెనమలూరు

మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన

ఉప్పలూరు(కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పలూరులోని ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం నాలుగు రక్షిత మంచినీటి ట్యాంకులను, అన్ని వీధులను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి మరుగుదొడ్డి వినియోగించాలని అవగాహన కల్పించారు.

ఉయ్యూరు గ్రామీణం: వంకాయలు 14, 17, బెండ 22, బీర 26, దొండ 14, టమోటా 11, దోస 18, కాకర 20, పచ్చిమిర్చి 20, సొర 7, 8, అరటి 4, 5, క్యాబేజి 12, పొట్ల 10, 8, బంగాళాదుంపలు 13, క్యారెట్ 40, బీన్స్ 29, బీట్‌రూట్ 23, చామదుంప 33, కంద 24, ఉల్లిపాయలు 39, కీరదోస 13, ములగ 8, 7, అల్లం 32, క్యాప్సికమ్ 43, నిమ్మకాయలు 12, 10, కొత్తిమీర కట్ట 3, 5, వెల్లుల్లి 46. **(నిన్నటివి)**

2 నుంచి జన్మభూమి గ్రామ సభలు

కంకిపాడు, న్యూస్‌టుడే : మండలంలో జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో కృష్ణమోహన్ విజ్ఞప్తి చేశారు. 2న ఉదయం 10.30 గంటలకు మారేడుమాక, మధ్యాహ్నం 2.30కి తెన్నేరు, 3న ఉదయం ఉప్పలూరు, మధ్యాహ్నం మంతెన, 4న ఉదయం కుందేరు, మధ్యాహ్నం కందలంపాడు, 5న ఉదయం ప్రొద్దుటూరు, మధ్యాహ్నం దావులూరు, 6న ఉదయం నెప్పల్లి, మధ్యాహ్నం చలివేంద్రపాలెం, 7న ఉదయం మద్దూరు, మధ్యాహ్నం కాసరనేనివారిపాలెం, 8న ఉదయం పునాదిపాడు, మధ్యాహ్నం జగన్నాథపురం, 9న ఉదయం కోలవెన్ను, మధ్యాహ్నం గొల్లగూడెం, 10న ఉదయం ఈడుపుగల్లు, మధ్యాహ్నం వేల్పూరు, 11న ఉదయం గొడవర్రు, మధ్యాహ్నం కంకిపాడులో గ్రామ సభలు జరుగుతాయని పేర్కొన్నారు.

పెనమలూరు మండలంలో..

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు మండలంలో నిర్వహించనున్న జన్మభూమి సభల వివరాలను తహసీల్దారు మురళీకృష్ణ వెల్లడించారు. జనవరి 2న కానూరు, తాడిగడప లోను, 3న పోరంకి, గంగూరు, 4న గోసాల, వణుకూరు, 5న పెనమలూరు, చోడవరం, 6న యనమలకుదురు, పెదపులిపాకలో గ్రామసభలు నిర్వహించనున్నారు.

మాకు తెలియకుండానే పనులా?

సమావేశంలో కౌన్సిలర్ల ధ్వజం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులు చేసే ముందు ఆయా కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వాలని ఛైర్మన్ జె.పూర్ణచంద్రరావు అధికారుల్ని ఆదేశించారు. శనివారం నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ రూ.కోట్లతో పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మార్చి నాటికి ఆ పనులన్నీ పూర్తి చేసేందుకు కృషి జరుగుతోందన్నారు. ఎజెండాలో పొందుపర్చిన వివిధ అభివృద్ధి పనుల తీర్మానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, గతంలో పెట్టిన తీర్మానాలే మళ్లీ పెట్టడమేంటని వైస్ ఛైర్మన్ శ్రీనివాసబాబు ధ్వజమెత్తారు. అసలు ఏ పనులు నిర్వహిస్తున్నారు? ఎప్పుడు చేస్తున్నారు? అనే విషయం కౌన్సిలర్ల దృష్టికి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.5 లక్షలతో రక్షిత మంచినీటి ట్యాంకుల వద్ద ఏర్పాటు చేసిన క్లోరినేషన్ డౌజర్ల విషయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైకాపా ఫ్లోర్‌లీడర్ వంగవీటి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు జరిగే విధంగా కృషి చేయాలని, కొన్నింటికి విద్యుత్తు సౌకర్యమేలేదన్నారు. మోడల్ అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటులో ఐసీడీఎస్ నిధులు ఎంతని ప్రశ్నించారు. నూతనంగా నిర్మించే గృహాల ప్లానుల ఆమోదంలో ఆలస్యం తగదని, రియల్ ఎస్టేట్ ప్లాట్ల వద్ద బోర్డుల ఏర్పాటులో నిర్లక్ష్యం తగదని 4వ వార్డు కౌన్సిలరు సురేష్‌బాబు ధ్వజమెత్తారు. మొత్తం 31 తీర్మానాలను ప్రవేశపెట్టారు. సమావేశానికి కమిషనర్ శేఖర్‌రావు హాజరు కాకపోవడంపై కౌన్సిలర్లు నిరాశ చెందారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నారని సిబ్బంది చెప్పారు. నూతన సంవత్సర వేడుకను నిర్వహించి ఛైర్మన్ పూర్ణచంద్రరావు, కౌన్సిలర్ల సమక్షంలో కేక్ కోశారు. ప్రజా ప్రతినిధులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



వైకాపా ఫ్లోర్ లీడర్ శ్రీనివాస ప్రసాద్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తున్న ఛైర్మన్ పూర్ణచంద్రరావు

డిసెంబరు 30వ తేదీన గ్యాస్ సరఫరా వివరాలు

కంకిపాడు	
రత్న (హెచ్‌పీ)	- డిసెంబరు 29
ఉషాకిరణ్ (భారత్)	- డిసెంబరు 29
విజయదీప్ (హెచ్‌పీ)	- డిసెంబరు 29
ఉయ్యూరు	
శ్రీమహాలక్ష్మి గ్యాస్	- డిసెంబరు 29
శివకృష్ణ గ్యాస్	- డిసెంబరు 28
అరుణ్ గ్యాస్	- డిసెంబరు 28
వీరమ్మతల్లి గ్యాస్	- డిసెంబరు 29

ఉయ్యూరులో సినిమాలు

సాయిమహల్ : **ఒక్క క్షణం**, శాంతి: **2 కంట్రీస్**, శ్రీనివాస:**ఎంసీఎ..మిడిల్ క్లాస్ అబ్బాయ్**, దీపక్: **హలో**

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

కుందేరు (కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కుందేరులోని అయ్యప్ప స్వామి పడిపూజ శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన హరికృష్ణ దీనిని ఏర్పాటు చేశారు. చలివేంద్రపాలెం బంగారు కంకణ గ్రహీత గురుస్వామి కోసూరి శ్రీనివాసరావు పూజలు నిర్వహించారు. మండలంలోని ప్రొద్దుటూరులోని రామాలయంలో శనివారం ఉదయం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకుడు గూడూరు శ్రీనివాసరవావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కొణతనపాడు చెరువుకు మహర్దశ

ప్రొద్దుటూరు (కంకిపాడు): ప్రొద్దుటూరు శివారు కొణతనపాడులో గత ఏడాది పలు అభివృద్ధి పనులు జరిగాయి. విశాలమైన చెరువులో నీటి నిల్వకు రూ.20 లక్షలతో రక్షణగోడ నిర్మించారు. దీంతో ప్రధాన రహదారి విశాలమవడమే కాకుండా సుమారు రెండు వందల మొక్కల పెంపకానికి అవకాశం ఏర్పడింది. రక్షణగోడ-ప్రధాన రహదారి మధ్యన వీటిని నాటడానికి ఉయ్యూరు కేసీపీ, రోటరీ క్లబ్‌ల సహకారం తీసుకుంటామని సర్పంచి ఈడా కొండలరావు తెలిపారు. కొణతనపాడుతోపాటు మరో శివారు యార్లగడ్డవారి గూడెంలో వీధిదీపాలకు ఎల్ఈడీ ల్యాంపులను అమర్చడంతో విద్యుత్ బిల్లు చాలవరకు తగ్గింది. యార్లగడ్డవారిగూడెం ప్రధాన రహదారిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారు. ఈ రెండు శివారు గ్రామాల్లోనూ 90 శాతం మేర అంతర్గత రహదారులు సీసీ రోడ్లుగా అభివృద్ధి చెందాయి.



రక్షణ గోడతో కళకళ లాడుతున్న చెరువు

బాలుడి అదృశ్యం

కంకిపాడు గ్రామీణం: క్రిస్మస్‌కు ఇంటికి వచ్చిన పదో తరగతి బాలుడు తిరిగి పాఠశాల వసతి గృహానికి వెళుతూ అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెన్నేరు గ్రామ శివారు కోమటిగుంటకు చెందిన బి.రవితేజ.. గన్నవరం మండలం మాదలవారిగూడెంలోని బాలుర వసతి గృహంలో ఉండి పదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 24న రవితేజ తల్లి రాధ క్రిస్మస్ సెలవుకు ఇంటికి తీసుకువచ్చి 27న అతనొక్కడినే తిరిగి పాఠశాలకు పంపింది. మధ్యాహ్నం సమయంలో రవితేజ క్షేమంగా చేరాడో లేదోనని వసతి గృహానికి ఫోనుచేసి విచారించగా.. రాలేదని సమాచారం ఇచ్చారు. దీంతో అతని కోసం స్నేహితులను, బంధువులను వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కంకిపాడు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొర్రా ప్రదీప్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం కంకిపాడులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పీఆర్‌సీ బకాయిలు, రెండు విడతల డీఏ విడుదల చేయాలని, సీపీఎస్ ఉద్యోగులకు ఇటీవల విడుదల చేసిని గ్రాట్యుటీ జీవో 107కు సంబంధించి విధివిధానాలను ఖరారు చేయాలని, కుటుంబ పింఛనుకు సంబంధించిన జీవో 121లోని అసంబద్ధతలను తొలగించాలని, సీపీఎస్ రద్దుకు కమిటీ వేయాలని, 2008 హామీ పత్రాల ఉపాధ్యాయుల వేతన వ్యత్యాసాలను సవరించాలని, బాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు మిగిలిన 30శాతం పదోన్నతి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు ఒక కంప్యూటరు నిపుణుడిని నియమించాలని కోరారు.

'ఎమ్మెల్యేపై దుష్ప్రచారం తగదు'

తెన్నేరు (కంకిపాడు), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌పై వైకాపా జిల్లా అధ్యక్షుడు కె.పార్థసారథి చేస్తున్న దుష్ప్రచారాన్ని సహించేది లేదని తెదేపా ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. శనివారం తెన్నేరులోని కల్యాణ మందిరంలో తెన్నేరు, మారేడుమాక, కోమటిగుంట, జగన్నాథపురం గ్రామాలకు చెందిన తెదేపా ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సారథి మంత్రిగా ఉన్న సమయంలో తమ గ్రామాలను పట్టించుకున్న దాఖలాల్లేవన్నారు. నీటి సంఘం అధ్యక్షుడు మాగులూరి గాంధీ, సర్పంచి కూచిపూడి మేరిమ్మ, ఆయా గ్రామాల తెదేపా నాయకులు యార్లగడ్డ రాజాబాబు, కె.యలమంద, బొమ్మిడి వీరాస్వామి, చిలకలపూడి సత్యనారాయణ, యు.కుటుంబరావు, డి.సూరిబాబు, సూరపనేని తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

కంకిపాడు గ్రామీణం: ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక కోదండ రామాలయంలో ఏపీఎన్జీవోల కంకిపాడు తాలూకా యూనిట్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులు సంఘంగా ఏర్పడి తద్వారా వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. సంఘ పశ్చిమ కృష్ణా అధ్యక్షుడు సాగర్, జడ్పీ ఫ్లోర్‌లీడర్ తాతినేని పద్మావతి, సర్పంచి వజ్రకుమారి పాల్గొన్నారు.



అన్ని వర్గాల ప్రజలకు తెదేపా అండగా ఉంటుందని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం ఉయ్యూరులోని పెద్ద ముఠా సంఘానికి ఎమ్మెల్సీ వై.వి.బి కుర్చీలను బహూకరించారు. ఇటీవల సంఘ ప్రతినిధులు ఎమ్మెల్సీ కార్యాలయానికి వెళ్లి సాయం కోరారు. కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం ప్రతినిధులు సాంబయ్య, నారాయణ, చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఉయ్యూరు

మైనార్టీలు సంయమనంతో సహకరించాలి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: సామరస్య భావనతో ఉండే ముస్లిం మైనార్టీలు సంయమనంతో ఉండి శాంతియుత వాతావరణానికి సహకరించాల్సిన అవసరం ఉందని విజయవాడ తూర్పు విభాగం ఏసీపీ విజయభాస్కర్ అన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసు శాఖను సంప్రదించి తగిన సహాయాన్ని పొందాలని సూచించారు. శనివారం ఆయన జామియా మసీదు ప్రాంతంలోని మదర్సా ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సీఐ సత్యనారాయణ, పట్టణ ఎస్ఐ రాంబాబు, మైనార్టీ నాయకులు అంజుమన్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం, సులేమాన్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ విజయభాస్కర్

జాతీయ స్థాయి తైక్వాండోలో ప్రతిభ



ఆనంద్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

కంకిపాడు గ్రామీణం: కేరళలో ఈ నెల 27 నుంచి 29 వరకు జరిగిన 32వ జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలో కంకిపాడుకు చెందిన సిగిరెడ్డి ఆనంద్‌కుమార్ మూడో స్థానంలో నిలిచాడు. 72-78 కిలోల విభాగానికి చెందిన ఈ పోటీలకు ఆనంద్ కుమార్ విశాఖ జిల్లా కశింకోటకు చెందిన డ్రాగన్ టైగర్ మాస్టర్ డీవీవీ సత్యనారాయణ వద్ద శిక్షణ పొందినట్లు చెప్పారు. ఆనంద్‌ను ఆ కేంద్రం అధ్యక్షుడు కె.సోమేశ్వరరావు అభినందించారు. దేశ నౌకాయాన వైస్ అడ్మిరల్ ఎస్.వి.బొకాయ్ పాల్గొన్నారు.

పెనమలూరు



పూర్తయిన రహదారి పనులు

పోరంకి(పెనమలూరు): రూ.40 లక్షలతో చేపట్టిన పోరంకి శ్రీనివాసనగర్ కాలనీ ప్రధాన రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వీటికి రెండు వైపులా కాల్వలు సైతం పూర్తయ్యాయని కార్యదర్శి బాపూజీ తెలిపారు. కాలనీలో పల్లంగా ఉన్న స్థలాల యజమానులకు పంచాయతీ నోటీసులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

దుమ్ముతో ప్రజల అవస్థలు

గ్రామస్థుల ఆందోళనతో నిలిచిన టిప్పర్లు

హామీతో ఆందోళన విరమణ

తోట్లవల్లూరు,న్యూస్‌టుడే: విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ పనులకు భద్రిరాజుపాలెం నుంచి బుసకను టిప్పర్లతో రాత్రి, పగలు తోట్లవల్లూరు మీదుగా రవాణా చేస్తున్నారు. దీంతో ప్రధాన రహదారి ధ్వంసమవ్వడంతో పాటు దుమ్ము రేగుతున్నా పట్టించుకోకపోవడంతో శనివారం గ్రామస్థులు టిప్పర్లను నిలుపుదల చేసి ఆందోళన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై ఉపాధిహామీ మండలి రాష్ట్ర డైరక్టర్ వీరంకి గురుమూర్తి, సర్పంచి చిరుమామిళ్ల ఉమాదేవి ఆధ్వర్యంలో గ్రామస్థులు రాకపోకలను స్తంభింపజేసి రహదారిపై ఆందోళన నిర్వహించారు. దీంతో టిప్పర్లు అనేకం రహదారికి రెండు వైపులా నిలిచిపోయాయి. గ్రామంలో ప్రధాన రహదారిపై దుమ్ము రేగకుండా రోజూ ఉదయం, సాయంత్రం నీటితో తడపాలని, బుసక టిప్పర్లపై పరదా కప్పాలని, తోట్లవల్లూరు-ఉయ్యూరు ఆర్ అండ్ బి రహదారి టిప్పర్ల రాకపోకల వలన పెద్ద గుంతలు పడ్డాయనీ, యాకమూరు వద్ద రహదారి అంచులు ప్రమాదభరితంగా మారాయని వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. ఎస్ఐ ప్రసాద్ సంఘటాస్థలానికి తరలివచ్చి సమస్యలపై ఆందోళనకారులతో చర్చించారు. అనంతరం తహసీల్దార్ భద్రు, ఎస్ఐ ప్రసాద్ దిలీప్ కంపెనీ ప్రతినిధి జైకాంత్, ప్రజాప్రతినిధులతో చర్చలు జరపగా కంపెనీ ప్రతినిధి ప్రజల డిమాండ్లకు అంగీకారం తెలిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో నాయకులు నెక్కలపూడి మురళి, చింతా రాజా, తోట సాయిబాబు, రత్నకోటయ్య, వల్లూరు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను హైజాక్ చేస్తున్నారు

అధికార పార్టీ సభ్యులపై ప్రతిపక్ష సభ్యుల మండిపాటు

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను కానూరుకు చెందిన అధికార పార్టీ నాయకులు వాటిని హైజాక్ చేస్తున్నారని వైకాపా ఎంపీటీసీ సభ్యులు ధ్వజమెత్తారు. శనివారం ఇక్కడ జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. పైఅంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యులు రాద్ధాంతానికి దిగారు. వైకాపా సభ్యుడు చాంద్‌బాషా మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన వ్యవహారాలను కానూరులో అధికార పార్టీ నాయకులు తమ నివాసాల్లోనే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాల్సిన వ్యవహారాలను తెదేపా నాయకులు హైజాక్ చేసి తమ అధీనంలోకి తెచ్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై తెదేపా సభ్యుడు కొణిజం వెంకటేశ్వరరావు జోక్యం చేసుకొని ప్రతిపక్ష సభ్యుడి ఆరోపణలను తిప్పికొట్టారు. కేవలం దరఖాస్తుల్లో పేర్కొన్న పేర్లలో వచ్చిన అక్షరదోషాలను సరిచేయడానికి అర్జీదారులకు అవగాహన కల్పిస్తున్నామని, అవగాహనతో మాట్లాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రెండు పార్టీల సభ్యుల నడుమ వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంపీడీవో కొడాలి అనూరాధ మాట్లాడుతూ ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. శుద్ధ జల కేంద్రాల విషయంలో తెదేపా నాయకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష సభ్యుడు చాంద్‌బాషా ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ఎంపీటీసీ సభ్యుల సంఘం అధ్యక్షులు కాసర్నేని మురళీ మాట్లాడుతూ వణుకూరుతోపాటు పలు గ్రామాల్లో నకిలీ ఇంటి ప్లాన్లు పుట్టుకు వస్తున్నాయని వీటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం పలు శాఖల అధికారులు అభివృద్ధి పనులపై సభ్యులకు అవగాహన కల్పించారు. సమావేశానికి గైర్హాజరైన పలు శాఖల అధికారులపై కలెక్టరుకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. సమావేశానికి ఎంపీపీ బొర్రా కనకదుర్గ అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కోయ ఆనంద్, తహసీల్దార్ మురళీకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ తాతబాబు, వ్యవసాయ శాఖాధికారి లంకా శ్రీనివాస్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


తెదేపా, వైకాపా సభ్యుల వాగ్వాదం

సిద్ధార్థ అకాడమీ అంతర్ కళాశాలల

అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు కూడా చదువులో భాగమేనని వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల కన్వీనర్, సిద్ధార్థ అకాడమీ ఉపాధ్యక్షుడు మలినేని రాజయ్య పేర్కొన్నారు. కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సిద్ధార్థ అకాడమీ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఏర్పాటుచేసిన అథ్లెటిక్స్ ట్రాక్‌ను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏవీరత్నప్రసాద్, కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు వైవీఆర్‌కేప్రసాద్ పర్యవేక్షించారు. సిద్ధార్థ విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న 190 మంది బాలబాలికలు ఈ పోటీల్లో తలపడ్డారు. 100మీ., 400మీ., 1500మీ., 3000మీ., 5000మీ., 4×100మీ. రిలే, 4×400మీ. రిలే, లాంగ్ జంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని కార్యనిర్వాహక కార్యదర్శి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పెనమలూరు, న్యూస్‌టుడే: గంగూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భోగుల వెంకటరమణ(48) పోరంకిలో నివసిస్తూ ప్లాట్‌ఫారంపై రిక్షా నడుపుతుంటాడు. శుక్రవారం రాత్రి గంగూరు వద్ద బందరు రోడ్డు దాటుతుండగా కంకిపాడు వైపు వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ అతనిని స్థానికులు ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలు, వ్యాయామంపై దృష్టిసారిస్తే మేలు

పోరంకి(పెనమలూరు), న్యూస్‌టుడే : పోరంకి శ్రీఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలోని గార్డెన్ ప్లేస్కూల్‌లో శనివారం నిర్వహించిన కిడ్స్‌ఫెస్ట్ కార్యక్రమాన్ని జడ్పీ ఛైర్మన్ గద్దె అనూరాధ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కూడిన విద్య చిన్నారుల్లో మానసిక పరిపక్వత నిస్తుందన్నారు. పేర్కొన్నారు. చిన్నారులను కేవలం చదువులకే పరిమితం చేయడం సరికాదన్నారు. క్రీడలు, వ్యాయామం చిన్ననాటి నుంచే అలవర్చాలని తెలిపారు. అనంతరం ప్రదర్శనల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు జడ్పీ ఛైర్మన్ బహుమతులను అందజేశారు. అంతకు ముందు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈత కొలనును ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ యార్లగడ్డ రాజబాబు, తోటకూర సుబ్బారావు, తల్లితండ్రులు, పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.


ఈతకొలను ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్మన్ గద్దె అనూరాధ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్

గాయపడ్డ తాపీ కార్మికుడి మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే : భవనంపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భవన నిర్మాణ కార్మికుడు పప్పుల సూర్యనారాయణ(32) శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన అతడు యనమలకుదురులో నివాసముంటూ తాపీ పనులు చేస్తుంటాడు. శుక్రవారం సాయంత్రం పని చేస్తున్న భవనం మూడో అంతస్తుపై నుంచి కిందకు పడి తీవ్ర గాయాలపాలైన సంగతి తెలిసిందే. మృతుని కుటుంబ సభ్యులకు సీఐటీయూ నాయకులు అండగా నిలిచారు. భవనం యజమాని నుంచి రూ.3.50 లక్షలు పరిహారం అందేలా చర్యలు తీసుకున్నారు. సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి సాయం అందేలా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు, షేక్ ఖాసిం, కోసూరి రాఘవయ్యలు డిమాండ్ చేశారు.

ఘనంగా జెండా పండుగ

గంగూరు(పెనమలూరు), న్యూస్‌టుడే: గంగూరులో గ్యార్మీ షరీఫ్ పండుగ (జెండా పండుగ)ను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరంతా జెండాలతో ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు.


జెండాలను ఊరేగిస్తున్న చిన్నారులు



కొత్త సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు అవసరం

ఉయ్యూరు, న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాఖాపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజయవాడ తూర్పు ఏసీపీ విజయభాస్కర్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఉయ్యూరు పట్టణ పోలీసు స్టేషన్లో పోలీసు అధికారులతో సమీక్షించారు. యువత మద్యం తాగి వాహనాల్ని నడపకూడదని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఏసీపీ సూచించారు. సీఐ సత్యనారాయణ తాము తీసుకుంటున్న చర్యలను వివరించారు. నియమావళికి అనుగుణంగా మద్యం దుకాణాలు నిర్వహించుకోవాలని, మైనర్లకు అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖకు లక్ష్యానికి మించి ఆదాయం

కంకిపాడు, న్యూస్‌టుడే: కంకిపాడు సబ్-రిజిస్ట్రారు కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి లక్ష్యాన్ని మించి ఆదాయం లభించింది. స్థానిక సబ్-రిజిస్ట్రారు ఎన్.వి.వి.త్రినాథరావు ఈ ఏడాది నవంబరు చివరి నాటికి ఆదాయ లక్ష్యం రూ.24.88 కోట్లు కాగా, దానికి రూ.27 కోట్లు ఆదాయం సమకూరిందన్నారు. 130 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు. సుమారు ఆరువేల దస్తావేజులను రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. మూడేళ్లతో పోల్చితే వీటి సంఖ్య తక్కువన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.38.87 కోట్లు లక్ష్యంగా ప్రభుత్వం నిర్ధారించిందన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో రిజిస్ట్రేషన్లు పెరగవచ్చన్నారు. తద్వారా లక్ష్యాన్ని అధిగమించే అవకాశం ఉందన్నారు.



విజయవాడ మధ్య

'హోంమంత్రి చినరాజప్ప రాజీనామా చేయాలి'

గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఒక మసీదులో మౌజన్‌ను హత్య చేయడం రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉందో తెలుస్తుందని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి చినరాజప్ప తన పదవికి రాజీనామా చేయాలని ముస్లిం ఐక్యవేదిక న్యాయసలహాదారుడు పూనూరు గౌతమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జలీల్‌తో కలిసి శనివారం గాంధీనగర్‌లోని సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు మసీదును నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమావేశంలో సంఘం నాయకులు అబ్దుల్ రెహ్మాన్, షేక్ షాజీ తదితరులున్నారు.

'ఉగాదిని విడిచి జనవరి 1న వేడుకలు తగదు'

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతికి ప్రతీకైన ఉగాదిని విడిచి జనవరి ఒకటోతేదీన వేడుకలు ఆర్భాటంగా జరుపుకోవటం తగదని విశ్వ హిందూ పరిషత్ విజయవాడ మహానగర్‌శాఖ విమర్శించింది. 70 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇంకా విదేశీ విషసంస్కృతి నడుస్తూనే ఉందంటూ శనివారం రాఘవయ్యపార్కు సమీపంలోని స్వామి వివేకానందుడి విగ్రహం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సానా శ్రీనివాసరావు, వి.దుర్గాప్రసాద్, చల్లా లక్ష్మీనారాయణ, ఎ.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లే ప్రాథమిక పాఠశాల

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తికి ప్రాథమిక పాఠశాలే ఇల్లు అని అక్కడ 25 శాతం విజ్ఞానం నేర్చుకుంటే మిగిలిన 75 శాతం విజ్ఞానం సమాజం నుంచి నేర్చుకుంటామని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం కమాండెంట్ డాక్టర్ కె.ఎన్.రావు పేర్కొన్నారు. శనివారం మహాత్మాగాంధీరోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో 'మనిషే.... పుస్తకం' కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కె.ఎన్.రావు తాను జీవితంలో ఎలా పైకి వచ్చింది వివరించారు. ఠాగూర్ గ్రంథాలయాధికారిణి ఎం.ఝాన్సీరాణి, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వైట్ల కృష్ణప్రసన్న, విజయవాడ సైకిల్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి వల్లభనేని సత్యనారాయణ, అధ్యాపకులు సింగ్, ప్రత్యేక రక్షణదళం అధికారులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ కె.ఎన్.రావు దంపతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

సత్యం ఔన్నత్యం ప్రకటించిన 'హరిశ్చంద్ర'

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తాత్కాలికంగా కష్టాలు ఎదురైనా, అంతిమ విజయం సత్యానిదే నంటూ చాటిన సత్యహరిశ్చంద్ర నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. రాష్ట్రభాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో



సత్యహరిశ్చంద్ర నాటకంలోని సన్నివేశం

శుభోదయ కల్చరల్ ఆర్ట్స్ బృందం గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో సత్యహరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శించింది. విశ్వామిత్రుడుగా ఎం.శివశంకరరావు, ఒకటో హరిశ్చంద్రుడిగా డి.హనుమంతరావు, రెండో హరిశ్చంద్రుడిగా షేక్ బాబావలి, మూడో హరిశ్చంద్రుడిగా ఎస్.వి.మోహన్‌ప్రసాద్, నాలుగో హరిశ్చంద్రుడిగా ఎస్.సంగయ్య, చంద్రమతిగా డి.సరోజిని, లోహితాస్యుడిగా చిరంజీవి నటించారు. సుప్రసిద్ధ రంగస్థల రచయిత, దర్శకుడు సుఖమంచి కోటేశ్వరరావు తొలుత జరిగిన సభాకార్యక్రమంలో అతిథిగా పాల్గొని, కళాకారులను అభినందించారు.

ముస్లింల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి: ఎమ్మెల్యే



మహిళలకు ప్లాస్టిక్ డబ్బాలు అందజేస్తున్న ఉమా, త్రిమూర్తిరాజు, తదితరులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : రామకృష్ణాపురంలోని హజరత్ మహబూబ్ సుభానీ దర్గా ఉరుసు మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముస్లింలకు ఎల్లప్పుడు సహకారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, షఫీ, మసీదు పెద్దలు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్తకు రూ.2లక్షలు చెక్కు అందజేత : 53వ డివిజన్ రామకృష్ణాపురంలోని నీలి రౌతు నారాయణరావు తెదేపా కార్యకర్త వైజాగ్‌లో రైలు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయనకు చంద్రన్న బీమాలో రూ.2లక్షలు చెక్కును భార్య రూపవతికి అందించారు. కార్యక్రమంలో ఉపమేయర్ గోగుల రమణారావు, శేషంరాజు, లూర్థురాజు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

అజిత్‌సింగ్‌నగర్: మధ్యనియోజకవర్గ శాసన సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు శనివారం తెదేపా కార్యాలయంలో కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో ఉండేందుకు జన్మభూమిలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, కైకాల చరణ్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

పాయకాపురం : పాయకాపురంలోని శ్రీ వాసవ్య ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో 2018 కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం శనివారం సాయంత్రం జరిగింది. తొలుతగా శ్రీవిశ్వమాత వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంఘ అధ్యక్షులు పందిరి బాల వెంకట సుబ్రహ్మణ్యం కాలమానిని ఆవిష్కరించారు. రాష్ట్ర ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి జి.మోహనరావు, కోశాధికారి రావూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు పి.సత్యనారాయణ, డి.నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ప్రకాష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో నగరం ముందు ఉండాలి

సత్యనారాయణపురం: స్వచ్ఛత విషయంలో విజయవాడ నగరం ప్రథమ స్థానంలో నిలువాలనే ధ్యేయంతో పని చేస్తున్న నగరపాలక సంస్థకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు కోరారు. 46వ డివిజన్లో కార్పొరేటర్ పి.త్రిమూర్తిరాజుతో కలిసి ప్రతి ఇంటికి తడి, పొడి చెత్త సేకరణకు ప్లాస్టిక్ డబ్బాలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ముందుగా తమ ఇంటి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న బుట్టలను వినియోగించి తడి, పొడి చెత్తలను వేరు వేరుగా వాటిలో వేయాలన్నారు. వాటిని పారిశుద్ధ్య సిబ్బంది సేకరించి వర్మికంపోస్టు ప్లాంటుకు తరలిస్తారని తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉంటే ఆ ప్రాంతం శుభ్రంగా ఉంటుందని, దాని మూలంగా నగరం శుభ్రపడుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం నాయకులు పడమటి రామకృష్ణ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థికసహాయం: అనారోగ్యంతో బాధపడుతున్న ముత్యాలంపాడుకు చెందిన అరుణ అనే మహిళకు శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.56వేల చెక్కును బాధితురాలి కుటుంబసభ్యులకు శాసనసభ్యులు ఉమా, కార్పొరేటర్ త్రిమూర్తిరాజు అందజేశారు.

ఉత్సాహంగా వార్షికోత్సవం

సత్యనారాయణపురం: విద్యార్థులను అన్నిరంగాల్లో ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు అయోధ్యనగర్లోని శారదా విద్యాలయం ఎయిడెడ్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ అన్నారు. శనివారం పాఠశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు.

రైల్వే జోన్‌ను వెంటనే ప్రకటించాలి

గాంధీనగర్ (విజయవాడ): ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.సుందరరామరాజు డిమాండ్ చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం నిర్మాణం జాప్యం లేకుండా కేంద్రం నిధులు కేటాయించాలని, ప్రాజెక్టు నిర్మాణ పూర్తయ్యే వరకు గోదావరి జలాలను పెన్నాకు తరలింపు నదుల అనుసంధాన కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. జనవరి 23న నేతాజీ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని తీర్మానించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో షేక్ అజమ్ భాషా, సుభాష్‌చంద్రారెడ్డి, ఎం.సుబ్బరాజు, సుంకర వీరభద్ర ప్రసాద్, వి.రంగబాబు, లంకా కృష్ణమూర్తి, సుభాష్‌చంద్రబోస్, ఆర్.వి.లక్ష్మి, దుర్గా తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు.

కుంచెతో అపురూప భావాలు



నారాయణరావుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొండా

సీతారాంపురం, న్యూస్‌టుడే: కుంచెతో అపురూప భావాలను పలికించిన వ్యక్తి గొర్తి నారాయణరావు అని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కొనియాడారు. సీతారాంపురంలోని విక్రాంత్ పబ్లిషర్ ప్రాంగణంలో శనివారం పబ్లిషర్ అధినేత గొర్తి నారాయణరావు సంతాప సభ నిర్వహించారు. సంతాప సభలో బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సునిశిత భావాలను సైతం తన గీతలతో సులభంగా వివరించవచ్చని నిరూపించిన వ్యక్తి నారాయణరావుగా పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు.. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీహెచ్‌బాబూరావు మాట్లాడుతూ విక్రాంత్ సంస్థ ద్వారా ఎంతో మందికి జీవనోపాధి కల్పించడం సంతోషంగా ఉందన్నారు. నారాయణరావు పలు కథలు, నవలలు, ప్రచురణ సంస్థలకు, గీసిన చిత్రమాలిక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో తెదేపా నాయకులు కాట్రగడ్డ బాబు, దేవినేని అవినాష్, కార్పొరేటర్లు వీరమాచనేని లలిత, గండూరి మహేష్, హరిబాబు, వివిధ సంఘాల నాయకులు,, రాష్ట్ర పబ్లిషర్ సంఘం ప్రతినిధులు, బుక్ సెల్లర్స్, ఇతర ప్రముఖులు పాల్గొని గొర్తి నారాయణరావు కుమారులు శ్రీనివాస చక్రవర్తి, వీడీవీప్రసాద్‌తో కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి

విజయవాడ నేరవార్తలు: రాజమండ్రిలోని లాలాచెరువు బత్తిననగర్ నురాని మసీదులో ముస్లిం మత పెద్ద ఫారూక్ హత్య కేసులో నిందితులను పట్టుకోవాలని విజయవాడకు పలువురు మత పెద్దలు పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్‌ను కోరారు. విజయవాడ నగరంలోని మసీదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం పలువురు మత పెద్దలు పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్‌ను కలుసుకుని ఒక వినతిపత్రం సమర్పించారు.

పాఠ్యాంశాల బోధనపై సదస్సు



మాట్లాడుతున్న ఇవటూరి శ్రీనివాస్

మాచవరం (సీతారాంపురం): రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ద్వారా ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న వర్చువల్ తరగతి గదుల్లో బోధిస్తున్న పాఠ్యాంశాల, పాఠ్యప్రణాళికపై శనివారం ఒక్క రోజు సదస్సును నిర్వహించారు. సదస్సులో రిసోర్సు పర్సన్‌గా కళాశాల సంస్కృత ఆచార్యులు డాక్టర్ ఇవటూరి శ్రీనివాస్ వర్చువల్ తరగతి ఉద్దేశం, పాటించాల్సిన విధివిధానాలు, పాఠ్యప్రణాళిక తయారీ, తరగతి నిర్వహణ, విద్యార్థులను ప్రశ్నించే విధానం, సందేహ నివృత్తి వంటి పలు అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం అధ్యాపకులతో చర్చా కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న ఆచార్య శ్రీనివాస్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి, పలువురు అధ్యాపకులు సర్వీసులో చివరి పనిరోజు కూడా అకడమిక్ విషయాలపై సదస్సు నిర్వహించినందుకు ప్రత్యేకంగా అభినందించారు.

కాపునాడు సభ్యుల నియామకం

గాంధీనగర్: ఆంధ్రప్రదేశ్ కాపునాడు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పలువురి నియామకాలు జరిగాయి. కాపునాడు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కానాల శ్రీనివాసరావు, నగర ప్రధాన కార్యదర్శిగా పైడి వెంకట్రావు, కార్యదర్శిగా కఠారి రమేష్, నారిండి రవీంద్రబాబులకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిళ్లా వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బేతు రామ్మోహనరావు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షుడు యర్రంశెట్టి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తిని నిరూపించేందుకు వివిధ రకాల ప్రయోగాలు, ప్రదర్శనలు దోహదపడతాయని శారదా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.శ్రీధర్ అన్నారు. శారదా పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. శారదా విద్యాసంస్థల కార్యదర్శి కుందాసీతారామశాస్త్రి ప్రదర్శనను ప్రారంభించారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు ఆర్.డి.షా, కారస్పాండెంట్, ఎస్.వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఆతీ సూర్యనారాయణశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న వరప్రసాద్, శ్రీధర్

విజయవాడ మధ్య

నేడు చిత్రకళలో శిక్షణ

సత్యనారాయణపురం: ఆంధ్రా అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారుడు విశ్వనాథం చిత్రకళపై ఆదివారం ఉదయం ముత్యాలంపాడులోని ఎం.ఎస్. మూర్తి ఆర్ట్స్ గ్యాలరీలో శిక్షణ ఉంటుందని సంస్థ కార్యదర్శి .సాయిబాబు ఓ ప్రకటనలో తెలిపారు.

పనివేళల్లో మార్పు

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే: సత్యనారాయణపురం భగత్‌సింగ్ రహదారిలోని ఆంధ్రాబ్యాంకు లక్ష్మీనగర్‌శాఖ పని వేళలను జనవరి ఒకటో తేదీ నుంచి మారుస్తున్నట్లు సీనియర్ బ్రాంచి మేనేజర్ రమణజ్యోతి తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాంకు తెరచి ఉంటుందన్నారు. వ్యాపార లావాదేవీలు 4గంటలతో ముగుస్తాయన్నారు.

ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం

కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళిక ✪ సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పోరాటాలు సాగిస్తామని సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. హనుమాన్‌పేట సీపీఐ భవన్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27, 28 తేదీల్లో సీపీఐ 22వ నగర మహాసభల్లో నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. నగర పార్టీ సహాయ కార్యదర్శిలుగా జి.కోటేశ్వరరావు, చలసాని అజయ్‌కుమార్, కార్యదర్శివర్గ సభ్యులుగా పల్లా సూర్యారావు, టీవీ రమణమూర్తి, లంకా దుర్గారావు, సీహెచ్.శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, ఈడే ప్రసాద్, అప్పరబోతు రాము, రెడ్డిపల్లి దుర్గారావు, ఇజ్జాడ లక్ష్మి, సంగుల పేరయ్య, చీపిళ్ల సత్యనారాయణ, కె.వి.భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, ఈమని దాము, నక్కా వీరభద్రరావు, కొట్టు రమణారావు, షేక్ మౌలాలి, బి.ప్రభాకర్, తూనం వీరయ్య, నగర కార్యవర్గానికి ఆహ్వానితులుగా కుర్రా శివకుమార్, మందలపు శ్రీనివాస్, ఓర్సు భారతి, కొడాలి ఆనందరావులతో పాటు 62మంది సమితి సభ్యులను, ముగ్గురు గౌరవ ఆహ్వానితులు, 12 మంది ఆహ్వానితులు, 13మంది క్యాండిడేట్లను మహాసభ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈమేరకు పలు తీర్మానాలు చేసినట్టు వివరించారు. నగర సమస్యలపై ఇక పోరాటాలు ముమ్మరం చేస్తామని, ప్రజల్లోకి వెళ్తామన్నారు.

నిస్వార్థ సేవలతో గుర్తింపు

రైల్వేస్టేషన్,న్యూస్‌టుడే: ఉద్యోగ పర్వంలో నిబద్ధత, నిస్వార్థంగా 35 ఏళ్లపాడు సేవలు అందించిన వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయమని రైల్వే కోర్టు న్యాయమూర్తి ఎ.రామచంద్రరావు అన్నారు. రైల్వే కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా పదవీవిరమణ చేసిన దోనెపూడి వెంకటేశ్వరరావు పదవీవిరమణ అభినందన సభలో న్యాయమూర్తి రామచంద్రరావు మాట్లాడారు. రైల్వే కోర్టు సహాయకులు భీరం గాంధీ, పాషా, న్యాయవాదులు సురేష్, సువర్ణరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వేములపల్లి వామనరావుకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న భాస్కరరావు, లక్ష్మీనరసయ్య, జి.వి.మోహన్‌ప్రసాద్, విల్సన్ తదితరులు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: స్వాతంత్రోద్యమ పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్లిన వేములపల్లి వామనరావు నిరాడంబరుడని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ ఛైర్మన్ డాక్టర్ నాగులపల్లి భాస్కరరావు అన్నారు. శనివారం గవర్నర్‌పేటలోని స్వాతంత్ర్యసమరయోధుల భవనంలో ఈ నెల 25న మరణించిన స్వాతంత్ర్యసమరయోధుడు వేములపల్లి వామనరావు సంతాపసభ జరిగింది. సర్వోదయ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ జి.వి.మోహనప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాగులపల్లి భాస్కరరావు మాట్లాడుతూ జైలు నుంచి విడుదలైన తరువాత పలు విద్యాసంస్థలను వామనరావు స్థాపించారన్నారు. ఉపాధ్యాయుడిగా ఎంతో మందికి మార్గదర్శకుడయ్యాడని వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులు పావులూరి శివరామకృష్ణయ్య, కర్నాటి లక్ష్మీనరసయ్య, సీపీఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, సమతా పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు వి.వి.కృష్ణారావు, సీపీఐ ఎంఎల్ నాయకులు భార్గవ్‌శ్రీ, వివేకానంద యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కృష్ణప్రసన్న, మోతుకూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

మదిదోచిన మధుర స్వరాలు



పాటలు పాడుతున్న గాయకులు

విజయవాడ సాంస్కృతికం: శ్రీ కళాభారతి, తెలుగు కళావాహిని, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ సంస్థల సంయుక్త నిర్వహణలో శనివారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదికపై నిర్వహించిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి ప్రేక్షకులను పరవశింపజేసింది. గాయనీగాయకులు డి.చంద్రశేఖర్, కె.దుర్గాప్రసాద్, టి.వి.సుబ్రహ్మణ్యం, జయప్రభ, చందన, శుభశ్రీ, సుచరిత, రామభద్రకుమార్ తదితరులు సినీ గీతాలు ఆలపించారు. ఆయా కళాకారులకు దావులూరి వీరభద్రరావు కీబోర్డుతో, చిట్టిబాబు తబలతో, రామ్మోహన్ రిథమ్స్‌తో, సురేష్ ప్యాడ్స్‌తో సహకరించారు. తుర్లపాటి కుటుంబరావు, తటవర్తి సూర్యనారాయణ, శింగంశెట్టి పెదబ్రహ్మం అతిథులుగా పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే: ఆపన్నులను ఆదుకునేందుకు షిర్డిసాయి ప్రేమీమండలి కృషిచేస్తుందని ముత్యాలంపాడులోని షిర్డిసాయిబాబా ప్రేమీమండలి గౌరవాధ్యక్షులు పి.గౌతంరెడ్డి అన్నారు. 2018నూతన ఆంగ్లసంవత్సర క్యాలెండర్‌ను శనివారం షిర్డిసాయిబాబామందిరంలో ఆవిష్కరించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి బాబాదర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కమిటీ అధ్యక్షులు లక్ష్మణరావు, సభ్యులు శ్రీహరి, కుంచనపల్లి రవిశంకర్, శ్రీనివాస్, సుబ్బారావు, పాల్గొన్నారు.

జాతీయ నెట్‌బాల్ పోటీలకు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కొత్త వచ్చే నెల 2 నుంచి నిర్వహించే 63వ జాతీయ స్కూల్ గేమ్స్ నెట్‌బాల్ పోటీలకు మాచవరంలోని వాణి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జి.వెంకటరమణ ఎంపికయ్యాడని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎ.ఝాన్సీలక్ష్మి తెలిపారు. ఇటీవల స్టేడియంలో నిర్వహించినపోటీల్లో వెంకటరమణ చక్కని ప్రతిభను ప్రదర్శించారన్నారు.

విజయవాడ తూర్పు



నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బొండా

కుంచెతో అపురూప భావాలు

సీతారాంపురం, న్యూస్‌టుడే: కుంచెతో అపురూప భావాలను పలికించిన వ్యక్తి గొర్తి నారాయణరావు అని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కొనియాడారు. సీతారాంపురంలోని విక్రాంత్ పబ్లిషర్ ప్రాంగణంలో శనివారం పబ్లిషర్ అధినేత గొర్తి నారాయణరావు సంతాప సభ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీహెచ్‌బాబూరావు మాట్లాడారు. ఈ సందర్భంగా 1958 నుంచి 1968 మధ్య కాలంలో నారాయణరావు పలు కథలకు, నవలలకు, ప్రచురణ సంస్థలకు, గీసిన చిత్ర మాలిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. దేవినేని అవినాష్, కాట్రగడ్డ బాబు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం ఛైర్మన్ సింహపూరి కనకాచారి, చిత్ర కారులు, రాష్ట్ర పబ్లిషర్ సంఘం ప్రతినిధులు, నారాయణరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి

విజయవాడ నేరవార్తలు: రాజమండ్రిలోని లాలాచెరువు బత్తిననగర్ నురాని మసీదులో ముస్లిం మతపెద్ద ఫారూక్ హత్య కేసులో నిందితులను పట్టుకోవాలని విజయవాడకు పలువురు మత పెద్దలు శనివారం పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్‌ను కోరారు.

రెండో డివిజన్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

భారతీనగర్ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే: రెండో డివిజన్ వెటర్నరీ కాలనీ పార్కు జిమ్ భవన నిర్మాణానికి భాగస్వామ్యం కింద రూ.5,07,000 చెక్కును శనివారం కాలనీ వాసులు మేయర్ కోనేరు శ్రీధర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కాలనీ, వెటర్నరీకాలనీలో సమస్యలను పరిశీలించారు. ఎన్టీఆర్ కాలనీలోని 2వ రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాల తొలగించాలని స్థానికులు కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. కార్ల సర్వీసింగ్ కేంద్రాల వద్ద వచ్చే మట్టి, మురుగునీరు రోడ్ల మీదకు వస్తుందని చెప్పగా, నిర్వాహకులకు అపరాధ రుసుము వేయాలని స్థానిక శానిటరీ అధికారి ఆయూబ్‌కు సూచించారు. ఖాళీ స్థలాలకు పన్ను వెంటనే వేయాలని చెప్పారు. రహదారిలో వాహనాల రాకపోకలకు అడ్డుగా ఉన్న రాళ్లు, రప్పలు, మూటలను అడ్డుతొలగించాలని ఆదేశించారు. కాలనీలోని మలినేని నాగేశ్వరరావు లైబ్రరీపై మొదటి అంతస్తును బైలా ప్రకారం నిర్మాణం చేయాలన్నారు. భూగర్భ, తాగునీటి పైపులకు సంబంధించి రోడ్డును తవ్వితే తిరిగి తారుతో పూడ్చి వేసి రోడ్డు కటింగ్ ఛార్జీలను నగరపాలక సంస్థకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈ నాగవరప్రసాద్‌కు సూచించారు. కార్పొరేటర్ దేవినేని అపర్ణ, చీఫ్ ఇంజినీర్ ఆదిశేషు, ముఖ్య వైద్యాధికారి సీహెచ్ బాబూ శ్రీనివాస్, కోనేరు శ్రీనివాస్, ప్రభాకర్, దాసరి హరికృష్ణ, పిచ్చయ్య, పాలెపు దుర్గారావు, కాలనీవాసులు పాల్గొన్నారు.



కాలనీ సమస్యలు పరిశీలిస్తున్న మేయర్ శ్రీధర్ తదితరులు





స్ప్రింగ్ ఫీల్డ్స్ ప్లే పాఠశాలలో శనివారం అకడమిక్ కరికులం థీమ్ ప్రదర్శన నిర్వహించారు. వాతావరణం, సౌరశక్తి, రవాణా వ్యవస్థ, జంతువులు, వ్యవసాయంతో పాటు 30 నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు.

– మొగల్రాజపురం(విజయవాడ సిటీ) న్యూస్‌టుడే

నిత్యావసరాలు పంపిణీ

పటమట, న్యూస్‌టుడే: పటమటలంకలోని నెల్లూరు రవీంద్రభారతి స్కూల్‌లో విద్యార్థులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పటమటలోని చైల్డ్ ఎయిడ్ ఫౌండేషన్, కృష్ణలంకలోని మదర్ థెరిస్సా శిశుమందిర్‌లకు నిత్యావసర వస్తువులను అందజేసినట్లు పి.సుమాకిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

❖ మొగల్రాజపురంలోని నెల్లూరు రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు శనివారం నవజీవన్ బాలభవన్ నిర్వాహకులకు బియ్యం, ఆట పరికరాలు, పెన్నులు, రాత పుస్తకాలు, పెన్సిళ్లు అందజేశారు.



భవానీపురంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్

ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్

భవానీపురం, న్యూస్‌టుడే: కృష్ణానది ఒడ్డున పున్నమి ఘాట్ వద్ద బొబ్బూరి మైదానంలో ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంటోంది. ప్రపంచ వింతలు, అద్భుత కళాఖండాల నమూనాలతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. అరవై రోజుల పాటు ఎగ్జిబిషన్ ఉంటుంది. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఎం.రాజారెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా విజయవాడ నగరంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.



ఐలా పదవీకాలం పొడిగిస్తూ చేసిన తీర్మానం చెల్లదు: ఏటీప



కేసు పత్రాలు చూపుతున్న అధ్యక్షుడు వెంకటరమణారావు. చిత్రంలో శివకుమార్, హుస్సేనీ బాబా తదితరులు

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఐలా సర్వీస్ సొసైటీ పాలకవర్గం పదవీ కాలం మూడేళ్ల నుంచి ఐదేళ్లకు పొడిగిస్తూ చేసిన తీర్మానం చెల్లదని, దీన్ని ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ (ఏటీప), పన్ను చెల్లింపుదారులు వ్యతిరేకిస్తున్నారని ఏటీప అధ్యక్షురాలు రాజనాల వెంకట రమణారావు అన్నారు. ఆటోనగర్‌లోని ఏటీప హాలులో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో జరిగిన ఐలా సర్వీస్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో పాలకవర్గం కాలపరిమితి మూడేళ్ల నుంచి ఐదేళ్లకు పెంచుతూ చేసిన తీర్మానాన్ని రెండో సారి సర్వసభ్య సమావేశంలో ఆమోదించేందుకు పెట్టారని తెలిపారు. దీనిపై ఏటీప సంఘం అధ్యక్షుడిగా.. తాను చర్చించేందుకు అనుమతి కోరానన్నారు. దీనికి చర్చ అవసరం లేదని, అంతకుముందే తీర్మానం అయిందని ఐలా సర్వీస్ సొసైటీ ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, వైస్ ఛైర్మన్ పంచుమర్తి ప్రసాదరావు పేర్కొన్నారన్నారు. గతంలోనే తీర్మానమై ఉంటే ఎజెండాలో ఎందుకు పొందుపరిచారో తెలియజేయాలని కోరితే సమాధానం చెప్పలేదని ఆరోపించారు. 2016లో తీర్మానం అయి ఉంటే, ఐలా ఎన్నికల అధికారి మూడేళ్ల కాలానికి 30 మార్చి 2017లో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారని, ఏప్రిల్ 21న ఎన్నికలు నిర్వహించారని వివరించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఏప్రిల్ 17 న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం కేసు పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. ఐలా పాలకవర్గం ఎన్నిక అధికారికంగా చెల్లని పక్షంలో.. వీరు చేసుకున్న తీర్మానాలు, పదవీకాలం పెంచే విషయం కూడా చెల్లవని పేర్కొన్నారు. సమావేశంలో కార్యదర్శి శగబండి శివకుమార్, కోశాధికారి సయ్యద్ షా సాహెబ్ హుస్సేని, పాలకవర్గ సభ్యులు రాఘవులు, అర్జా సత్యనారాయణ పాల్గొన్నారు.



విజయవాడ తూర్పు

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి



సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు అర్హులైన వారు జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శనివారం 13వ డివిజన్‌లోని రఘురామ్ వీధిలో చిరువ్యాపారాలు చేసుకునే వారికి తన సొంత నిధులు రూ.22వేలతో సమకూర్చిన నాలుగు సైకిళ్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ తెల్ల రేషన్‌కార్డులు, పింఛన్లు కోసం జన్మభూమిలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

పర్యావరణ అంచనా అథారిటీ సభ్యునిగా దేవలరావు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ) న్యూస్‌టుడే : రాష్ట్ర పర్యావరణ ప్రభావిత అంచనా అథారిటీ సభ్యుడిగా సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గరికపాటి దేవలరావును నియమించారు. మూడేళ్ల పాటు ఆయన పదవిలో కొనసాగుతారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు అందాయని దేవలరావు శనివారం తెలిపారు. ఆయనను సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు నల్లూరు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పాలడగు లక్ష్మణరావు తదితరులు అభినందించారు.

బస్సులో ఆభరణాల బ్యాగు మాయం

కృష్ణలంక: బస్సులో బ్యాగు మాయంపై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బెల్లంకొండ సతీష్ కుమార్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. విజయవాడలో ఉంటున్న అత్తగారింటికి వచ్చే నిమిత్తం శుక్రవారం మధ్యాహ్నం కుటుంబంతో కూకట్‌పల్లిలో టీఎస్ఆర్టీసీ బస్సెక్కి , లగేజీని బస్సు వెనకాల డిక్కీలో ఉంచారు. రాత్రి 11గంటల సమయంలో విజయవాడ బస్‌స్టేషన్ చేరుకున్న అనంతరం బస్సును దిగి డిక్కీలో ఉంచిన లగేజీ కోసం చూడగా అక్కడ ఉంచిన రెండు బ్యాగుల్లో ఒక్కటి మాత్రమే ఉంది. రెండో బ్యాగు, అందులో ఉండాల్సిన 20గ్రాముల ఆభరణాల మాయంపై శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోగొట్టుకున్న వస్తువుల విలువను రూ.40వేలుగా లెక్కించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



తెదేపా అర్బన్ ఉపాధ్యక్షులుగా జయప్రకాశ్

గుణదల, న్యూస్‌టుడే: తెదేపా అర్బన్ ఉపాధ్యక్షులుగా యలమంచిలి జయప్రకాశ్ నియమితులయ్యారు. ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, తెదేపా నాయకులు దేవినేని అవినాష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. 2019 ఎన్నికల్లో తెదేపా విజయమే లక్ష్యంగా పనిచేస్తానని జయప్రకాష్ పేర్కొన్నారు.

సిద్ధార్థ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం


విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు కూడా చదువులో భాగమేనని వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల కన్వీనర్, సిద్ధార్థ అకాడమీ ఉపాధ్యక్షుడు మలినేని రాజయ్య పేర్కొన్నారు. కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సిద్ధార్థ అకాడమీ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఏర్పాటుచేసిన అథ్లెటిక్స్ ట్రాక్‌ను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏవీరత్నప్రసాద్, కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు వైవీఆర్‌కేప్రసాద్ పర్యవేక్షించారు. సిద్ధార్థ విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న 190 మంది బాలబాలికలు ఈ పోటీల్లో తలపడ్డారు. 100మీ., 400మీ., 1500మీ., 3000మీ., 5000మీ., 4×100మీ. రిలే, 4×400మీ. రిలే, లాంగ్ జంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని కార్యనిర్వాహక కార్యదర్శి తెలిపారు.

న్యూమోనియోతో పిల్లల మరణాలు

పటమట: ప్రపంచవ్యాప్తంగా చిన్నపిల్లల్లో అధిక మరణాలకు ప్రధాన కారణం న్యూమోనియా అని చిన్న పిల్లల వైద్య నిపుణులు టీవీ విజయకుమార్ అన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఆరోగ్య సదస్సులో ఆయన పాల్గొన్నారు. మన దేశంలో ఈ వ్యాధి కలగడానికి ఎక్కువగా బాక్టీరియా క్రిములు కారణమన్నారు. ఇది సోకిన వాళ్లల్లో జ్వరం, దగ్గు, ఆయాసం అధికంగా ఉంటాయని తెలిపారు. సరైన మందులతో చికిత్స పొందితే తప్ప బ్యాక్టీరియా లొంగదన్నారు. సదస్సులో డాక్టర్ మారు, ఫిజియోథెరపిస్ట్ ఓలాస్ గోరా పాల్గొన్నారు.



పదో డివిజన్‌లో మహిళలకు తడి, పొడి చెత్త విభజన, స్వచ్ఛ సర్వేక్షణ్ పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్పొరేటర్ నజీర్ హుస్సేన్ మహిళలకు చెత్త విభజన, స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వివరించి, అనంతరం చెత్త బుట్టలను పంపిణీ చేశారు. – పటమట, న్యూస్‌టుడే



పాఠశాలల్లో వేడుకలు




గురునానక్ కాలనీలో తల్లులకు పోటీలు, చిన్నారి విజేతలు వీరే..



పటమట : ఫ్యాషన్ షోలో విజేతగా నిలిచిన చిన్నారికి బహుమతి అందజేత


పటమట, న్యూస్‌టుడే: పటమటలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలను శనివారం నిర్వహించారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ చిన్నారులు, తమ తల్లులతో కలిసి ర్యాంప్ వాక్ చేస్తూ ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులతో ర్యాంప్‌పై వయ్యారంగా నడుస్తూ సందడి చేశారు.

గురునానక్ కాలనీ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే: గురునానక్ రోడ్డులోని బచ్‌పన్ ప్లే స్కూల్‌లో శనివారం నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. చిన్నారులు విచిత్ర వేషధారణలతో అలరించగా, తల్లిదండ్రులకు ఉత్సాహపూరిత పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

నేడు ఫన్‌టైమ్స్‌లో నూతన సంవత్సర వేడుకలు

పటమట, న్యూస్‌టుడే: పటమటలోని ఫన్‌టైమ్స్ క్లబ్‌లో వివిధ రకాల కార్యక్రమాలతో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు ఫన్‌టైమ్స్ కార్యదర్శి వేమూరి సాంబశివరావు తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యక్రమాల్లో భాగంగా ఆకర్షణీయమైన బహుమతులు, వినోదాలు, ఆటపాటలు, హాస్యవల్లరులతో పాటు విందు భోజనం కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.





విజయవాడ పశ్చిమ

ఉపాధి కోర్సుల్లో శిక్షణ

పంజాసెంటర్(చిట్టినగర్), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆసిఫ్ అన్నారు. వించిపేటలోని మహ్మదాలీపురం నగరపాలక ఉన్నత పాఠశాలలో మెప్మా, నగరపాలక సంస్థ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ కోర్సుల శిక్షణను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. నేడు నర్సింగ్ అవసరం కూడా ఎంతో ఉందని అన్నారు. అందుకే ఈ రెండు కోర్సుల్లో ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

పూర్ణానందంపేట, న్యూస్‌టుడే: స్థానిక 41వ డివిజన్ సీకే రెడ్డి రోడ్డులోని మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని శనివారం కార్పొరేటర్ పైడిమాల సుభాషిణి ప్రారంభించారు. మెప్మా ద్వారా లలిత గిరిజన మహిళా మండలి శిక్షణా కేంద్రాన్ని నిర్వహిస్తోంది. మహిళలంతా కంప్యూటర్ ప్రావీణ్యం సంపాదించి ఆర్థికంగా ఎదగాలని కార్పొరేటర్ సుభాషిణి ఆకాంక్షించారు. కార్యక్రమంలో పూర్ణానందంపేట కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్

భవానీపురం, న్యూస్‌టుడే: కృష్ణానది ఒడ్డున పున్నమి ఘాట్ వద్ద బొబ్బూరి మైదానంలో ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంటోంది. ప్రపంచ వింతలు, అద్భుత కళాఖండాల నమూనాలతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. అరవై రోజుల పాటు ఎగ్జిబిషన్ ఉంటుంది. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఎం. రాజారెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా విజయవాడ నగరంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ ఏడాది భవానీపురం పున్నమిఘాట్ సమీపంలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్ మేనేజర్ భరత్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఉమ్మడిశెట్టి రమేష్, బబ్బూరి భూపాల్, తదితరులు పాల్గొన్నారు.



భవానీపురంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్

ఎయిడ్స్ నివారణపై అవగాహన ప్రదర్శన

భవానీపురం: కృష్ణా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ మండలి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై జక్కంపూడికాలనీలో అవగాహన ప్రదర్శనను శనివారం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి టి.వి.ఎస్.ఎన్.శాస్త్రి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కిరణ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాకపోకలు నరకమే!



కాళేశ్వరరావు మార్కెట్ వద్ద వాహనాల రద్దీ

కాళేశ్వరరావు మార్కెట్, న్యూస్‌టుడే

నగరంలో ప్రజలు ప్రధాన మార్గాల్లో రాకపోకలు సాగించాలంటే భయపడుతున్నారు. విపరీతమైన ట్రాఫిక్‌కు తోడు వాహనదారులు ఇష్టం వచ్చినట్లు వాహనాలను నడుపుతూ పాదచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కాళేశ్వరరావు మార్కెట్ ప్రాంతంలో వాహనాలు మలుపు తిరిగే ప్రాంతంలో ట్రాఫిక్ నిలవకుండా డివైడర్‌లు అడ్డుగా పెట్టారు. వాటి మధ్య అక్కడక్కడా కొంత ఖాళీ ఉండటంతో వాహనదారులు ఎటుపడితే అటు తిప్పుతూ రహదారిని దాటే పాదచారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పోలీస్ కంట్రోల్ రూం వద్ద వాహనాలు వన్‌వేలో వస్తున్నా పోలీసు సిబ్బంది వారించడం లేదు. సిటీ బస్ టెర్మినల్ వద్ద ఇరుకు దారిలో బస్సులకు అడ్డుగా ఆటోలు నిలుపుతూ నడిచేందుకు కూడా దారి లేకుండా చేస్తున్నారు. అయినా పోలీసులు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



డివైడర్ మధ్యలో నుంచి వెళుతున్న ఆటోలు

'హామీలు నెరవేర్చని ప్రభుత్వం'

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పేద వర్గాలను మోసగించి అధికారంలోకి వచ్చిన తెదేపా పాలకులకు గుణపాఠం చెప్పాలని వైకాపా నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. వించిపేట నైజాంగేటు సెంటరులో 36వ డివిజను కార్పొరేటరు బీజాన్‌బీ ఆధ్వర్యంలో శనివారం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు తాము పడుతున్న బాధలు పాలకులు పట్టించుకోవడం లేదని వైకాపా నాయకుల ఎదుట వాపోయారు. డ్వాక్రా గ్రూపులకు రుణాలు రద్దు చేస్తామని చెప్పి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఆ వాగ్దానాన్ని అమలు చేయడం లేదని, ఫలితంగా తాము వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. రేషను దుకాణాల్లో తొమ్మిది రకాల నిత్యావసర వస్తువుల్లో కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్న తెదేపా పాలకులు చంద్రన్న మాల్స్ పేరుతో ప్రజాపంపిణీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు మల్లాది విష్ణు, గౌస్ మొహిద్దీన్, దాడి అప్పారావు, మైలవరపు దుర్గారావు, మధిర ప్రభాకర్, మనోజ్ కొఠారి, ఫ్లోరు లీడరు పుణ్యశీల పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన వైకాపా నాయకులు

కష్టపడితేనే విజయం

చిట్టినగర్, న్యూస్‌టుడే: యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, కష్టపడితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని సినీ హీరో సంపూర్ణేష్‌బాబు అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో లాక్టోకామ్‌క్వెస్ట్-2017 పేరుతో కామర్స్ మీట్‌ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైందని, యువత ఈ దశలోనే శ్రమిస్తే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. మరో యువ కథానాయకుడు విశ్వంత్ మాట్లాడుతూ తమ మేధస్సుకు పదును పెట్టి లక్ష్యం కోసం శ్రమిస్తే విజయం సొంతం అవుతుందని చెప్పారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం హర్షనీయమని అన్నారు. మరో నటుడు రవివర్మ మాట్లాడుతూ నూతన సంవత్సరం విద్యార్థులందరికీ శుభం జరగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మారుతీరామ్, కనమర్లపూడి శ్రీనివాస్, పొట్టిశ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు సాంబశివరావు, రజిత్‌కుమార్ ప్రిన్సిపల్స్ నారాయణరావు, భాగ్యకుమార్, అధ్యాపకులు బెజవాడ రామయ్య, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నటుడు సంపూర్ణేష్‌బాబు

యువతకు ఆధ్యాత్మిక చింతన అవసరం

చిట్టినగర్: యువత ఆధ్యాత్మిక చింతనలో మెలగాలని పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. తంగిరాల ప్రభాకరరావు ట్రస్టు ఛైర్మన్ తంగిరాల కృప ఆధ్వర్యంలో ప్రైజర్‌పేటలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రబోధించి, చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. ప్రతి ఒక్కరు దైవబలంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు దేవినేని అవినాష్, పేరాబత్తుల రమణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు పోతిన వెంకట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

❖ బంగారయ్యకొట్టు సెంటర్‌లోని సెయింట్ థామస్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కోసి పంచిపెట్టారు. లయన్స్ జోన్ ఛైర్‌పర్సన్ జి.డి.వి.ప్రసాదరావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థుల్లో నూతన ఆలోచనలు తీసుకురావాలనే సంకల్పంతో వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధి జగన్మోహనరావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు సికింద్రఖాన్, రాజమనోహర్, ప్రిన్సిపల్ రాజు డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న మహేష్, కృప, తదితరులు

మైనార్టీలపై దాడులు హేయమైన చర్య

పంజా సెంటర్(చిట్టినగర్), న్యూస్‌టుడే: మైనార్టీలు, మసీదులపై దాడికి పాల్పడటం హేయమైన చర్య అని వైకాపా రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆసిఫ్ అన్నారు. రాజమండ్రిలో మసీదుపై దాడి, మౌజన్ హత్యకు నిరసనగా పంజా సెంటర్‌లో వైకాపా మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు నానాటికీ దిగజారుతున్నాయని అన్నారు. ప్రార్థనలో ఉన్న వ్యక్తిని అత్యంత దారుణంగా హత్య చేయడం చూస్తే మైనార్టీల్లో ఆందోళన రేకెత్తుతోందని అన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై తరచూ దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్‌మొహిద్దీన్, వాజీద్‌ఖాన్, మొహ్మద్, జిలానీఖైనర్, ఖలీద్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

భవానీపురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని నూరాని మసీదు మౌజన్‌ను హత్య చేయడం దారుణమని మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

విద్యాధరపురం, న్యూస్‌టుడే: రాజమండ్రి మసీదులో మౌజన్‌గా విధులు నిర్వర్తిస్తున్న మహ్మద్ ఫరూక్‌ను హతమార్చిన వారిని తక్షణం అరెస్టు చేయాలని ఆలిండియా మజ్లిస్ ఇతేహదుల్ ముస్లిమీన్ విజయవాడ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె. అల్తాఫ్, ఎస్.కె. కరీముల్లా ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అటువంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

భవానీపురం, న్యూస్‌టుడే: ముస్లిం మత పెద్దలతో భవానీపురం స్టేషన్ పోలీసులు శనివారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. రాజమహేంద్రవరంలో మసీదు మౌజాన్ హత్య నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ముస్లిం మత పెద్దలతో భవానీపురంలోని సాయి అన్నా గార్డెన్స్‌లో సమావేశాన్ని నిర్వహించారు. జరిగిన సంఘటనపై ప్రభుత్వం విచారణ చేస్తుందని చెప్పారు. ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను, బాధ్యులను కూడా తెలియజేస్తామని సీఐ కాగిత శ్రీనివాసరావు తెలిపారు. మతపెద్ద గౌహరి ఆలం చేత మాట్లాడించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్.హబీబుల్లా, ఎస్ఐ సలాం, ఏఎస్ఐ గౌస్, ముస్లిం నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గౌహరి ఆలం

విజయవాడ పశ్చిమ

మదిదోచిన మధుర స్వరాలు

విజయవాడ సాంస్కృతికం : శ్రీ కళాభారతి, తెలుగు కళావాహిని, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ సంస్థల సంయుక్త నిర్వహణలో శనివారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదికపై నిర్వహించిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి ప్రేక్షకులను పరవశింపజేసింది. గాయనీగాయకులు డి.చంద్రశేఖర్, కె.దుర్గాప్రసాద్, టి.వి.సుబ్రహ్మణ్యం, జయప్రభ, చందన, శుభశ్రీ, సుచరిత, రామభద్రకుమార్ తదితరులు సుమారు 25 సినీ గీతాలు గానం చేశారు. ఆయా కళాకారులకు దావులూరి వీరభద్రరావు కీబోర్డుతో, చిట్టిబాబు తబలతో, రామ్మోహన్ రిథమ్స్‌తో, సురేష్ ప్యాడ్స్‌తో సహకరించారు. పత్రికా రచయిత తుర్లపాటి కుటుంబరావు, వ్యాపారవేత్త తటవర్తి సూర్యనారాయణ, వ్యాపారవేత్త శింగంశెట్టి పెదబ్రహ్మం అతిథులుగా పాల్గొని, కళాకారులను అభినందించారు. చింతకాయల చిట్టిబాబు కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు చర్యలు

భవానీపురం, న్యూస్‌టుడే: విజయవాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవటం సంతోషకరమని పశ్చిమ శాసనసభ్యుడు జలీల్‌ఖాన్ పేర్కొన్నారు. భవానీపురం ఊర్మిళానగర్ రెడ్డికాలనీలో ఆన్‌సైట్ కంపోస్ట్ యూనిట్‌ను శాసనసభ్యుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జలీల్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న పశ్చిమ శాసనసభ్యుడు జలీల్‌ఖాన్, మేయర్, కమిషనర్

ఖాన్ మాట్లాడుతూ నగరంలో టన్నుల కొద్దీ ఉత్పత్తి అయ్యే చెత్త కారణంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనిని అధిగమించేందుకు నగరపాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టడం సంతోషకరమన్నారు. యంత్రాల సాయంతో తడి చెత్తను డీకంపోస్ట్ చేసి సేంద్రియ ఎరువుగా తయారు చేయటం అభినందనీయమని తెలిపారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ నివాసాల నుంచి తడి, పొడి చెత్తగా విభజించి సేకరిస్తున్నట్లుగా తెలిపారు. నగర పరిధిలోని 59 డివిజన్లలో 550 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని, ఆ చెత్తను ఎక్కడ వేసినా ఇబ్బందిగా మారుతుందని వెల్లడించారు. అందుకే తడి చెత్తను అన్‌సైట్ కంపోస్ట్ యంత్రం సాయంతో సేంద్రియ ఎరువుగా మార్చుతున్నట్లు వివరించారు. కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ప్రతి రోజు 50 టన్నుల చెత్తను కంపోస్ట్‌గా తయారు చేసే యంత్రాలను ఏర్పాటు చేసినట్లుగా వెల్లడించారు. నగరంలో 200 టన్నుల చెత్తను కంపోస్ట్ చేసేలా పలు ప్రాంతాల్లో మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు, కార్పొరేటర్ భట్టిపాటి సంధ్యారాణి, డీఈ ప్రసాద్, నేతలు పాల్గొన్నారు.

చెత్త బుట్టల పంపిణీ

చిట్టినగర్, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ కల సాకారం చేయాలని 49వ డివిజన్ కార్పొరేటర్ అల్లు వెంకట జయలక్ష్మి డివిజన్ ప్రజలకు పిలుపునిచ్చారు. పాతరాజరాజేశ్వరీపేటలో తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు వీలుగా బుట్టలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అధికారులు ముందుకు సాగుతున్నందున ప్రజలు కూడా తగిన సహకారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలోనే చెత్తను తడి, పొడిగా విభజిస్తే మంచిదన్నారు. ఇచ్చిన బుట్టలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



మహిళలకు చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న జయలక్ష్మి

అప్రమత్తతతో దొంగతనాల నివారణ

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలు, నేరాలను నివారించవచ్చని పశ్చిమ ఏసీపీ రామకృష్ణ జక్కంపూడికాలనీ వాసులకు సూచించారు. తరచూ దొంగతనాలు, ఇతర సాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న నేపథ్యంలో జక్కంపూడి కాలనీ వాసులను జాగృతం చేసేందుకు పోలీసులు స్ట్రీట్ వాక్ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఇల్లు వదిలి వెళ్లేటప్పుడు కచ్చితంగా తాళాలు వేసుకోవాలని సూచించారు. కాలనీలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వారిని ప్రశ్నించడంతో పాటు పోలీసులకు కూడా సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో టూటౌన్ సీఐ దుర్గారావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. ❖ రాజమండ్రిలో మసీదుపై దాడికి పాల్పడిన ఘటనపై ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని, ఆందోళన చేపట్టవద్దని టూటౌన్ సీఐ దుర్గారావు ముస్లింలకు సూచించారు. వించిపేటలోని పలు ప్రాంతాల ముస్లిం పెద్దలను కలిసి వారితో మాట్లాడారు. మసీదులకు తాము రక్షణ కల్పిస్తామని, దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆందోళన చేసి శాంతికి విఘాతం కలిగించవద్దని కోరారు.



జక్కంపూడి కాలనీలో పోలీసుల ప్రదర్శన

వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

రైల్వేస్టేషన్,న్యూస్‌టుడే: ఉద్యోగ పర్వంలో నిబద్ధతతో 35 ఏళ్లపాడు సేవలు అందించిన వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయమని రైల్వే కోర్టు న్యాయమూర్తి ఎ.రామచంద్రరావు అన్నారు. రైల్వే కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా పదవీవిరమణ చేసిన దోనెపూడి వెంకటేశ్వరరావు పదవీవిరమణ అభినందన సభలో న్యాయమూర్తి రామచంద్రరావు మాట్లాడారు. రైల్వే కోర్టు సహాయకులు భీరం గాంధీ, పాషా, న్యాయవాదులు సురేష్, సువర్ణరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



కానుకలు లెక్కిస్తున్న దేవస్థానం సిబ్బంది, తదితరులు

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.1.02 కోట్లు

ఇంద్రకీలాద్రి: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో 11 రోజుల్లో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను శనివారం లెక్కించారు. 16 హుండీల్లో భక్తులు వేసిన కానుకలు లెక్కించగా రూ.1,02,13,347 ఆదాయం వచ్చింది. కానుకలతోపాటు 290 గ్రాముల బంగారం, 3.290 కిలోల వెండి వస్తువులను భక్తులు హుండీల్లో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదాయం లెక్కింపును దేవస్థానం ఈవో సూర్యకుమారి పర్యవేక్షించారు.